ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 112 పేజీలు: 12 వెల: 6.50

జూన్ 28న ఇరాన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు 2లో

ఐదు విడతల్లో ఇప్పటికే 370 సీట్లు: అమిత్ షా 5లో

## సిఎస్‌తో డిజిపి భేటీ

### ఆయా కేసుల్లోని నిందితులను అదుపులోకి తీసుకోవడంపై తర్జనభర్జన



**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్‌ల నడుమ కీలక బేటీ సీఎస్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఏపీలో ఎలక్షన్ పోలింగ్.ఆ తరువాతి రోజుల్లో జరిగిన అల్లర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా డీజీపీ సిట్‌ను నియమించారు.వినీత్‌బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని సిట్ బృందం తిరుపతి,అనంతపురం,పల్నాడు జిల్లాల్లోని ఆరు నియోజకవర్గాల్లో పర్యటించింది. ఘర్షణల అంశాలపై పౌర విచారణతో పాటు, ఆయా స్టేషన్లలో నమోదైన కేసుల రికార్డులు, ఆధారాలు, సీసీ పుటేజ్, వీడియోలు పరిశీలించింది. పోలీసు అధికారులను ఆరా తీసింది. కొన్ని ఆదేశాలను ఇచ్చింది.మొత్తం వ్యవహారంపై సిట్ 150 పేజీల నివేదికను వినీత్ బ్రిజ్‌లాల్ ఎస్పీ రమాదేవితో కలిసి డీజీపీకి ఇచ్చారు. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి >>2

# అడుగడుగున గట్టి నిఘా

### రాష్ట్రమంతా జల్లెడ పడుతున్న పోలీసులు

### ఓట్ల లెక్కింపు రోజు, తర్వాత అల్లర్లు రేగకుండా చర్యలు

### పలువురిపై బైండోవర్ కేసులు

### పోలీసులు, అధికారుల్లో టెన్షన్

**విజయవాడ,మే21, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పోలీసులు అడుగడుగున జల్లెడ పడుతున్నారు.దీంతో అన్ని ప్రాంతాల్లో ఒక రకమైన ఉత్కంఠభరిత వాతావరణం ఏర్పడింది. రాజకీయ నాయకులు, నేరచరిత్ర కలిగిన వారు. రౌడీ షీటర్లు అదురుకుంటున్న పరిస్థితులు ఏర్పడాయి. దీంతో రాజకీయ నాయకులు. కార్యకర్తలు అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.ఎక్కడిక్కడ గొడవలు రెచ్చగొట్టే అవకాశం ఉందని అనుమానించిన నాయకులను ఇంటికే పరిమితం కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసారు.వీరంతా వచ్చే నెల 4వ తేదీ ఓట్లు లెక్కింపు పూర్తయ్యే వరకు ఇంట్లోనే ఉండాలని హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేసింది.అత్యవరసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళాల్సిన పరిస్థితులు వస్తే అందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఇటీవల ఎన్నికల పోలింగ్ రోజు,అనుసరణ రోజులు అనంతపురం,తిరుపతి,పల్నాడులతో సహా పలు ప్రాంతాల్లో తీవ్ర స్థాయిలో అల్లర్లు జరిగాయి,నాయకుల ఇళ్ళపై దాడులు జరిగాయి.ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి తీసుకున్న చర్యలు ఫలితంగా ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ సీనియర్ ఐపఎస్ అధికారి వినిత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో విచారణకు సిట్‌ను నియమించారు.రెండురోజుల పాటు ఈ బృందం విచారించి, క్షేత్ర స్థాయి పరిస్థితులతో సహా అనేక



మాచర్లలో మంగళవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రదేశాల్లో ఉన్న సున్నిత వాతావరణంపై 150 పేజీల ప్రాథమిక దర్యాప్తు నివేదికను అందించింది. ఈ సందర్భంగా దర్యాప్తులో తీవ్ర లోపాలు గుర్తించినట్లు సిట్ నివేదిక వెల్లడించింది.రాజకీయ వర్గాల ఘర్షణలను పోలీసుల అలసత్వం కారణంగానే ఎక్కువయ్యాయని సిట్ అభిప్రాయపడింది.పోలీసులు అంటి ముట్టని వైఖరి కారణంగా అల్లర్లు జరిగినట్లు గుర్తించింది.క్షేత్రస్థాయి పర్యటనలో బాధితుల నుంచి తమకు విజ్ఞాపనలు వచ్చాయన్న విషయాన్ని కూడా సిట్ తన నివేదికలో వివరించింది.ఈ కేసుల్లో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసారా? లేదా? అనే అంశాలు నివేదికలో వివరించింది.33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ప్రకారం 1370మంది నిందితులుగా ఉన్నారని వివరించింది.వారిలో కేవలం 124 మంది మాత్రమే అరెస్ట్ చేసినట్లు సిట్ వివరించింది. ఆయా కేసులను దర్యాప్తు చేస్తున్న అధికారులను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. పోలీసులు హింసాత్మక ఘటనలు జరుగుతాయని నిఘావర్గాలు తెలిపినా నిర్లక్ష్యం >>2



2లో

అంగరంగ వైభవంగా జంట సిరిమానోత్సవాలు

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్!

### బకాయిలు చెల్లించకుంటే నిలిపివేస్తామంటున్న కార్పొరేట్ ఆస్పత్రులు

**విజయవాడ, మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవల పరిధిలో తమకు చెల్లించాల్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని,లేకుంటే వైద్యసేవలు నిలిపివేస్తామని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్(కార్పొరేట్) అసోషియేషన్ హెచ్చరించింది.ఆ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది.ఈ అంశంపై ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల22 నుంచి ఆరోగ్యశ్రీ పరిధిలో సేవలు నిలిపివేసే అంశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ కింద రోగులకు అందించిన వైద్యసేవలు, శస్త్రచికిత్సలకు సంబంధించి ప్రభుత్వం భారీగా బకాయిలు పడిందని కార్పొరేట్ ఆస్పత్రుల సంఘం వివరించింది. ప్రభుత్వం సుమారు రూ.1500కోట్లు వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద రూ. 50కోట్లు బిల్లులు మాత్రమే ప్రభుత్వం చెల్లించిందని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం తెలిపింది. రూ530కోట్లు బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసామంటూ ఈ నెల 2న అధికారులు చెప్పారని,ఇప్పటి వరకు ఆ మొత్తాలు చెల్లించలేదని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. గత ఏడాది ఆగస్టు నుంచి బిల్లులు చెల్లింపులు సక్రమంగా లేదని, భారీ మొత్తాల్లో ఆగిపోయాయని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం వివరించింది.దీనిపై ఇక ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం వెల్లడించింది. ఈక్రమంలో కార్పోరేట్ ఆస్పత్రుల >>2

### భూయాజమానులకు తెలియకుండా

# పేర్లు ఎలా మార్చారు?

### రెవెన్యూ అధికారులు నిబంధనలు పాటించాలని హెచ్చరించిన హైకోర్టు

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** భూ యజమానులకు తెలియకుండా, నోటీసులు జారీ చేయడమే కాకుండా,వాటిపై వారి వాదనలు వినకుండా అధికారులు రెవెన్యూ రికార్డుల్లో పేర్లను మార్చడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. భూ రికార్డుల్లో మార్పు చేర్పులు చేయాలనుకంటే దాని వలన ప్రభావితుడయ్యే వ్యక్తికి నోటీసులివ్వాలని వ్యాఖ్యానించింది.అతని వాదనలు విన్న తర్వాతే ప్రక్రియ చేపట్టాలని తేల్చిచెప్పింది. నిబంధనలను పాటించకుండా రికార్డుల్లో మార్పులు చేయడం సరికాదందింది. ఇష్టానుసారంగా రికార్డులు మార్చ >>2




TEST DRIVE TODAY I CALL 1800 102 1800 I WWW.MARUTISUZUKI.COM/SWIFT

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

Terms and conditions apply. Creative visualization. Black glass on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purpose only. Colours shown may vary from actual body colours due to printing on paper. *Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.


జమ్మలమడుగు ప్రాంతంలో కొన్ని నెమళ్లు మంగళవారం చనిపోయి కనిపించిన దృశ్యం. అధికంగా ఉన్న ఉష్ణోగ్రతలు లేదా క్రిమిసంహారకాలు తినడంవల్ల అవి మరణించి ఉండవచ్చని తెలుస్తోంది.

# సిట్ విచారణ బోగస్

## అల్లర్లపై జ్యుడీషియల్ విచారణ జరపాలి: నారాయణ



**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్,అనంతర రోజుల్లో హింసాత్మక ఘటనలపై సిట్ విచారణ తంతు అంతా ఓ ప్రహసనమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ వ్యాఖ్యానించారు. సిట్ వేస్ట్,అదొక బోగస్ అన్నారు.మంగళవారం మీడియాకు విడుదల చేసిన వీడియో ప్రకటనలో నారాయణ మాట్లాడుతూ ఏపీలో దాడులు కావాలనే జరిగాయన్నారు.ఏపీలోని స్ట్రాంగ్ రూంలోని ఈవీఎంలకు భద్రత లేదన్నారు. ఎక్కడా సీసీ కెమెరాలు లేవని నారాయణ ఆరోపించారు.దాడుల్లో నిర్లక్ష్యం వహించిన ఆఫీసర్లను సస్పెండ్ చేసారు. అయితే కింది స్థాయిలో పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి అనుకూల రీతిలో ఉన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉంటే సీఎం జగన్ లండన్ వెళ్లారు,చంద్రబాబు అమెరికాకు వెళ్ళిపోయారు. వీరు కార్యకర్తలకు అండగా ఉండటానికి బదులు పారిపోవడం బాధ్యతా రాహిత్యం అన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్, తన దృష్టిలో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబులది బాధ్యతా రాహిత్యం అన్నారు.రాష్ట్రంలో వీరు రాష్ట్రంలో ఉండి,అల్లర్లపై అఖిల పక్షం ఏర్పాటు చేయాల్సింది పోయి విదేశాలకు పోవడం ఎంత వరకు సరైందని నారాయణ అన్నారు. ఏపీలో అల్లర్లపై సిట్ కాదు,జ్యూడీషియల్ విచారణ ఏర్పాటు చేయాలన్నారు.బెంగుళూరులో రేవ్ పార్టీపై రకరకాల కథనాలు వస్తున్నాయి.అసలు ఆ రేవ్ పార్టీకి డ్రగ్స్ ఎలా వచ్చాయో తెల్చాల్సి ఉందన్నారు.ఇక రేవ్ పార్టీతో రాజకీయ పార్టీకి ఏమీ సంబంధం ఉందని వాళ్ళను బజారుకు ఈడుస్తున్నారు.వైకాంగ్రెస్ నాయకులపై ఈ విషయంలో ఆరోపణ చేయడం బాగోలేదన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు.డ్రగ్స్ నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.యువతను వీటి బారి నుంచి రక్షించాలన్నారు.డ్రగ్స్ వ్యవహారంలో అమాయక చలనచిత్ర నటులను,యువతను నిందితులను చేసి,వారి ప్రాణాలతో చెలగాట సరికాదన్నారు. డ్రగ్స్‌కు మూలకారకులను పట్టుకోవాలన్నారు. ఏపీలో ఈ సారి ఇండియా కూటమి పక్షాలకు ఆశించిన దానికన్నా ఎక్కువ ఓటింగ్ వస్తుందన్నారు.ఏపీలో మధ్యతరగతి వర్గాలు సీఎం జగన్‌కు వ్యతిరేకంగా ఓటింగ్ చేసారనే నివేదికలు వస్తున్నాయన్నారు.భవిష్యత్తులో ఇండియా కూటమి పక్షాలు ఉమ్మడి పోరాటాలు నిర్వహిస్తాయన్నారు.కీలక వామపక్షాలు గెలుపు, ఓటములకు అతీతంగా ప్రజల మధ్యన ఉండి, ప్రభుత్వాల వైఫల్యాలను నిగ్గదీస్తాయన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వామపక్షాలు బలపడుతున్నాయన్నారు. ఈ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ విధానాలపై నిక్కచ్చిగా ప్రజల పక్షాన నిలబడి పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. కేంద్రంలో మోడీ సర్కారుకు ఇవే చివరి ఎన్నికలని భావిస్తున్నట్లు తెలిపారు.

# ‘రేవ్’లో ప్రజాప్రతినిధుల పాత్ర లేదు

## ఆ పార్టీలో పాల్గొన్నవారి రక్తపరీక్షలు జరిపాం

## నివేదిక వచ్చాక చట్టపరంగా చర్యలు

## సినీనటి విడియోపై దర్యాప్తు చేస్తున్నాం

## బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద

**బెంగళూరు/అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో:** బెంగళూరులోని నగర శివారు ప్రాంతంలోని ఓ ఫాంహౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీ కేసులో ప్రజా ప్రతినిధులు ప్రమేయం లేదని, ఒక సినీ నటి విడుదల చేసిన వీడియోపై కూడా విచారం చేస్తున్నామని, ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు బెంగుళూరు నగర పోలీసు కమిషనర్ బి.దయానంద్ తెలిపారు. ఈ విషయంపై బెంగుళరు సిటీలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రేవ్ పార్టీలో తెలుగు సహాయ నటి హైమ కూడా పాల్గొన్నారని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. సిసిబి పోలీసులు, స్థానిక పోలీసులు నగర శివారు ప్రాంతంలో పార్టీ జరుగుతుందని తెలిసి దాడులు నిర్వహించారని తెలిపారు. మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు శిక్షణ పొందిన డాగ్‌స్క్వాడ్ సహాయం తీసుకున్నట్లు వివరించారు. ఈ పార్టీలో వంద మందికిపైగా పాల్గొన్నారు. ఈ దాడిలో మత్తు పదార్థాలను గుర్తించామన్నారు. కొందరు తాము వాడుతున్న డ్రగ్స్‌ను స్విమ్మింగ్ పూల్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో విసిరేశారని వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎలక్ట్రానిక్ సిటి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ సంఘటన స్థలం బెంగుళూరు రూరల్‌లోని హెబ్బగోడి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో కేసును అక్కడకు బదిలీ చేస్తామని బెంగుళూరు నగర కమిషనర్ దయానంద తెలిపారు.

**నటి హేమ వీడియోపై దర్యాప్తు :** ఆ పార్టీలో తాను లేనని సహాయ నటి హేమ ఒక వీడియోను విడుదల చేశారు. అయితే ఆ వీడియో ఎక్కడి నుంచి ఆమె తీశారో తెలియడం లేదని బెంగుళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్ అన్నారు. ఈ విషయంపై కూడా దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అలాగే పార్టీలో పాల్గొన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అందుకు సంబంధించిన నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని బెంగుళూరు నగర పోలీసు కమిషనర్ స్పష్టం చేశారు.


మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బెంగుళూరు పోలీస్ కమిషనర్ దయానంద

**అసలేం జరిగింది :** ఓ ప్రముఖ వ్యాపార వేత్త బెంగళూరు శివారు ప్రాంతంలో ఇచ్చిన రేవ్ పార్టీలో ఏపి, బెంగుళూరుకు చెందిన వంద మందికిపైగా ప్రముఖులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన సమాచారం పోలీసులు తెలుసుకుని పార్టీపై దాడి చేశారు. ఈ దాడిలో తెలుగు టీవీ నటీనటులు, మోడల్లు ఉన్నారు. అలాగే రేవ్ పార్టీలో పోలీసులు డ్రగ్స్ గుర్తించారు. 17 గ్రాముల ఎండిఎంఏ పిల్స్, కొకైన లాంటి మత్తు పదార్థాలను పోలీసులు గుర్తించారు. అలాగే మెర్సిడైస్ బెంజ్, ఆడీ, జాగ్వార్ సహా 15 ఖరీదైన కార్లను స్వాధీనం చేసుకున్నారు.

# సిఎస్‌తో డిజిపి భేటీ

>> సిట్ నివేదికను అందజేయంగా.,ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు.నివేదిక ఈసీ దగ్గరకు చేరిన తరువాత అక్కడి నుంచి వచ్చే ఆదేశాలపై సీఎస్,డీజీపీ తమ బేటీ చర్చించారు.సిట్‌నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేసేందుకు మొత్తం పోలీసు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని ఇరువురు ఉన్నతతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.ఈలోగానే ఆయా కేసుల్లో నిందితులను అదుపులోకి తీసుకోవాలని,ఎవ్వరిని ఉపేక్షించేది లేకుండా చర్యలు తీసుకోవాలని నిశ్చయించారు.

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్!

>> సంఘం నాయకులతో ఆరోగ్యశ్రీ ట్రస్టు.వైద్య ఆరోగ్యశాఖ కీలక అధికారులతో పాటు,ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

# జూన్ 28న ఇరాన్ అధ్యక్ష ఎన్నికలు

**టెహ్రాన్, మే 21:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్‌ప్రమాదంలో ఘోర దుర్మరణం పాలవడంతో ఇపుడు ఇరాన్ అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. పాలనా యంత్రాంగం కుంటుపడకుండా ఉండేందుకుగాను తాత్కాలిక అధ్యక్షుడుగా ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను నియమించింది. తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బర్ జ్యుడీషియరీ చీఫ్ ఘోలా మొహస్సేన్ మెహిసేనీ ఎజేయ్, పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఖర్ ఖాలిబాఫ్, న్యాయవ్యవహారాలుచూస్తే ఉపాధ్యక్షుడు మహ్మద్ దెహ్‌ఖాన్ వంటిప్రతినిధులు సమావేశం అయ్యారు. ఇరాన్ రాజ్యాంగ మండలి, అంతర్గత వ్యవహారాల మండలి సభ్యులుసైతం ఈ భేటీలోపాల్గొని సమగ్ర చర్చలుజరిపారు. వచ్చే జూన్‌నెల 28వ తేదీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఈ భేటీలోన ఇర్ణయించారు. అంతకుముందు సుప్రీం నేత అయతొల్లాఖొమైనీ ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను తాత్కాలికఅధ్యక్షుడుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్ రాజ్యాంగ నిబంధనలప్రకారం తాత్కాలికఅ ధ్యక్షుడు అధ్యక్ష ఎన్నికలు పూర్తయ్యేంతవరకూ పదవిలో ఉంటారు. కొత్త అధ్యక్షుడి ఎన్నిక తాత్కాలిక అధ్యక్షుడు నియామకం జరిగిన 50రోజుల్లోపు పూర్తి కావాల్సి ఉంది. ఇందుకోసమే ఇపుడు అధ్యక్షుడు మొఖ్బేర్ 14వ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. కార్యనిర్వాహక కమిటీలు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, ఎన్నికల ప్రచారాలు వంటి వాటికోసం ప్రత్యేక కమిటీలు కూడా వేస్తున్నారు. ఈనెల 30వ తేదీనుంచి జూన్3వ తేదీవరకూ పోటీచేసే అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ఉంటుంది. ఎన్నికల ప్రచారం వచ్చేనెల 12నుంచి 27వ తేదీవరకూ అనుమతిస్తారు. 28వ తేదీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఆ తర్వాత ఓట్లను లెక్కించి విజేతను ప్రకటిస్తారు. ఇదిలా ఉండగా సాయుధ దళాల చీఫ్‌ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మహ్మద్ బఘేరికి అధ్యక్షుడు రైసీ, విదేశాంగమంత్రి ఇతర అధికారులు మృతికి గల కారణాలపైదర్యాప్తును అప్పగించారు. హెలికాప్టర్‌ప్రమాదానికి గలకారణాలు, కుట్రకోణంపైనా దర్యాప్తుచేయాలని తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బేర్ ఆర్మీ చీఫ్‌ఆఫ్ స్టాఫ్‌ఉ ఆదేశించారు. దివంగతరైసీ అంతిమ యాత్ర దక్షిణ ఖొరాసన్‌ప్రావిన్స్‌లో గురువారం నిర్వహిస్తారని, అదేరోజు ఆయన సొంత పట్టణం మష్హాద్‌లో ఆయన అంత్యక్రియలను పూర్తిచేస్తారని అధ్యక్షుడు మొఖ్బేర్ తెలిపారు.



# అడుగడుగున గట్టి నిఘా

>> చేసారని, హింసాత్మక ఘటనలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని సిట్ తన నివేదికలో వివరించింది.దీంతో ఓట్ల లెక్కింపు రోజుకు ముందు నుంచే హింసాత్మక చర్యలకు ఆస్కారం లేకుండా పోలీసులు అప్రమత్తమైంది. చిన్నపాటి పోలీసు అవుట్ పోస్టు నుంచి ఉన్నత స్థాయి అధికారుల కార్యాలయాల అధికారులు సిబ్బందిని డీజీపీ హరీష్‌కుమార్ అప్రమత్తం చేస్తున్నారు.సిబ్బందికి ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు శెలవులు లేకుండా చర్యలు తీసుకుంది. అనుమానితులందరిపై మండల రెవెన్యూ,ఆర్డీవో కార్యాలయాల పరిధిలో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2లక్షల మంది వరకు అనుమానితులు,నేరచరిత్ర కలిగిన వారిని గుర్తించి బైండోవర్ చేస్తున్నారు.గతంలో ఎన్నికల్లో రిగ్గింగ్, పోలింగ్ బూత్‌ల్లో అల్లర్లు పాల్పడిన వారి వివరాలు సేకరించారు.వారిలో ఖైదులో ఉన్న వారికి సన్నిహితులు,కుటుంబ సభ్యులకు ములాఖత్ అవకాశం ఇవ్వడంలేదు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారిని,చిల్లర నేరస్తులపైన పోలీసు నిఘా పెట్టింది.ఇసి ఆదేశాల అనుసరించి. ఓట్ల లెక్కింపు అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు అనుమతి లేదని ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే పోలీసు శాఖ స్పష్టం చేసింది.మరో పక్క సిట్ ఇటీవల మూడు జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో నమోదైన కేసులకు సంబంధించి పోలీసులు అదనపు సెక్షన్లు చేరుస్తుంది.కొత్తగా నిందితులపై కేసులు నమోదు చేస్తోంది.సిట్ విచారణ సందర్భంలో మంత్రి అంబటి రాంబాబుతో సహా పలువురు వైకాంగ్రెస్ నాయకులు,మరో పక్క తెలుగుదేశం నాయకులు విడివిడిగా ఫిర్యాదులు చేసారు. వీటిని పరిగణనలోకి తీసుకోవాలని సిట్ ఆయా పోలీసు స్టేషన్ల పరిధి అధికారులను ఆదేశించింది.గత అల్లర్లుకు సంబందించి ఓట్ల లెక్కింపు రోజు,ఆ తరువాత మాట రాకుండా జాగ్రత్త పడుతుంది.

# అంగరంగ వైభవంగా జంట సిరిమానోత్సవాలు


గొల్లపల్లి, పాతబొబ్బిలి అమ్మవారిజాతర

## ఎన్నికల నిబంధనలకు లోబడి పండగ జాతర

**బొబ్బిలి:**పట్టణ పరిధిలో గొల్లపల్లి శ్రీశ్రీశ్రీదాడి తల్లిమ్మ పండగ, పాతబొబ్బిలి సరేపోలమ్మ పండగ అంగరంగ వైభవంగా దాడితల్లి సరేపోలమ్మ సిరిమానోత్సవ సంభరాలు ఉత్తరాంధ్రుల ఇలవేల్పులు, భక్తులు పాలిట కొంగు బంగారాలు గొల్లపల్లి దాడితల్లిమ్మవారు, పాత బొబ్బిలి సరేపోలమ్మవార్ల జంట సిరామానోత్సవ సంబరాలు ఘనంగా వేకువ జాము నుంచి రెండుప్రాంతాలలోని భక్తులు సరేపోలమ్మ,దాడితల్లి ఆలయాలకు పోటె త్తారు. ఆలయాలలోని పూజారులకు భక్తులు సమర్పించిన మొక్కబడులను ఆయాదేవతల పాదాల ముందుంచి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రెండుగ్రామాల నుంచి వచ్చిన భక్తులుకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ప్రసాదంలు కుంకుమ బొట్టు అమ్మవారి ముద్రాటు అందజేసారు. ఎన్నికల నిబందనలు అనుసరించి ఏవిధమైన గళాటాలు జరగకుండా పోలీసులు గట్టిభందోబస్తమధ్య అమ్మవారు సిరిమానోత్సవం నిర్వ హించారు. గొల్లపల్లిలో రధారోహనుడు అయిన బత్తిన శంకరరావు, పాత బొబ్బిలిలో బొబ్బిలి అఖిల్ సిరిమానును ఆధిరోహంచేముందు ఊరు తిరిగాడు భక్తులకు తమఆశీ స్సులు అంద జేసారు. ఉత్సవ కమిటీ పెద్దలు సావు కృష్ణమూర్తి నాయుడు,మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, పాత బొబ్బిలి ఉత్సవ కమీటీ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, ఆద్వర్యంలో అమ్మవారి ఉత్సవంలో సాంస్కృతక కార్యక్రమాలు నిర్వ హించారు . ఎత్తైన ప్రభలు విద్యుత్ దీపాలు పెట్టిఆలకంరణలతో ఊరేగింపు చేసారు. బొబ్బిలిరాజులు కులదైవం దాడితల్లి అమ్మవారు కావడంతో ఆర్‌విఎస్ సుజయ కృష్ణరంగారావు, ఎమ్మెల్యే అభ్యర్ధి ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబి నాయన), బొబ్బిలి శాసనసభ్యలు ,శంబంగి వెంకటచినప్పల నాయుడు, ఆయన సోదరుడు శంబంగి వేణుగోలపాలనాయుడు, ఆయన సతీమణి బొబ్బిలి ఎంపిపి శంబంగి లక్ష్మి,ఎంపి బెల్లాన చంద్రశేఖరరావు, మాజీఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి అమ్మవారలను దర్శించుకొన్నారు. ఘటీలు ఊరేగింపు జరిగింది.

# పేర్లు ఎలా మార్చారు?

>> డం చిన్న పాండురంగం కేసులో హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని ప్రకటించింది. భూయజమానులకు సమాచారం లేకుండా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయడం, ఈ వ్యవహారంపై హైకోర్టులో తరచూ వ్యాజ్యాలు దాఖలు అవుతుండడంపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. రెవెన్యూ అధికారులు నిబంధనలు పాటించాలన్నారు. నెల్లూరు జిల్లా పరికోటకు చెందిన పిటిషనర్ల భూములను ప్రభుత్వ భూములుగా పేర్కొంటే రికార్డులు మారుస్తూ అక్కడి మండలతహశీల్దార్ ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేసింది.వారి భూముల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేసింది. మరోవైపు తమ భూముల రికార్డును మూడోపక్షానికి అనుకూలంగా మార్చారంటూ పశ్చిమగోదావరి జిల్లా మొగ ల్తూరు మండలం రామన్నపాలేనికి చెందిన పి.సత్యనాగేంద్రప్రసాద్ దాఖలు చేసిన వ్యాజ్యంలో పూర్తి వివరాలు సమర్పించాలని సహాయ ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. వేసవి సెలవుల తర్వాత తదు పరి విచారణ జరుపుతామని స్పష్టంచేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. సుబ్బారెడ్డి ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 22-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.6.49
స్వాతి ఉ.7.46
వర్జ్యం మ.1.42-3.24
దు.ఉ.11.46-12.38
శుభసమయం ఉ.5.30-7.00
సా.4.10-4.40
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.నూతన వస్త్ర లాభ సూచన.

**మిథునం:** వృత్తి వ్యాపారాలలో ఊహించని మార్పులు వుంటాయి. వస్తులాభం పొందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని విధంగా ధనలాభం పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేస్తారు. ధన,వస్తు లాభాలు పొందుతారు.

**మకరం :**మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు.సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం :** ఆరోగ్య కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం :** దైవ దర్శనం చేసుకుంటారు. వాహనయోగం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 438709
2nd Prize Rs.7000/- 83527
3rd Prize Rs.3500/-
02068 08702 16087 16992 30600
40961 41615 44590 48269 55185
4th Prize Rs.200/-
0099 1571 2553 4858 4885 5096 5240
5546 6528 7198
5th Prize Rs.100/-
0517 3014 4523 6687 6789 7174 7269
8364 9268 9310
6th Prize Rs.50/-
0315 1957 2915 4561 6411 7688 8558
0323 1963 3284 4604 6541 7715 8594
0336 1978 3290 4638 6543 7850 8661
0536 2137 3335 4656 6613 7872 8692
0592 2202 3422 4715 6811 7913 8812
0614 2347 3480 5189 6822 7919 8894
0729 2358 3543 5299 7108 8023 8924
0767 2416 3670 5531 7210 8045 8945
0806 2426 3711 5909 7281 8076 9001
0884 2446 3727 5941 7290 8204 9936
1140 2449 3809 5970 7296 8291
1170 2500 4103 5990 7365 8295
1535 2719 4347 6176 7371 8363
1625 2787 4514 6309 7475 8521
1930 2876 4546 6360 7563 8555

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 569476
2nd Prize Rs.7000/- 68217
3rd Prize Rs.3500/-
26320 34102 35959 40968 45231
46480 56110 65437 66634 74533
4th Prize Rs.200/-
1243 4149 5242 5685 7093 7373 7747
9509 9601 9820
5th Prize Rs.100/-
1455 1654 3294 5916 7652 7948 8077
8157 8362 8578
6th Prize Rs.50/-
0024 1668 3681 5275 6570 7451 8807
0097 1731 3708 5276 6653 7844 9008
0215 1770 3731 5300 6683 7857 9149
0223 1801 3828 5400 6761 7897 9177
0422 2092 3941 5589 6765 7927 9394
0500 2157 3989 5670 6867 8042 9497
0521 2203 4092 5992 6872 8125 9519
0792 2455 4129 6033 6911 8218 9571
1064 2633 4205 6117 6920 8238 9599
1350 2808 4365 6226 6936 8242 9946
1356 2905 4518 6258 7057 8412
1389 2978 4654 6280 7100 8523
1402 3066 4755 6343 7259 8531
1514 3204 4818 6349 7422 8603
1607 3327 5272 6390 7429 8751

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 979945
2nd Prize Rs.7000/- 20932
3rd Prize Rs.3500/-
05059 10041 24370 27684 27761
36973 43907 72462 86488 89687
4th Prize Rs.200/-
0085 0812 1061 2414 2801 4139 5017
6429 6479 7579
5th Prize Rs.100/-
1587 1833 2589 7589 8032 8796 8843
9004 9088 9938
6th Prize Rs.50/-
0093 1124 2480 3824 5331 7483 9446
0156 1214 2484 3929 5341 7574 9472
0271 1310 2575 3964 5514 7747 9666
0280 1317 2914 4143 6061 7758 9702
0283 1464 2923 4264 6081 7908 9708
0329 1646 2931 4439 6171 8295 9778
0512 1733 3036 4537 6372 8375 9820
0568 1785 3059 4636 6800 8444 9839
0633 1984 3082 4790 7089 8758 9927
0643 2003 3380 4842 7097 8807 9993
0681 2134 3463 4846 7187 8832
0708 2194 3520 4932 7274 9320
0840 2210 3569 4937 7329 9347
0942 2246 3623 5020 7472 9372
1029 2435 3705 5088 7474 9395

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 264814
2nd Prize Rs.7000/- 90162
3rd Prize Rs.3500/-
11041 19669 38401 42211 54003
69040 88858 90085 94109 96797
4th Prize Rs.200/-
0639 0732 0737 1004 3787 4082 5180
5649 6413 9180
5th Prize Rs.100/-
3466 5240 5393 6011 6302 6565 7524
8041 8345 9437
6th Prize Rs.50/-
0081 0879 2336 4036 5688 7132 8999
0141 1033 2381 4263 5815 7236 9427
0266 1149 2677 4289 5896 7385 9451
0403 1281 2756 4413 6094 7429 9834
0417 1428 2887 4541 6114 7471 9838
0421 1429 2921 4607 6226 7788 9844
0440 1467 2971 4748 6258 8020 9867
0454 1477 3208 4866 6543 8063 9945
0679 1562 3329 5287 6547 8120 9948
0689 1628 3478 5407 6663 8126 9981
0724 1703 3609 5434 6674 8290
0778 1742 3640 5547 6828 8498
0782 1933 3705 5582 6839 8668
0810 2293 3812 5591 6975 8738
0871 2324 4000 5678 6996 8998

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 453208
2nd Prize Rs.7000/- 26674
3rd Prize Rs.3500/-
01925 14617 16466 29485 55871
59765 60555 63752 71999 83803
4th Prize Rs.200/-
0429 2211 2827 3144 3258 3889 4670
7291 7540 8903
5th Prize Rs.100/-
0903 1644 2089 4185 4212 4220 4452
6297 6483 8619
6th Prize Rs.50/-
0007 1965 3739 5089 6249 7254 9059
0185 2239 3834 5313 6388 7295 9141
0792 2628 3949 5316 6502 7316 9242
0841 2812 4061 5444 6514 7383 9398
0849 3090 4130 5460 6624 7453 9401
0902 3147 4186 5520 6708 7531 9443
0931 3151 4188 5631 6716 7640 9596
1120 3320 4227 5753 6854 7724 9736
1171 3332 4289 5762 6866 7732 9831
1270 3341 4374 5817 6874 7826 9866
1322 3362 4476 5892 6886 7954
1422 3465 4486 6115 6931 8314
1487 3491 4851 6123 6984 8879
1727 3538 4937 6223 7103 9015
1741 3570 4999 6241 7222 9036

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 513380
2nd Prize Rs.7000/- 34770
3rd Prize Rs.3500/-
00115 37394 39213 43690 54393
63700 75317 79605 89932 97786
4th Prize Rs.200/-
0122 2472 3172 3744 4230 5725 6675
7222 7275 9136
5th Prize Rs.100/-
0973 1295 2607 3676 3769 6687 7690
8642 8671 9644
6th Prize Rs.50/-
0047 1094 2234 3872 5925 7298 8816
0120 1113 2382 3873 5956 7459 8818
0241 1115 2409 3997 6029 7573 9037
0296 1275 2672 4340 6034 7985 9231
0297 1278 2898 4345 6109 8014 9235
0430 1358 2962 4636 6252 8026 9447
0490 1399 2989 4710 6264 8062 9765
0500 1434 3375 4795 6350 8170 9823
0502 1519 3490 4880 6430 8177 9832
0533 1697 3520 5156 6459 8364 9862
0570 1763 3533 5289 6528 8509
0679 1897 3609 5336 6795 8560
0725 1972 3635 5353 6900 8577
0736 2158 3667 5462 6922 8737
1069 2191 3805 5492 7208 8810

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 917395
2nd Prize Rs.7000/- 67949
3rd Prize Rs.3500/-
10289 10707 11624 20064 35451
40967 56493 58185 59079 94777
4th Prize Rs.200/-
1065 1452 1460 1655 3322 3359 3902
4248 5824 6801
5th Prize Rs.100/-
3564 5257 5993 6190 6450 6772 7282
7957 9221 9644
6th Prize Rs.50/-
0001 1525 3468 4630 6128 7399 8817
0021 1614 3517 4949 6157 7450 8910
0052 1623 3579 5171 6204 7465 9023
0150 1938 3781 5238 6221 7566 9061
0181 2092 3821 5254 6314 7605 9333
0470 2146 3962 5265 6484 7712 9546
0493 2169 4043 5352 6572 7724 9611
0575 2237 4174 5453 6595 7779 9627
0905 2329 4199 5536 6660 7793 9650
0940 2407 4279 5575 6719 8087 9850
1083 2590 4301 5692 6805 8156
1265 2778 4326 5721 6889 8241
1392 2927 4517 5789 6896 8356
1410 3070 4581 5871 6967 8578
1478 3252 4590 6063 7099 8691

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 719688
2nd Prize Rs.7000/- 31321
3rd Prize Rs.3500/-
09956 24927 34258 59639 66662
79148 84824 87755 95529 97890
4th Prize Rs.200/-
0249 2836 3188 3240 4759 7147 7449
8122 9256 9868
5th Prize Rs.100/-
1450 2912 3733 4043 4094 4602 4881
5078 5689 6216
6th Prize Rs.50/-
0054 1529 2788 4617 5971 7923 9362
0155 1651 2929 4947 5975 8026 9415
0215 1654 3053 4957 6081 8217 9475
0246 1662 3308 5006 6125 8373 9477
0359 1758 3340 5063 6175 8568 9502
0431 1765 3379 5348 6386 8604 9561
0440 2051 3523 5426 6502 8664 9562
0454 2078 3721 5548 7116 8707 9586
0559 2088 4162 5571 7265 8713 9797
0760 2239 4213 5578 7293 8818 9918
0815 2248 4262 5586 7301 8829
0913 2493 4302 5698 7379 8933
0938 2534 4358 5761 7465 9072
1025 2599 4524 5775 7518 9102
1434 2627 4566 5940 7781 9242

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 246261
2nd Prize Rs.7000/- 37886
3rd Prize Rs.3500/-
22339 25168 60736 64733 69532
77639 80943 93112 96104 97591
4th Prize Rs.200/-
1176 2064 2085 5048 5496 5593 6448
6507 6560 8558
5th Prize Rs.100/-
0095 2361 2572 3290 4600 6111 8495
9372 9599 9660
6th Prize Rs.50/-
0172 2132 3524 4284 5459 7190 9130
0553 2200 3529 4408 5885 7205 9333
0654 2205 3533 4423 5946 7236 9439
0871 2285 3630 4631 5948 7360 9460
0924 2385 3646 4726 6055 7447 9512
1329 2386 3659 4774 6073 7543 9531
1371 2438 3687 4786 6214 7769 9551
1376 2506 3748 4799 6276 7821 9673
1392 2738 3785 5029 6332 8285 9858
1435 2802 3821 5060 6422 8288 9942
1618 2906 3846 5140 6468 8385
1712 2913 3922 5193 6840 8402
1746 2958 3969 5209 6923 8658
1889 2996 4184 5264 7026 8724
2098 3232 4251 5333 7092 9078

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 367246
2nd Prize Rs.7000/- 56462
3rd Prize Rs.3500/-
00149 02485 19953 28447 55804
69914 80471 81011 85586 87156
4th Prize Rs.200/-
1142 1616 1761 3288 3617 8419 8424
8547 8634 8879
5th Prize Rs.100/-
0498 4841 4914 4929 6241 6377 6867
7995 9428 9963
6th Prize Rs.50/-
0035 1001 3309 5389 7068 8041 9269
0048 1576 3447 5419 7170 8071 9347
0100 1687 3592 5502 7264 8294 9594
0196 1734 4094 5703 7374 8366 9691
0269 1834 4100 6017 7380 8425 9748
0329 2021 4121 6175 7397 8511 9870
0361 2108 4124 6196 7425 8558 9899
0468 2220 4205 6337 7468 8587 9952
0526 2328 4420 6575 7529 8702 9983
0601 2405 4631 6601 7573 8707 9984
0628 2495 4843 6611 7635 8720
0633 2572 5012 6886 7808 8979
0658 2883 5151 6959 7826 8996
0785 2957 5298 7026 7894 9035
0989 3163 5387 7058 7960 9104

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 258743
2nd Prize Rs.7000/- 71745
3rd Prize Rs.3500/-
14456 25374 25641 36982 47328
58241 69738 71356 82319 93161
4th Prize Rs.200/-
0368 1060 1720 1994 4671 5621 5690
8108 8962 9540
5th Prize Rs.100/-
0755 1732 2266 2497 3546 4144 4352
5409 6605 7814
6th Prize Rs.50/-
0024 1281 2274 3913 5403 7488 9002
0102 1364 2507 4019 5732 7641 9059
0255 1380 2619 4185 5940 7685 9153
0257 1386 2718 4191 6121 7798 9551
0261 1394 2723 4215 6143 8163 9632
0695 1396 2776 4223 6236 8168 9657
0813 1466 2969 4244 6409 8256 9661
1065 1575 2978 4303 6647 8277 9705
1086 1621 3357 4482 6816 8349 9759
1094 1718 3533 4504 6890 8470 9984
1135 1822 3579 4656 6896 8574
1143 1904 3599 4821 6929 8708
1162 1929 3707 4997 7012 8837
1200 1987 3717 5071 7347 8846
1215 2199 3733 5120 7355 8945

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 513401
2nd Prize Rs.7000/- 79328
3rd Prize Rs.3500/-
13774 24405 35814 46128 46846
57687 68321 68541 81501 92222
4th Prize Rs.200/-
1454 1719 1835 5088 5324 5450 6545
6571 7391 8022
5th Prize Rs.100/-
0264 0919 1262 4224 5266 6957 7370
9040 9352 9362
6th Prize Rs.50/-
0293 2101 3284 4432 5674 7105 8727
0436 2103 3338 4475 5678 7160 8736
0460 2143 3339 4514 5708 7171 8804
0948 2188 3424 4678 5908 7302 8853
1122 2581 3442 4706 5974 7342 8892
1123 2690 3493 4820 5981 7717 9060
1161 2761 3498 4855 6009 7753 9225
1242 2829 3552 5207 6010 7805 9334
1246 2923 3663 5285 6290 7855 9693
1502 2998 3669 5303 6353 8245 9740
1576 3024 3844 5360 6516 8291
1659 3157 3955 5386 6657 8368
1677 3203 4131 5406 6820 8384
1977 3205 4219 5427 6989 8499
2075 3244 4242 5461 7089 8549

# బాణాసంచా కాల్చితే కేసు

## జూన్ 5వరకు క్రాకర్స్‌పై నిషేధం

**ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:**జూన్ 4న ఓట్ల లెక్కింపు.గెలిచిన వారు విజయోత్సవం జరుగుపుతారు ఈ సందర్భంగా పెద్దఎత్తున ఊరేగింపులు జరుపుతూ మందుగుండి సామాగ్రి కాలుస్తారు. ఇప్పటికే గ్రామాల్లోను,పట్టణాల్లోను పార్టీల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితిని గుర్తించి జిల్లా అధికారులు బాణాసంచాపై జూన్ 5వరకు నిషేదం ప్రకటించారు.క్రాకర్స్ కాల్చడానికి తయారు చేయటానికి,రవాణ చేయడానికి, విక్రయించడానికి అనుమతిలేదని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీచేసారు. నిషేదాన్ని ఖచ్చితంగా అమలు జరపాలన్నారు. బాణా సంచా తయారీని నిలుపుదల చేయాలని ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగుడెం రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. నిషిద్ద ప్రాంతంలో జూన్ 5వరకు ఏలాంటి చిత్రికరణలకు అనుమతిలేదన్నారు. ఈవిఎంలు భద్రపర్చిన ప్రాంతల్లో డ్రొన్‌లు ఎగరకుండా చర్యలు తీసుకోమన్నారు.స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి, జాయింట్ కలెక్టర్ తదితరులు పరిశీలించారు.

# అయ్యో! రొయ్య రైతు..

## వేసవి క్రాప్‌లో భారీ నష్టాలు
## రోజురోజుకి రేటు డౌన్
## ముంచేసిన కారు మబ్బులు



పట్టుబడి పట్టిన రొయ్యలు

**ప్రభాతవార్త : నరసాపురం:**డెల్టాలో రొయ్య రైతు పరిస్థితి ఆగమ్యగోచరంగా వుంది. ఉభయ గోదావరి,కృష్ణా జిల్లాలో దాదాపు 5లక్షల ఎకరాల్లో విస్తరించిన ఆక్వా వ్యవస్థ గత రెండు,మూడు సంవత్సరాలుగా దిగజారుతూ వచ్చి ఇప్పుడు క్షీణదశకు చేరుకుంది. బడా రైతుల శైతం బాబోయ్ చేరువులా? అనే దుస్థితికి ఆక్వా రావడంతో అధికశాతం మంది మూటాముళ్ళే సర్దుకుంటున్నారు.ఈ పరిస్థితిలో వేలాదిమంది కార్మికులు కూడా నిరుద్యోగ నీడన చేరుతున్నారు.ఆక్వాకు ప్రధానంగా ఫిబ్రవరి నుంచి జున్ నెలవరకు సీజన్.ప్రభుత్వం నుంచి తగిన మద్దపు లేకపోవడం చెరువుల విస్తీర్ణం పెరగడం తద్వారా రొయ్య ఉత్పత్తి అధికంగా రావడం వల్ల రొయ్యరేటు స్థిరంగా నిలబడడంలేదు.2015 సంవత్సరంలో పలికిన 100 కౌంట్ రొయ్య రూ.200 వున్న రేటు, 2024లో అదే కౌంట్ రూ.190 రూపాయలు వుండడం ఈ రంగాన్ని ఆవరించిన నీలిమబ్బులకు నిదర్శనం.నీలి విప్లవం క్రింద ఎదిగిన ఆక్వారంగం నేడు వేల కుటుంబాల్లో కన్నీటి చారికలనే మిగిల్చింది. ఎటుచూసినా అప్పులే ఉన్న ఆస్థికి తీర్చాల్సిన అప్పులకు ఏమాత్రం పొంతనలేదు.పెరిగిన మేత ధరలు,లీజులు,భారంగా మారిన కూలీరేట్లు ఆక్వా రైతులను కుంగదీసాయి.ఆయనకేరా... రొయ్యల రైతు అన్నచోటే అయ్యొ పాపం బాగా దెబ్బతినేసారు అనే మాట వినబడుతుంది. చేపల చెరువుల పరిస్థితి మరింత హీనం,నాణ్యతలేని రొయ్య సీడ్‌తో రైతులు గట్టున పడలేకపోతున్నారు.అన్నీ బాగున్నాయి అనుకుంటే కారుమబ్బులు కమ్ముకొచ్చి రైతు ఇంట చిమ్మచీకటి మిగులుస్తోంది.ప్రభుత్వం నుండి మేతల విషయంలో గానీ,కరెంటు చార్జీల విషయంలోగానీ కనీసం బ్యాంక్‌ల నుండి ఋణాలు ఇవ్వడంలో గానీ ఏమాత్రం చేయుతలేదు.2021లో కరోనా సాయం క్రింద ఆక్వా రైతుకు 20వేల కోట్లు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం పద్దుల్లో చూపించింది. అది ఏ బధాబాబులుకు అందాయో ప్రభువులకే తెలియాలి.సీడ్ నుంచి ఎగుమతి వరకు అడుగడుగునా రైతుకు దగా మిగులుతోంది.కమీషన్‌దారులు కౌంట్ ముసుగులో మీసాలు అడ్డం పెట్టుకుని లక్షలు గడిస్తున్నారు.ఎగుమతిదారులు నానాటికి కుబేరులుగా మారుతున్నారు.గడిచిన దశాబ్ధ కాలంలో ఏ

ప్రాంతంలో చూసిన రైతులు పండించిన రైతు నాశనమైపోతే,మేత కంపెనీలు రొయ్య ఎగుమతిదారులు మాత్రం భారీగా సంపదలు పెంచుకున్న దాఖలాలు కోకొల్లలుగా వున్నాయి. రైతు మాత్రం అప్పుల ఊబిలోనుంచి బయటకు రాలేకపోతున్నాడు. ఈ నేపద్యంలో ఆక్వా విస్థీర్ణం కూడా రోజురోజుకు తగ్గిపోయి ఈ రంగంపై ఆధారపడ్డ రైతులు,యువత పూర్తిగా ఉపాధిని కోల్పోతున్నారు.రాబోయే ప్రభుత్వం ఆక్వాను పట్టించుని ఊపిరిపోయాల్సిన పరిస్థితి ఎంతో వుంది.

# తిరుమల సమాచారం

## భావితరాలకు ఎనలేని సాహిత్యసంపద వెంగమాంబతోనే సాధ్యం: టిటిడి జెఇఒ గౌతమి



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తన రచనల ద్వారా భావితరాలకు ఎనలేని సాహిత్యసంపదను తరిగొండ వెంగమాంబ అందించిందని టిటిడి జెఇఒ గౌతమి తెలిపారు. శ్రీవారిపై భక్తిశ్రద్ధలతో అనేక సంకీర్తనలు రచించారన్నారు. వెంగమాంబ సాహిత్యం, రచనలు, కీర్తనలను జన బాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు టిటిడి కృషి చేస్తోందన్నారు. ముత్యాలహారతి రూపంలో వేంకటేశ్వర స్వామిలో ఐక్యమైందన్నారు. వెంగమాంబ 294వ జయంతి ఉత్సవాలు మంగళవారం అన్నమాచార్యకళామందిరంలో జరిగాయి. టిటిడి తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ఏర్పాటుచేసి ఆమె సాహిత్యాన్ని ,రచనలను వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. సంఘ సంస్కర్తగా భక్తిని ఆయుధంగా చేసుకుని ఎన్నోరచనలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎస్‌కె విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ కుసుమకుమారి,

ఎస్వీబిసి ఛైర్మన్ డాక్టర్ సాయి కృష్ణయాచేంద్ర, ప్రాచీన విశిష్టఅధ్యయన కేంద్రం డాక్టర్ లోకేశ్వరి, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, శ్వేత సంచాలకుడు సుబ్రమణ్యంరెడ్డి,హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి బృందం పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ రామకృష్ణప్రసాద్

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళ వారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లు చేశారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చిరుతల నుండి రక్షణకు చర్యలు !

## - నడక మార్గాల్లో భక్తుల భద్రతపై ఫోకస్

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే అలిపిరి కాలినడకమార్గంలో చిరుతపులుల నుండి రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం మరోసారి చర్యలకు ఉపక్రమించింది. నడకమార్గాల్లో గోవిందనామాలతో మెట్లెక్కి వస్తున్న భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించింది. చిరుతల సంచారం ఉందా?లేకుంటే అప్పుడప్పుడు దారితప్పి వస్తున్నాయా అనే



కోణంలో గమనిస్తున్నారు. చిరుతల అడుగులు లేకుంటే మరేదైనా జంతువులు సంచరిస్తున్నాయా అనేది అటవీ అధికారులు నిఘా ఉంచారు. భక్తుల నుండి సమాచారం వస్తేనే ఇలాంటివి తెలుస్తున్నా సిసి కెమెరాల పుటేజీలో చిరుతల సంచారం కనిపించడంలేదు. చిరుత పులులు శేషాచలంఅటవీప్రాంతంలో సంచరిస్తూ ఆహారం, తాగునీటికోసం ఇలా దారితప్పి ఘాట్‌లో నడకమార్గాలవైపు వచ్చేస్తున్నట్లు అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది భావిస్తున్నారు. ఈ దశలో ఇప్పటికే చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు ఏకంగా భక్తుల సంచారం ప్రాంతాల్లోకి వచ్చి భయపెడుతున్నాయి. గత ఏడాదిలో చిరుతపులుల దాడుల్లో నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి ప్రాణాలు కోల్పోగా, కర్నూలు బాలుడు తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ ఘటనలు మరచి పోక ముందే గత ఏడాది డిసెంబర్‌లో, మళ్ళీ ఈ ఏడాది జనవరిలో చిరుతలు ఘాట్‌లో, నడకమార్గాలవైపు వచ్చేశాయి. భక్తుల సంచారం ప్రాంతాల్లో భయ పెడు తుండటంతో వీటి నియంత్రణకు కేంద్ర అటవీశాఖ నుండి అనుమతి తీసుకోవడం జరిగింది. అయితే అడవిలో రక్షణగోడలు నిర్మాణానికి వీలు కాదని, కొంతవరకు చిరుతలు, ఏనుగులు, ఎలుగు బంట్లు కట్టడికి కంచె నిర్మాణం చేయాలని, ఫ్లయిఓవర్ తరహాలో ఫుట్‌బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అయితే ఇవేమీ ఇప్పటికీ కార్యాచరణ దాల్చలేదు. గత రెండునెలలుగా చిరుతల సంచారం లేకపోవడంతో టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ కొంత ఊరటచెందారు. మళ్ళీ రెండు వారాలుగా చిరుతలు నడక మార్గాల్లో కనిపించడం, సంచరిస్తుండటంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు. తాజాగా సోమవారం సాయంత్రం తిరుమలకు చివరన మెట్లమార్గంలో జిఎన్‌సి టోల్‌గేట్ సమీపంలో రెండు చిరుతలు భక్తులకు కనిపించడం ఇప్పుడు మరింతగా సంచలనం కలిగిస్తున్నాయి. గతంలో అలిపిరి నడకమార్గంగో గాలిగోపురం నుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గానికి ఆనుకునే ఉన్న అటవీప్రాంతం నుండి చిరుతలు సంచరించేవి. మళ్ళీ ఇప్పుడు ఏకంగా కొండపైనే చిరుతలు కనిపించడంతో భక్తుల్లో మరింత అలజడి రేకెత్తించింది. చిరుతల సంచారంతో భద్రతపై టిటిడి ఫోకస్‌పెట్టింది. భక్తులు గుంపులు గుంపులుగా రావాలని సూచిస్తోంది. భక్తుల భద్రతకు రెండు ప్రధానమైన అంశాలపై టిటిడి అధికారులు దృష్టి సారించారు. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 25వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారు.

భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు.

ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న చిరుతపులుల పట్టివేతకు చూస్తున్నారు.

కాగా నడకమార్గాల్లో చిరుతల భయం వీడిందని భక్తులు భావిస్తున్న సమయంలో మళ్ళీ చిరుతల జాడ ఉండటంతో భద్రతే ధ్యేయంగా యోచిస్తున్నారు.



# దుర్గంలో ఎన్ఐఎ సోదాలు..

## ఇద్దరు అనుమానితులు బెంగళూరుకు తరలింపు..

**రాయదుర్గం, మే 21 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో మంగళవారం ఎన్‌ఐఏ సోదాలు నిర్వహణతో పట్టణ ప్రజలు ఉల్లిక్కిపడ్డారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ అబ్దుల కుమారుడు సొయల్(33), మతిన్(29)లను మంగళవారం తెల్లవారు జామున దాదాపు 15మంది ఎన్‌ఐఏ అధికారులు స్థానిక పోలీస్ అధికారుల సహాయంతో నాలుగ బావి వీధిలో ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు అబ్దుల్ ఇంటిని సోదాలు చేసి ల్యాప్‌ట్యాప్, సెల్‌పోన్లు స్వాదీనం చేసుకొని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ దాదాపు నాలుగు గంటల విచారణ అనంతరం బెంగళూరుకు తరలించినట్లు తెలుస్తోంది. సొయల్ గత మూడు సంవత్సరాల నుండి బెంగళూరులో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూఉండేవాడు. అక్కడ కొంతమంది యువకులతో పరిచయాలు ఏర్పడినట్లు ఆ నేపథ్యంలోనే ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయన్న స్పష్టమైన ఆధారాలు ఉండటంతో రాయదుర్గంలో సోదాలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రాయదుర్గం పోలీస్‌స్టేషన్లో విచారణ అనంతరం లోతైన విచారణ కోసం బెంగళూరుకు తీసుకెళ్లారు. ఈ వివరాలు ఏవీ ఎన్‌ఐఏ అధి కారులు బయటికి వెల్లడించలేదు. బెంగళూరు లోకి రామేశ్వరం కేఫ్‌లో జరిగిన బాంబ్‌బ్లాస్టింగ్ కేసు విచారణ జరుగుతుండటంతో ఈ కేసు విచారణలో భాగంగా సొయల్‌ను ఎన్‌ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయా లేదా అన్న విషయాలు విచారణలో తేలాల్సి ఉంది. ఏదిఏమైనా ప్రశాంతంగా ఉన్న రాయదుర్గంలో ఎన్‌ఐఏ సోదాలు నిర్వహిస్తుండటంతో ఒక్కసారిగా దుర్గం ప్రజలు ఉలికిపడ్డారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

### - జనసేన నేత నాదెండ్లమనోహర్



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు జనసేన నేత నాదెండ్ల మనోహర్. మంగళవారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని దర్శనాలకు సిఫార్సు లేఖలకు అనుమతి

### - టిటిడి విజ్ఞప్తి పై ఇసి సానుకూలత

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగియడం, తెలంగాణాలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తవ డంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శ నాలకు సిఫార్సులేఖలు అనుమతించే విషయంలో ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. గతంలో లాగే మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు. ప్రజాప్రతి నిధులు తమ తమ వారికి సిఫార్సులేఖలు పంపి విఐపి బ్రేక్ దర్శ నాలతోబాటు ఇతరత్రా సేవాటిక్కెట్లు జారీ చేసేవారు. అయితే గత మార్చినెలలో ఎన్నికల కోడ్ అమలుతో వెంకన్నదర్శనాలకు సిఫార్సులేఖల స్వీకరణ రద్దుచేశారు. ఇప్పుడు టిటిడి విజ్ఞప్తితో కేంద్ర ఎన్నికల సంఘం అను మతించింది. గతంలోలాగే ప్రతిరోజూ ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన మంత్రులు, ఎంపి లు, ఎమ్మెల్యేలు, ఎం ఎల్ సిలు, ప్రజాప్రతి నిధులు తదితరుల సిఫార్సులేఖలపై దర్శన టిక్కెట్లు జారీచేసేలా చూస్తారు. మంగళవారం నుండి ఈ అవకాశం కల్పించింది. ఎన్నికల కోడ్‌లో సిఫార్సులు రద్దవ్వడంతో ప్రముఖులు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలను వినియోగిం చుకుని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## దత్త క్షేత్రంలో రేపు లక్ష్మీనరసింహ సుదర్శన హోమం

**తిరుపతి,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల గ్రామంలో కొలువైన అవధూత దత్తాత్రేయ స్వామి మందిరంలో గురువారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహసు దర్శన హోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమం మందిరం ప్రాంగణంలో గురువారం ఉదయం 9గంటలనుండి ప్రారంభమవుతుంది. భక్తులు ఈ హోమంలో పాల్గొని తమ ఆరోగ్యం, కుటుంబం,లోకక్షేమం కోసం స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ కోరారు. భక్తులు ఈ హోమంలో పాల్గొనేందుకు 9908973699 నంబర్‌కు సంప్రదించాలని



తెలిపారు. గురువారం హోమంకోసం విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# రైల్వే భద్రతా విభాగాల సిబ్బందికి కౌన్సెలింగ్‌లు నిర్వహించాలి:జనరల్ మేనేజర్ ఎకె.జైన్



రైల్వే భద్రతపై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, మే 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే రైళ్ల భద్రత, సమయపాలనపై నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం రైల్వే శాఖ తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ఆయన అదనపు జిఎం ధనుంజయులతో పాటు, జోన్‌కు చెందిన కీలక విభాగాల సంబంధిత ఉన్నతాధజకారులు, డిఆర్‌ఎంలు వినీత్ సింగ్, లోకేష్ వైష్ణవ్, భర్దేష్ క ఉమార్ జైన్, నరేంద్ర ఆనందరావు పాటిల్, యం. రామకృష్ణ, నీతి సర్కార్‌లతోపాటు, డివిజన్లకు చెందిన ముఖ్యమైన విభాగాల సంబంధిత ఉన్నతాధికారులతో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పనితీరును ఎప్పటి కప్పుడు పరిశీలిస్తు, సమయపాలన, భద్రతను నిర్ధారించేందుకు రైళ్ల నిర్వ హణ, కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో నిశితంగా పర్యవేక్షిం చడానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రైళ్ల నిర్వహణ భద్రతపై సమీక్షిస్తూ, రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతకు సంబంధిం చిన విధి విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు, స్టేషన్ మాస్టర్లు, రైలు మార్గాల నిర్వహణ సిబ్బంది, రన్నింగ్ సిబ్బందిని నిత్యం క్రమం తప్పకుండా భద్రతపై ప్రత్యేకంగా కౌన్సిల్ నిర్వహించాలని ఆయన సూచించారు. పని ప్రదేశాలలో భద్రతా అవసరాలను తప్పకుండా పాటించేలా తరచుగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఇంజినీరింగ్, మెకానికల్, సిగ్నలింగ్, ట్రాక్షన్, పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతపై సమీక్షించారు. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయపాలనపై మాట్లాడుతూ.. సమయ పాలనను మరింతగా మెరుగుపరచాలని సూచించారు. ట్రాక్, సిగ్నల్ మెయింటెనెన్స్ మొదలైన వాటికి సంబంధించిన నిర్వహణ పనులు చేపట్టే ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. వేగ పరిమితుల విధింపుపై సమీక్షించిన ఆయన రైళ్ల సగటు వేగాన్ని మరింతగా మెరుగుపరచాలని, అవసరాన్ని బట్టి ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని అధజకారులకు సూచించారు. ఎఫ్‌ఓబి (పాదచారుల వంతెనలు) నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులపై కూడా సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న ఎఫ్‌ఓబీలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన ఆదేశించారు. సరైన శీతలీకరణ ఉండేలా అన్ని రైళ్లలోని ఏసి కోచ్‌లను నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారుల/సిబ్బందిని ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మార్గ మ ధ్యములో ఏసి భోగీల్లో సక్రమంగా పని చేసేలా చూడాలని, సాంకేతిక లోపాలు ఏర్పడితే వాటిని తక్షణ మరమ్మత్తులు నిర్వహించాలన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అభివృద్ధి పనులపై ఇఒ క్షేత్రస్థాయి పరిశీలన



అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, మే 21, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి పనులను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొండ కింద, కొండపైన జరుగుతున్న అభివృద్ధి పనులు టెక్నికల్ కమిటీ నిపుణులు ఆర్ కొండలరావు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ సివిల్ డిపార్ట్‌మెంట్ డీన్ ప్రొ. పాండురంగారావు, ప్రొ రమేష్‌కుమార్, పి త్రిమూర్తి రాజు, దేవదాయ శాఖ ఛీఫ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలింఇచన ఇఒ వారివద్ద పలు సమాచారాన్ని తెలుసుకుని పలుసూచనలను చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ లింగం రమాదేవి, ఇంజనీరింగ్ సిబ్బంది, ఆలయ ఏఇఒలు, పర్యవేక్షకులు పాల్గొ న్నారు. అదేవిధంగా పార్కింగ్ సౌకర్యాల మెరుగుదల కోసం ఇఒ ట్రాఫిక్ పోలీస్, ఇంజనీరింగ్ అధి కారులతో చర్చించి క్షేత్ర స్థాయి ఇబ్బందులు, వాటి పరిష్కారాలను సమీ క్షించారు. స్వర్వలోక రక్షకి అయిన దుర్గమ్మను కీర్తిస్తూ విశాఖపట్నంకు చెందిన తాళ్ళపాక సందీప్ కుమార్ తన శిష్యబృందం నృత్యవిన్యాసంతో రక్తికట్టించారు. సోమవారం ధర్మపథంలో భాగంగా జరిగిన ఈ నృత్యకేళిలో వందే వినాయకం, పుష్పవల్లి, కృష్ణశబ్దం, సరస్వతి స్తుతి తదితర కృతులకు తమ నృత్యరీతులను ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

**- 23న పౌర్ణమి గిరి ప్రదక్షణ:** ఈనెల 23వ తేదీన వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు ఉదయం 5.55 గంటలకు శ్రీ కామధేను మాత అమ్మవారి వద్దనుండి ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్థంబాల సెంటర్, కబేళా, సితార, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేత, నెహ్రుబొమ్మసెంటర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపంకు చేరుకుంటుందన్నారు. సుమారు 7 కిమి సాగే ఈ యాత్ర అనంతరం భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటారన్నారు.

# వైజాగ్ పిచ్చాసుపత్రిలో వైఎస్సార్సీ ప్రమాణ స్వీకారం!:రఘు రామకృష్ణరాజు ఆక్షేపణ



**విజయనగరం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి :**ఓట్ల లెక్కింపు అనంతరం విశాఖ పిచ్చాసుపత్రిలో వైసీపీ ప్రమాణ స్వీకారం చేయబోతోందని ఉండి శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు ఆక్షేపించారు. జూన్ నాలుగవ తేదీన రాష్ట్ర ప్రజలు వైసీపీకి పెద్ద కర్మ నిర్వహించబోతున్నారని కూడా ఆయన కామెంట్ చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన సతీ సమేతంగా విజయనగరం వచ్చారు. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురూ కాసేపు ముచ్చటించారు. విజయనగరంలోని పైడి తల్లి అమ్మవారిని రఘు రామ సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమికి 151 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. జగన్‌ని భస్మాసురుడిగా అభివర్ణిస్తూ ఓటమి తర్వాత జగన్ అసెంబ్లీలో అడుగు పెట్టడని కామెంట్ చేశారు. జగన్ పాలనలో విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం కేవలం చంద్రబాబు నాయుడికే సాధ్యమని స్పష్టం చేశారు. అస్తవ్యస్థ పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని పరిపాలించడం అంటే ముళ్ళ బాటేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ విజయనగరంలో అశోక్ గజపతి రాజు ఫ్యామిలీని కూడా జగన్ ఇబ్బంది పెటా్టడని విమర్శించారు. తాను ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినా, ఇప్పటికీ తనకి ఢిల్లీతో సత్సంబంధాలు ఉన్నాయని, ఉంటాయని స్పష్టం చేశారు.

విశాఖకు రాజధాని రాకపోవడం అనేది ఉత్తరాంధ్రా ప్రజలకు పెద్ద రిలీఫ్ అని ఆయన వ్యాఖ్యానించారు. అశోక్ గజపతి రాజు, విశాఖ నార్త్ కూటమి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు, విజయనగరం కూటమి అభ్యర్థిని అదితి గజపతి రాజు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఎంప్లాయూస్ అసోసియేషన్ అధ్యక్షునిగా పఠాన్ బాజీ

**విజయవాడ,మే21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఎంప్లాయూస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్ఈఏ)రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పఠాన్ బాజీ, కరిమి రాజేశ్వరరావు ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కరిమి రాజేశ్వరరావు మంగళవారం తెలిపారు. సంఘం కోశాధికారిగా జహీర్ అబ్బాస్, సహ అధ్యక్షుడిగా చీర్లా కిరగ్, గౌరవాధ్యక్షుడిగా పాలెల రామాంజనేయులు ఎన్నికైనట్లు వెల్లడించారు. సీపీఎస్ ఉద్యోగులకు ఐదేళ్లుగా ఇవ్వాల్సిన డీఏ, పీఆర్సీ బకాయిలు జూన్ 15 లోపు ఇవ్వకపోతే ఆ తర్వాత చలో విజయవాడ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 10 లోపు సీపీఎస్ రద్దుచేసి, పాత పింఛను విధానాన్ని అమలు చేయకపోతే సెప్టెంబరు 1న విజయవాడలో ధర్నా చేపడతామని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పాత పెన్షన్ విధానం అమలులోకి వచ్చేంత వరకు తాము ఆందోళన చేస్తామన్నారు.

వార్త

గతం చూసి గర్వించడం తప్పు,
ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.

-సిసి కోల్టన్

# ఆగని 'ఫైనాన్స్' మోసాలు!

కుల,మత,వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు, రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు, ప్రజలను వంచించి కోట్లాది రూపాయలను దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. అందుకే అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఆ విషయం అలా ఉంచితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద, తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొలగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో ఇలాంటి మోసాలు పెరిగిపోతున్నాయి. తాజాగా హైదరాబాద్ నడిబొడ్డులో స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళా అధికారి అధిక వడ్డీలు ఇస్తామని ఆశచూపి తమ సొంత ఫైనాన్స్‌కంపెనీలో కోట్లసంఖ్యలో డిపాజిట్ చేయించుకొని బోర్డు తిప్పేసిన సంఘటన నిన్న సోమవారం చోటు చేసుకున్నది. దాదాపు ఐదువందల మందికిపైగా రెండువందల కోట్లకు పైగా ఆమె మాటలు నమ్మి ఆ కంపెనీలో డిపాజిట్ చేశారు. పది నుంచి పద్దెనిమి శాతం వరకు వడ్డీ ఇస్తామని చెప్పి కొంతకాలం క్రమం తప్పకుండా వడ్డీ చెల్లించింది. గత ఐదునెలలుగా చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరగడంతో డిపాజిటర్ల నుంచి ఒత్తిడులు పెరిగాయి. దీంతో ఆమె ఆఫీసుకు దీర్ఘకాలిక సెలవులు పెట్టింది. కొందరు డిపాజిటర్లలో అనుమానం పెరిగి ఇంటివద్ద కూడా ఒత్తిడి పెంచారు. ఆమె రాత్రికిరాత్రే అటు తమ ఫైనాన్స్ కంపెనీ కార్యాలయానికి, ఇటు ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతోసహా అదృశ్యమైపోయింది. లబోదిబోఅన్న బాధితులు రోడ్లపైకి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిసిఎస్ పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇలా మోసం చేయడం మొదటిదికాదు. చివరిది కూడా కాకపోవచ్చు. గతపదేళ్లుగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో పది, పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా ఇలాప్రజలను మోసం చేసి దోచుకున్నాయి. ఇక రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పది శాతం మందిపైకూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించవు. ప్రజలను మోసం చేసినవారు ఎలాంటిభయం లేకుండానే బాహాటంగా తిరుగుతున్నారు. ఇలా ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని వందలాది కోట్లు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీలు చిటీ వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో, నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో దర్యాప్తు అధికారులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. అందుకే ఈ దగా అంతకంతకు పెరిగిపోతున్నది. ఏదో రకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన పెరగడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోట్లకు పడగెత్తుతున్నారు. ఈ విషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళితే న్యాయం సంగతి అటుంచి అసలు కేసులు నమోదు చేసుకోవడానికి కూడా అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలియలేదా? లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో సివిల్ తగాదా అని కోర్టుకు వెళ్లి వసూలు చేసుకోమని సలహాలిచ్చి పంపుతున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసునమోదు చేయాల్సివస్తే సాక్ష్యాలు, ఆధారాలున్నాయా? లేవా?రికార్డు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితే కేసునమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదనను కూడా తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసులకు బాధ్యతలు కూడా పెరిగి పోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వా లేదుకానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవలవైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా పాలక పెద్దలు ఇలాంటి ఘరానా మోసాలపై పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాలి. అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి.

చెడ్డవారి దురాగతాల కంటే మంచివారి మౌనమే అత్యంత విషాదకరం.



మార్టిన్ లూథర్ కింగ్

జిజ్ఞాస, పట్టుదల ఉంటే చదువుకు అవయవలోపం ఆటంకం కాదు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది

మన రాష్ట్రంలో ఎన్నికల రోజూ, ఆ పిమ్మట కూడా పెద్ద ఎత్తున హింసాకాండ చెలరేగి భయానక వాతావరణం ఏర్పడటంతో ఎన్నికలసంఘం తీవ్రంగా స్పందించి కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగులపై సస్పెన్షన్‌ల వంటి కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యం అయింది. నిప్పు అని తెలిసి ముట్టుకున్నా, తెలియక ముట్టుకున్నా కాలక మానదు అన్నట్లు కొందరు అధికారులు, దౌర్జన్యకారులకు కొమ్ముకాశారని మరికొందరు సహకరించకపోయినా అల్లర్ల నియంత్రణలో విఫలమైనారని ఎన్నికలసంఘం ఈ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుంది. నిజం నిలకడ మీద తెలుస్తుంది. ఎన్నికల సంఘపు కఠినచర్యలు మున్ముందు అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యదేశాల్లో వలె మన పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం కూడా విధులనిర్వహణలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, ఇతర మోహమాటాలకు తావు లేకుండా సంఘ విద్రోహశక్తులపట్ల కఠినంగా వ్యవహరించే నైతికధైర్యం వస్తుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### పర్యాటక ప్రాంతాలపై ఒత్తిడి

దేశంలో అతి పర్యాటకంవల్ల పర్యాటక ప్రాంతాలు చాలా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. హిమాచల్‌ప్రదేశ్ జోషిమఠ్ ఉత్తరాఖండ్ లాంటి ప్రాంతాలలో హిమాని నదాలు కరిగిపోవడం భూమికుంగిపోవడం స్థానిక ప్రజలకు కనీస అవసరాలు అందుబాటులోకి లేకపోవడం మనం చూడొచ్చు. జర్మనీ, ఇటలీ లాంటి దేశాలు పర్యాటక పన్నులు విధించిన మనదేశంలో అటువంటి చర్యలేవీలేకపోవడం గమనించవచ్చు. భారత్ ఇప్పటికీ అయిన పర్యాటక ఒత్తిడి లేకుండా సమతూక వాతావరణం నెలకొల్పాలి.

-భారత అవినాష్, జనగామ

### తలెత్తుతున్న నీటి సమస్య

ఇప్పటికే చాలా జిల్లాల్లో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి.కొన్ని జిల్లాల్లో చెలిమలు తోడుకొని నీటిని తీసుకొనిపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. కొన్ని జిల్లాల్లో పంటలకు నీరు అందించలేక పంటను తగలబెట్టుతున్న పరిస్థితిఉంది. ఉపాధి హామీలో యాక్షన్‌ప్లాన్ తయారు చేసేటప్పుడు ఎంఇట్యాంక్‌లు ఫారం పాండ్ పనులు కచ్చితంగా చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలి.

-కె.రమణమూర్తి, హైదరాబాద్

### గెలుపెవరిదో?

రెండువేల ఇరవైనాలుగు సార్వత్రికఎన్నికలు ప్రారంభం నుంచి ప్రచార సంరంభం ఇంతింతై వటుడింతైన చందంగా జంఝూమారుతమై ముందురోజు రాత్రిఒక్కసారి చల్లబడింది. ఎన్నికల రాత్రివరకు చాపకింద నీరులా అన్ని పార్టీలూ వాటి శక్తికొలది పని చేశాయి. ఎన్నికలు ప్రారంభమయ్యాయి.అన్ని వర్గాల శ్రమంతా ఇ.వి.యంలు నింపుకున్నాయి. ఇక్కడే ప్రశ్నలపరంపరలు ఉత్పన్నమవుతున్నాయి. నేకొకటిస్తానంటే నేను రెండిస్తానని స్వపక్ష విపక్షాల వాగ్దానాలు జోరందుకోవడమేగాని తగ్గేదేలేదన్న వారు. ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలనే యావతో తాత్కాలిక తాయిలాలే తప్ప ఉత్పత్తిరంగాలు ఊసెత్తే సన్నివేశాలు తక్కువయ్యాయి. ప్రజలూ,పాలకులూ దొందు దొందే. నేను ఇచ్చాను ప్రజలు మెచ్చి ఓటెందుకివ్వరని ఒకరంటే. నేను అంతకంటే ఎక్కువస్తానని చెప్పాను.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురపల్లి

### మొబైల్ ఉచ్చులో పసిబిడ్డలు

ఎన్నికల్లో ఫోన్ ఇవ్వకుంటే అన్నం తినరేమో,గేమ్స్ పెట్టకపోతే ఏడుస్తారేమో అని తల్లిదండ్రులు పిల్లల్ని ఫోన్‌లకు బానిసల్ని చేస్తున్నారు.పిల్లలు స్కూల్ నుంచిరాగానే మొబైల్ పట్టుకోవడం చాలా మంది పిల్లల్లో చూస్తున్నాం. పిల్లల్ని ఫోన్ చూడకుండా ఆపలేకపోతున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు. సామాజిక మాధ్యమాలలో నిరంతరం గడుపుతూ, వారికి తెలియకుండానే పిల్లలఅశ్లీల వీడియోల వైపుమళ్లుతున్నారు. ముందుగా తల్లిదండ్రులు మొబైల్ వాడకం తగ్గిస్తే పిల్లల్ని వీటిబారిన పడకుండా కాపాడుకోవచ్చు. పిల్లల్ని గమనిస్తూ వారి మనసత్వాలను గుర్తించి సరిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. అలాగే పిల్లల పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యధోరణి ప్రదర్శించకూడదు. తల్లిదండ్రులు పిల్లలకు నేర్పేసంస్కారం వారిచ్చేఆస్తి, అంతస్తుల కన్నా ఎంతో విలువైనవని మరచిపోవద్దు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రమాదంలో పర్యావరణం

జీవకోటికి ప్రాణాధారమైన పర్యావరణం పెను ప్రమాదంలో పడి ఎన్నడూ లేనంతగా మానవాళికి సవాలుగా మారింది. వాతావరణవైపరీత్యాలలో గ్లోబల్‌వార్మింగ్ సమస్య ముఖ్యమైనది. వచ్చేసంవత్సరాల్లో ప్రపంచ నగరాల్లో వేడిపెరగవచ్చు నన్నశాస్త్రవేత్తల హెచ్చరికలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ఈ మార్పు ప్రజా రోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కామన్ స్కూల్ ఆశయం అంతేనా?

**పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా కామన్ స్కూల్ ఆశయాన్ని అమలు చేసే దిశగా, భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. మొన్నటివరకు కేజి టూ పిజి, నేడు ఇంటర్నేషనల్ స్కూల్ అంటూ పాలకులు మాట్లాడుతున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రీ ప్రైమరీలను ప్రారంభించి, ఉన్నత పాఠశాలలను మినీ గురుకులాలుగా మార్చి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకొని, కుల, మత, సామాజిక ఆర్థిక అసమానతలకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటే కామన్ స్కూల్ కల కొంతవరకైనా నిజమయ్యే అవకాశం ఉంటుంది.**

పాకాల శంకర్ గౌడ్

ఓట్ల పండుగ వచ్చిందంటే చాలు మేధావి వర్గం ప్రజలకు ఏం ఇవ్వాల్సిన అవసరం లేదు. నాణ్యమైన విద్య, వైద్యం ఇస్తే చాలు అనే చర్చ చేస్తది. పాపం వారి మాటలు రాజకీయపార్టీలకు రుచించవనుకోండి. రాజకీయ పార్టీలు మాత్రం విద్య, వైద్యం తప్ప అన్ని ఫ్రీగా ఇస్తాం అన్నట్లుగా మాట్లాడుతాయి. జాతీయ విద్యా విధానం ప్రతిపాదించి పార్లమెంటులో ఆమోదించి, 60 యేళ్లు గడిచినా, అనేక మంది పాలకులు మారినా దేశంలో నేటికీ కామన్ స్కూల్ (కామన్ స్కూల్ ఎడ్యుకేషన్) అమలకు నోచుకోని హామీగా కలగానే మిగిలింది. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన మొదటి ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం కేజీ టు పీజీ అమలుకు నోచుకోవడం లేదు. కేవలం గురుకులాలను ప్రోత్సహిస్తూ మిగతా బడులను నిర్లక్ష్యం చేసింది. కలెక్టర్ పిల్లవాడైన కడుపేద పిల్లవాడైనా ఒకే బడిలో చదివేలా విద్యా విధానాన్ని రూపొందించి అమలు చేస్తామని నాడు హామీ ఇచ్చారు. విద్యారంగంలో ఉన్న వివిధ యాజమాన్యాలను ఒకే యాజమాన్యం కిందికి తీసుకువచ్చి కామన్ స్కూల్ సిస్టంగా ఏర్పాటు చేస్తామని చెప్పింది. ఒకే యాజమాన్యం ఒకే సిలబస్, అమీర్ నుండి గరీబ్ అందరూ చదువుకునే చదివే కామన్ స్కూల్ ఎడ్యుకేషన్. నేటి ప్రభుత్వం మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ పెడతామని, వాటిలో మంచి వసతులు కల్పించి, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యను ఉచితంగా అందిస్తామని అంటుంది. విద్యారంగంలో కామన్ స్కూల్ ఆశయాన్ని మొట్టమొదటి సారిగా 1964-66లో ప్రస్తావించింది కొఠారి కమిషన్. దేశంలోని పాఠశాల విద్యారంగాన్ని, ఉన్నత విద్యారంగాన్ని పరిశీలించి తగిన సిఫారసులు చేయడం కొరకు నాటి యుజిసి ఛైర్మన్ డిఎస్ కొఠారి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది నాటి కేంద్ర ప్రభుత్వం. కొఠారి కమిషన్ ఏర్పడే నాటికి దేశవ్యాప్తంగా వివిధ యాజమాన్యాల కింద వివిధ రకాలుగా పాఠశాలలు నడపబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థలు నడుపుతున్న పాఠశాలలు, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థ నడుపుతున్న పాఠశాలలు, కొన్ని గుర్తింపు లేని పాఠశాలలున్నాయి.ప్రభుత్వ విద్యారంగ విస్తరణ కొరకు పాఠశాల సంఖ్యను పెంచడం కంటే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఆ ప్రాంత పాఠశాల విధానం మీద ఆధారపడి ఈ కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉండాలని కొఠారి కమిషన్ చెప్పింది. 1968లో మొదటి జాతీయ విద్యా విధానంలో 1986లో రెండవ విధానంలో, 1992లో సవరించిన సంస్కరణలో ఈ కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ పొందుపరచబడింది. 1986, 1992 విధాన ప్రకటనలను పార్లమెంటు కూడా ఆమోదించింది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఏదో ఒకరూపంలో కామన్ స్కూల్ విధానం అమలులో ఉంది. సమాజంలో ధనవంతులకు, పేదవారికి మధ్య చదువుకున్న వారికి, చదువు రాని వారికి మధ్య వివిధ మతాల, కులాల మధ్య ఉన్న దూరం విద్యారంగాన్ని ప్రభావితం చేసిందని, ఈ విబేధాలు అంతరాల్లో చిక్కుకొని ప్రజలు విభజింపబడి ఉన్నారని, సామాజిక విభజన ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాలను సమాజానికి దూరంగా ఉంచిందని కొఠారి కమిషన్ గ్రహించి,ప్రత్యామ్నాయంగా కామన్ స్కూల్ విధానాన్ని చూపింది. సామాజిక విభజనకు సంబంధించిన ప్రభావాలు పాఠశాల మీద పడకూడదని, పాఠశాల స్థానిక సమాజంతో సన్నిహితంగా కలిసిపోవాలని,



సామాజిక భాగస్వామ్యం పెరిగి జాతీయ అభివృద్ధికి ముఖ్యంగా సామాజిక సమగ్రతకు, జాతీయ సమగ్రతకు దోహదపడాలని కొఠారి కమిషన్ భావించింది. కామన్ స్కూల్ విధానంలో ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక సంస్థల పాఠశాలలకు మాత్రమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలకు కూడాకొఠారి కమిషన్ చోటు కల్పించింది. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగానే పనిచేస్తూ సేవా దృక్పథం కలిగి ఉండాలని భావించింది. ఆవాస ప్రాంత పాఠశాల విధానంలో ఒక పాఠశాలకు దాని ఆవాస ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతంలో ఉన్న విద్యార్థులందరూ కుల, మత, జాతితో సంబంధం లేకుండా ఆర్థికస్థితిగతులతో సంబంధం లేకుండా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఆవాస ప్రాంతంలో ఉన్నపాఠశాలలకు మాత్రమే వెళ్లాలి. సమాజంలోని ఉన్నత వర్గాలకు చెందినవారు కూడా ఆవాస ప్రాంతం పాఠశాలలకు రావడం వలన వారికి సాధారణ విద్యార్థులతో జీవిత అనుభవాలను పంచుకునే అవకాశం కలుగుతుందని, కుల మత తత్వాలకు అతీతంగా ప్రజల్లో లౌకికతత్వం పెరుగుతుందని భావించింది. ఆర్థికంగా, సామాజికంగా పలుకుబడి కలిగిన వర్గాలకు చెందినవారు ఆవాస ప్రాంత పాఠశాలలకు రావడం వలన పలుకుబడిగల వర్గాలు కామన్ స్కూల్ మీద ఆవాస ప్రాంత పాఠశాలల మీద మొత్తంగా ప్రభుత్వ విద్యారంగం మీద ఆసక్తి కలిగి ఉంటాయని కమిషన్ అభిప్రాయపడింది. కామన్ స్కూల్‌విధానం విద్యారంగంలో ఒక విప్లవం వంటిదని సమాజంలో జరగవలసిన సామాజిక ఆర్థిక సంస్కృతిక విప్లవాలకి అదిబాట వేస్తుందని కొఠారి కమిషన్ భావించింది. ఈ కామన్ స్కూల్ లక్ష్య సాధన కోసం ప్రభుత్వాలకి కాల వ్యవధిని నిర్ణయించింది. దీర్ఘకాలికంగా 20 సంవత్సరాల కాలంలో కామన్‌స్కూళ్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని భావించింది. ఆ గడువు 1986తో ముగిసిపోయింది. ఇప్పటికీ పాలకులు పట్టించుకున్న దాఖలాలులేవు. కుల మతాల పేరుతో గురుకులాలను ఏర్పరచి పసిప్రాయంలోనే కులమత బీజాలను బాలలో నాటుతున్నారు. విద్య వ్యాపారీకరణ,కార్పొరేటీకరణ 1980 దశకంలో ప్రారంభమైంది. 1990లో విద్యావ్యాపారం బాగా విస్తరించింది. నేడు విద్యారంగం ప్రైవేట్ కార్పొరేటివ్ శక్తుల కబంధహస్తాల్లో బంధీ అయి విలవిల్లాడుతుంది. దేశంలోని ప్రజలకు కామన్ స్కూల్ కలగానే మిగిలిపోయింది. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం విద్యలో పెట్టిన పెట్టుబడులు మానవ వనరులు తయారు చేస్తాయని, అవి ప్రపంచ మార్కెట్‌లను అభివృద్ధిని పరుస్తాయని, నైపుణ్యవంతమైన ప్రపంచ స్థాయి విద్యార్థులను తయారు చేసే విధంగా రూపొందించబడింది. కామన్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు లేవు. భారతదేశపు భవిష్యత్తు తరగతి గదిలో రూపొందుతుందని కొఠారి కమిషన్ ఆశించింది. ఆ తరగతి గది కుల మతాలకతీతంగా, సామాజిక అసమానతలకతీతంగా రూపొంది జాతీయ సమగ్రతకు తోడ్పడుతుందని, లౌకికత్వాన్ని కలిగి ఉంటుందని కొఠారి కమిషన్ ఆశించింది. కమిషన్ ఏర్పడి 60 యేళ్లు గడిచినా కమిషన్ ఆశయ సాధనకు నాటి నుండి నేటి వరకు చిత్తశుద్ధితో కృషి చేసిన పాలకులు లేరు. స్వతంత్ర భారతంలో విద్యాకమిషన్లు ఏర్పాటు చేయడం కమిషన్ల ప్రతిపాదనలను పక్కన పెట్టడం జరుగుతూనే ఉంది. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా కామన్ స్కూల్ ఆశయాన్ని అమలు చేసే దిశగా, భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. మొన్నటివరకు కేజి టూ పిజి, నేడు ఇంటర్నేషనల్ స్కూల్ అంటూ పాలకులు మాట్లాడుతున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రీ ప్రైమరీలను ప్రారంభించి, ఉన్నత పాఠశాలలను మినీ గురుకులాలుగా మార్చి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకొని, కుల, మత, సామాజిక ఆర్థిక అసమానతలకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటే కామన్ స్కూల్ కల కొంతవరకైనా నిజమయ్యే అవకాశం ఉంటుంది. •

# పటిష్ట చట్టాలతోనే జీవవైవిధ్య మనుగడ

సంపతి రమేష్

సకల జీవులకు ఆధారమైన భూమిపై జీవవైవిధ్యం ఒక సహజ ప్రక్రియ. జీవుల మధ్య భేదాన్నే జీవవైవిధ్యం అంటాం. ఇది జాతి, జన్యు, ఆవరణ, వ్యవస్థలపరంగా ఉంటుంది. ప్రకృతిలో కోట్లాది సంవత్సరాల క్రితం ప్రాణికోటి ఆవిర్భవించింది. ప్రపంచవ్యాప్తంగా 87 లక్షల మొక్కలు, జంతు జాతులున్నాయని శాస్త్రవేత్తల అంచనా. అందులో ఇప్పటివరకు 12 లక్షల జాతులను మాత్రమే గుర్తించారు. మానవుడు జీవులలో ఒక భాగం. అందుకే మానవునికి, జీవవైవిధ్యానికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వలన సహజ వనరులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది. భూగోళం కాలుష్యానికి గురవుతుంది. మానవుడు అభివృద్ధి పేరుతో ప్రకృతిని అనేక రకాలుగా ధ్వంసం చేస్తున్నాడు. అడవులు నరకడం, రసాయన ఎరువుల వినియోగం, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు, ఖనిజాల కోసం తవ్వడం లాంటి చర్యల ఫలితంగా అసంఖ్యాక జంతు, వృక్షజాతులు అంతరించిపోతున్నాయి. పచ్చిక బయలు, సముద్రతీరాలు, పగడపు దిబ్బలు, చిత్తడి నేలలు అతలాకుతలం అవుతున్నాయి. భూకంపాలు, వరదలు, సునామీలు లాంటి సహజ విపత్తులు జీవ వైవిధ్యానికి పెను సవాలుగా మారాయి. ఈ యేడాది నేపాల్ రాజధాని ఖాఠ్మండు పట్టణంలో జీవవైవిధ్యం పర్యావరణ వ్యవస్థ సేవలపై ఇంటర్ గవర్నమెంటల్ సైన్స్ పాలసీ ప్లాట్‌ఫామ్ (ఐపిబిఇఎస్) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హిందుకుస్ హిమాలయ పర్వత శ్రేణి గడిచిన వందేళ్లలో 70 శాతం జీవ వైవిధ్యాన్ని కోల్పోయిందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఈ పర్వత ప్రాంతం ఇండియా, అఫ్గానిస్థాన్, చైనా, భూటాన్, నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్‌లలో వ్యాపించి ఉంది. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, మితిమీరిన మానవ కార్యకలాపాలే దీనికి కారణమని పేర్కొన్నారు. కావున అక్కడి ప్రకృతి పునరుద్ధరణకు ప్రపంచ దేశాలు తక్షణం నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మరోవైపు ప్రపంచంలోని వలస జాతుల్లో ప్రతి ఐదింటిలో ఒకటి అంతర్థాన ముప్పును ఎదుర్కొంటున్నాయని, జాతుల సంఖ్య 44 శాతం తగ్గిపోయిందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం మానవుని కార్యకలాపాల వలన వన్యప్రాణుల ఆవాసాలు చెదిరి మానవ సమూహంలోకి ప్రవేశిస్తున్నాయి. 21వ శతాబ్దంలో పర్యావరణ విధ్వంసం, జీవజాతుల నష్టం పట్ల తీవ్ర ఆందోళన చెలరేగుతున్నది. ఈ నేపథ్యంలో యు.ఎస్ ఆధ్వర్యంలో 1992లో బ్రెజిల్లో జరిగిన ధరిత్రీ సదస్సు జీవ వైవిధ్య పరిరక్షణను నొక్కిచెప్పింది. తదుపరి 'కాప్' సమావేశాల్లో ఆధునిక జీవవైవిధ్య సవాళ్లను అధిగమించే దిశగా చర్చలు జరిగాయి. డిసెంబరు 22లో జరిగిన బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ చైనా, కెనడా దేశాల్లో ఉమ్మడిగా జరిగింది. ఇందులో 2030 నాటికి జీవవైవిధ్య నష్టాన్ని అరికట్టి, పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణకు (కున్మింగ్-మాంట్రియల్ గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్'ను ప్రపంచ దేశాలు ఆమోదించాయి. ఇది గొప్ప మైలురాయిగా పేర్కొనవచ్చు. ఈ ఫ్రేమ్‌వర్క్‌ను భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం మొదటగా ఆమోదించడం అభినందనీయం. జీవ వైవిధ్యాన్ని జాతీయ సంపదగా భావించాలి. జీవ వైవిధ్య చట్టాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి. అంతిమంగా మానవుడు ప్రకృతి విధ్వంసానికి స్వస్తిచెప్పి, జీవ వైవిధ్య రక్షణకు పాటుపడాలి. •

# అతడి మరణమే అన్ని సమస్యలకు పరిష్కారమా!



రవికాంత్ నూతలపాటి

బలవంతుడు నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా? బలవంతమైన సర్పము చలిచీమల చేత చిక్కి చావదే సుమతీ! రాజు ఎంత పెద్దవాడైనను తను తీసుకునే నిర్ణయాలపైనే ఆ రాజ్యం, ఆ రాజ్య ప్రజల భవిష్యత్తు ఆధారపడేది.కాలక్రమేణా రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. కానీ అదే రాచరికం కొత్తపుంతలు తొక్కుతూ ప్రజాస్వామ్య ముసుగులో రాజకీయ అవతారమెత్తింది. ప్రపంచంలో పెక్కు దేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలన చేస్తున్నారు. కానీ కొన్ని దేశాలు మాత్రం ప్రజాస్వామ్య ముసుగులో మతపరమైన కఠిన చట్టాలు, మతాధికారుల పాలనలో ఉన్నాయి. ఈ పరిపాలనను వారు దైవపరిపాలన అంటారు. ఇందులో వాటికన్‌సిటీ, సౌదీ అరేబియా (ఇది రాచరికం), ఇరాన్ (ఇది అధ్యక్ష, మతాధికారుల ప్రజాస్వామ్యం)లు ఉన్నాయి. దాదాపు పదివేల సంవత్సరాల నాటి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఇరాన్ ప్రపంచంలోని అతి పురాతన దేశాలలో ఒకటి. ప్రాచీనకాలం నుండి చరిత్రలో నిలిచిన ఈదేశం ఆధునిక కాలంలో మాత్రం హింసాత్మక ఘటనలు చాలా చవిచూసుకున్నాయి. 1979 నుండి ఇరాన్‌లో మత చట్టాలను అడ్డుపెట్టుకుని మానవ హక్కుల్ని మంటగలిపారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉరిశిక్షలు అమలు పరిచే దేశంగా కూడా రికార్డుల్లో కెక్కింది. ప్రపంచ వ్యాప్తంగా చమురు, గ్యాస్ ఉత్పత్తిలో ముందున్న ఇరాన్ తన సొంత మిలిటరీ, గూఢచారా సంస్థలను ఉపయోగించి ఉగ్రవాద కార్యకలాపాలను 1979 నుండి ప్రపంచవ్యాప్తంగా 35పైగా దేశాల్లో కుట్రలు, హత్యలు బాంబుదాడులను తన ప్రధాన భాగస్వామి లెబనీస్ హిజ్బుల్లా ద్వారా చేయిస్తుంది. వందల కొద్దీ ఉగ్రవాద సంస్థలకు కోట్ల డబ్బు, ఆయుధాలు అంది స్తుంది ఇరాన్ ప్రభుత్వం. దానికితోడు అంతర్గత హింసకు అమాయకులు బలైపోతున్నారు. జూన్ 2021 అధ్యక్ష ఎన్నికల్లో రైసీ 18మిలియన్లకుపైగా అక్రమ బెదిరింపు ఓట్లను సాధించి ఆ దేశ సుప్రీం లీడర్ అండదండలతో ఇరాన్13వ అధ్యక్షుడయ్యారు. రైసీ 1960లో మషాద్‌లో జన్మించారు. కేవలం ప్రాథమిక విద్యను మాత్రమే అభ్యసించిన ఆయన తరువాత షరీయా చట్టాన్ని పఠించి సుప్రీంలీడర్ ఆశీర్వాదంతో అతను కరాజ్ జిల్లా అటార్నీగా, డిప్యూటీ ప్రాసిక్యూటర్‌గా, డిప్యూటీగా పనిచేశారు. జనరల్ ఇన్‌స్పెక్షన్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇరాన్ అధిపతిగా, న్యాయ వ్యవస్థ మొదటి డిప్యూటీగా, ఇరాన్ అటార్నీ జనరల్‌గా కూడా పనిచేశాడు. మార్చి 2016లో రైసీని అస్తాన్ ఖుద్స్ రజావి సంరక్షకుడిగా నియమించారు. మార్చి 7, 2019న ఇరాన్ సుప్రీం లీటర్ అయతుల్లా ఖమేనీ ఆదేశాల మేరకు రైసీ న్యాయవ్యవస్థకు అధిపతిఅయ్యి 2021లో దేశం అధ్యక్షుడు అయ్యారు. 1988లో టెహ్రాన్ సమీపంలోని ఎవిన్, గోహర్‌దష్ట్ జైళ్లలో ఉన్న 30వేలమంది రాజకీయ అసమ్మతి వాదులను రహస్యంగా, చట్టవిరుద్ధంగా ఉరితీసిన 'డెత్ కమిషన్' లో ఇబ్రహీం రైసీ ముఖ్య సభ్యుడు. 2021లో రైసీ అధ్యక్ష పదవిని చేపట్టిన వెంటనే ఇరాన్ ప్రజల అణచివేత విధానాలు తీవ్రమయ్యాయి. ఉరిశిక్షల అమలు భయం



కరంగా పెరిగాయి. రాజకీయ నాయకులపై అణచివేత విస్తారంగా వ్యాపించింది. 2022 లోనే 22 మంది మహిళలు, ఎనిమిది మంది బాలబాలికలు సహా 582మందికి మరణ శిక్ష విధించి నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇది 2021వ సంవత్సరంకన్నా ఎక్కువ. రైసీ ఇరాన్‌లో కఠినమైన నియంత్రణను ఏకీకృతం చేయడా నికి అడుగులు వేశారు. సుప్రీం లీడర్ నుండి పార్లమెంటు (ఆర్మీ) (నిఘా) వరకు రైసీ హస్తగతం చేసుకున్నారు.ఈ విధానంతో ఇరాన్‌లోని సంస్కరణవాదులు, మితవాదుల భవిష్యత్తు అగమ్యగోచరం అయింది. రైసీ పాలనపూర్తిగా క్రూరత్వం దిశలో పయనిస్తోంది.అందుకు ఉదాహరణ ఇరాన్ క్రూరమైన హిజాబ్ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన మహసా అమిని అనే మహిళ పోలీసు కస్టడీలో మరణించిన తర్వాత ఇది స్పష్టంగా కనిపించింది.అమిని మరణాన్ని నిరసిస్తూ వేలాదిమంది ప్రజలు వీధు ల్లోకి వచ్చారు. అప్పుడు రైసీ అణచివేత ప్రపంచానికి తెలి సింది. ముఖ్యంగా ప్రభుత్వ వ్యతిరేకుల హత్యలు, జైలుశిక్ష,బలవంతపు అదృశ్యం, హింస, అత్యా చారం, లైంగికహింస వంటి నేరాలను ప్రోత్సహించడం. సిరియాలో సాయుధ పోరాటంలో ప్రభుత్వ బలగాలకు ఇరాన్ సైనిక సహాయాన్ని అందించడం, ఇరాన్ రష్యాకు డ్రోన్‌లను అందించడం, ఇజ్రాయెల్‌పై హమాస్, ఇతర పాలస్తీనా సాయుధ గ్రూపు లు జరిపిన దాడిలో ప్రమేయం, భావవ్యక్తీకరణ, స్వేచ్ఛ నియంత్రణ, నిరసనల సమయంలో ఇంటర్నెట్ , మొబైల్ ఫోన్‌నెట్‌వర్క్‌లకు అంతరాయం. మీడియా శాటిలైట్ టెలి విజన్ ఛానెల్‌లను సెన్సార్, యూట్యూబ్ సహా మొబైల్ యాప్‌లు, సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లను బ్లాక్ చేయ డం, దేశవ్యాప్తంగా సామూహిక నిరసనలను నివారించడం, ఏకపక్ష నిర్బంధం,అన్యాయమైన ప్రాసి క్యూషన్, విద్యలేదా ఉద్యోగాల నుండి సస్పెన్షన్ లేదా బహిష్కరణకు గురవ్వ టం, నిరసనకారులు, మహిళలు పాత్రికేయులు, నటులు, సంగీతకారులు, రచయితలు, విద్యావేత్తలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, మానవ హక్కుల రక్షకులు, మహిళా హక్కుల కార్యకర్తలు, మరణశిక్ష వ్యతిరేక ప్రచారకులు, న్యాయవాదు లు అక్రమ హత్యలకు గురవుతున్నారు. ఇజ్రాయెల్‌కి నలు వైపులా దాడులకు నాంది ఇరాన్ దేశం అని గుర్తించి అనేక సార్లు దాడులు జరిపిన నేపథ్యంలో బుద్ధి మార్చని ఇరాన్‌ని నిలువరించడానికి మొసాద్ ప్రమేయమేనని ప్రపంచం కోడై కూస్తోంది. ఒక దేశ అధ్యక్షుడుని నిలువరించడం అంటే మామూలు విషయం కాదు. ఆయన ప్రయాణించిన బెల్ 212 అమెరికా రకానికి చెందిన హెలికాప్టర్‌పై అత్యాధుని కమైన స్పేస్‌లేజర్ వెపన్‌తో దాడిజరిగి ఉండొచ్చనే అను మానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అలాంటి అంతుచిక్కని మిస్టరీలా ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదం జరి గింది. కొందరి మేధావుల విశ్లేషణలో మొసాద్ ఏజెంట్ అధ్యక్షుడి హెలికాప్టర్ పైలట్‌గా వ్యవహరించారని నానుడి. అందుకు అనుమానం ఏమంటే ఎస్కార్ట్ హెలికాప్టర్‌లు రెండు సురక్షితంగా ల్యాండ్ అయ్యిఅధ్యక్షుడు హెలికాప్టర్ ల్యాండ్ అవ్వకపోవడం ప్రధాన కారణం. మరో పక్క రైసీ ప్రజావ్యతిరేక విధానాలకు దేశ అంతర్గత ముఖ్య నాయకుల వ్యతిరేక ముప్పు ఉన్నదని, భవిష్యత్తు ఇరాన్ సుప్రీం లీడర్ కూడా ఇబ్రహీం రైసీ (ప్రస్తుత సుప్రీం లీడర్ కుమారుడు కాకుండా)అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైసీ పోకడలు గిట్టని ప్రభుత్వ పెద్దల చర్యలుగా అనుమానం. ఇబ్రహీం రైసీ బలహీనమైన నిర్ణయాలు, తప్పుడు ప్రసంగా లు, వారసత్వం కోసం (సుప్రీం లీడర్ కోసం) నియంతృత్వ పోకడలు, అధికార దుర్వినియోగం, ఆర్థిక వ్యవస్థ అవినీతి మయం వలన మూడేళ్లలో ఆర్థిక గణాంకాలు చాలా కనిష్టస్థాయికి చేరుకున్నాయి. దేశవ్యాప్తంగా తీవ్రమైన నిరసనలు, సమ్మెలు, ప్రధానంగా 2022 విప్లవాత్మక తిరుగుబాటు రైసీపదవీకాలంలో సంభవించింది. మే 19, 2024న రైసీ 'సుప్రీం లీడర్' కావాలనే అంతిమ కలను సాకారం చేసుకో కుండానే మరణించాడు. ఆ మరణం పట్ల ఆ దేశవ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. •




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
22 బుధవారం, మే 2024



# పోలీసు తనిఖీ లు

**అమలాపురం, మే21,ప్రభాతవార్త**

బోడసకుర్రు టిడ్కో గృహ సముదాయం లో పోలీసులు క్యాసో నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీధర్ కుమార్ ఆదేశాలతో అమలాపురం డిఎస్పీ ఎం మహేశ్వరరావు పర్యవేక్షణ లో అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వీరబాబు ఆధ్వర్యంలో అల్లవరం ఎస్ ఐ హరీష్ కుమార్ మంగళవారం ఈ సెర్చ్ ఆపరేషన్ జరిగింది.ఇందులో భాగంగా అనుమానస్పద వ్యక్తులను,చట్టవిరుద్ధమైన వాటిని సెర్చ్ చేశారు. అవసరమైన డాకుమెంట్స్ లేని16 బైకులను, ఆటో ను సీజ్ చేశారు.ఎలక్షన్ కౌంటింగ్ కు సంబందించి ప్రజలు ఎవ్వరు కూడా రెచ్చగొట్టే విదంగా వ్యవహరించ కూడదని, సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని, ఎటువంటి గొడవలకు వెళ్ళకూడదని కౌన్సెలింగ్ ఇస్తూ హెచ్చరించారు.




# ఘనంగా చింతాలమ్మ అమ్మవారి తీర్థం..

**అంబాజీపేట, మే 21, ప్రభాతవార్త..**



మండలంలోని మొసలపల్లి గ్రామ దేవత శ్రీ చింతాలమ్మ అమ్మవారి తీర్థంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామ ఆడపడుచులు,మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిచలిమిడి పానకాలు, ముడుపులు, మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. సోమవారం రాత్రిగ్రామంలో అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా జరిపించారు. జాతరలోఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# శాశ్వత, నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూ.21 వేల విరాళం.

**మామిడికుదురు.మే21 ప్రభాతవార్త.**

అల్లవరం మండలం, తాటికోన గ్రామ వాస్తవ్యులు ఉంగరాల దుర్గా రావు(లేట్),రత్న కుమారి దంపతుల కుమారుడు చి. ఉంగరాల వీర మనోజ్ పుట్టిన రోజు ప్రతి సంవత్సరం మే -21 వ తేదీన అన్నదానము జరిపించు నిమిత్తం రూ.21,004 లు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ నకు మంగళవారం విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారని ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిణి జి . మాధవి తెలిపారు.




# అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన

**గండేపల్లి మే 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో 16 వ నెంబరు జాతీయ రహదారి పక్కన వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం మల్లేపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారణ భక్తులు వల్లభశెట్టి శ్రీనివాస్, బూర్లు సాయి ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామం నుంచి,చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గండేపల్లి ఎస్సై ఎన్.రామకృష్ణ,అడిషనల్ ఎస్సై టేకు వెంకటేశ్వరరావు,వ్యాపారవేత్త కొత్త శివయ్య స్వామి వారిని దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ పరిశీలించిన ఆర్వో వెంకట్రావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 21(ప్రభాతవార్త):**

కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావు మంగళవారం ఈవీఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించారు. రోజువారీ తనిఖీలో భాగంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అక్కడి సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసామన్నారు.కేంద్ర, రాష్ట్ర పోలీస్ విభాగాలు స్ట్రాంగ్ రూముల భద్రతను పర్యవేక్షిస్తాయన్నారు. అలాగే కౌంటింగ్ సెంటర్ వద్ద చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆర్వో చెప్పారు. ఆయన వెంట పలువురు ఎన్నికల విభాగానికి చెందిన సిబ్బంది ఉన్నారు






# గొల్లప్రోలులో దారి దోపిడీ..!

## -కూరగాయల వ్యాపారిని బెదిరించి రూ.5వేలు దోచుకున్న దండగలు

## -భయాందోళనలో జగనన్న కాలనీ వాసులు





**గొల్లప్రోలు, మే22,ప్రభాతవార్త**

గొల్లప్రోలు పట్టణ శివారు జగనన్న కాలనీ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున కూరగాయల వ్యాపారిని అటకాయించిన దుండగులు వ్యాపారిని బెదిరించి అతని వద్ద ఉన్న 5 వేల రూపాయల నగదు దోచుకుని పోయారు. స్థానికులు,బాధితులు కథనం ప్రకారం...గొల్లప్రోలుకు చెందిన రెడ్డి సురేష్ కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఇటీవల సురేష్ జగనన్న కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు. జీవనోపాధి కోసం కూరగాయలు అమ్ముకునే సురేష్ యధా ప్రకారం తెల్లవారు జామున కూరగాయలు కొనుగోలు చేసేందుకు 5 వేలు నగదు తీసుకొని ఎక్సెల్ మోటార్ సైకిల్ పై హోల్ సేల్ దుకాణం వద్దకు వెళ్తున్నాడు.మోటర్ సైకిల్ బాంబుల షెడ్డు సమీపంలో గల ఏలేరు కాలువ వద్దకు వచ్చే సరికి 6 మంది దుండగులు రహదారిపై నిలబడి సురేష్ ను అడ్డుకున్నారు.బండి స్టాండ్ వేసే లోపులో దుండగులు కూరగాయలు వ్యాపారి సురేష్ పై దాడి చేసి కాళ్లు, చేతులు కదలకుండా పట్టుకుని అతని జేబులో గల 5వేల రూపాయల నగదు బలవంతంగా లాక్కున్నారు.వ్యాపారి చేతులు రెండు వెనక్కి విరిచి పట్టుకోవడం,దుండగులతో పెనుగులాడటంతో సురేష్ కు శరీరంపై కొన్నిచోట్ల గాయాలయ్యాయి.ఎవరికైనా ఈ విషయం చెప్తే చంపేస్తామని బెదిరించిన దుండగులు దోచుకున్న సొమ్ముతో పరారయ్యారని లబోదిబోమంటూ స్థానిక విలేకరుల వద్ద బోరుమన్నాడు.దుండగుల వయసు 20 నుండి 25 సంవత్సరాలు లోపు ఉంటుందని వ్యాపారి తెలిపాడు.దొంగలలో ఒకరికి చెవులకు పోగులు ఉన్నట్లు వివరించాడు. గొల్లప్రోలులో ఎప్పుడూ వారిని చూడలేదన్నాడు.

**-ఆందోళనలో కాలనీవాసులు**

పట్టణ శివారులో గల జగన్ కాలనీ రహదారి రాత్రి 9 గంటలు దాటితే నిర్మానుష్యంగా మారడం చోరీలకు అనువుగా ఉండటంతో దుండగులు ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది.దీంతో గడిచిన కొంతకాలంగా ఈ రహదారిపై దొంగలు దారి కాసి దోపిడీలు చేస్తుండడంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు.

**-బాలిక కిడ్నాప్ కు విఫల యత్నం**

గడచిన కొంతకాలం క్రితం పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ట్యూషన్ కి వెళ్లి తిరిగి జగన్ కాలనీకి వెళ్తుండగా కొంతమంది దండగలు విద్యార్థిని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు.అయితే విద్యార్థిని చాకచక్యంగా అగాంతకుల బారి నుండి తప్పించుకున్నట్లు తెలిపారు. అలాగే కొన్ని రోజుల

క్రితం ఇదే రహదారిపై దొంగలు ధాన్యం వ్యాపారి వద్ద నుండి సుమారు 25 వేల రూపాయలు దోచుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు.

**-పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్ల చోరీ**

గొల్లప్రోలు పట్టణ పరిధిలో గడచిన కొంతకాలంగా పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్ళు మాయం కావడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణ పరిధిలో వారంలో ఒకటి,రెండు మోటార్ సైకిల్ చోరీ ఘటన చోటు చేసుకుంటున్నాయని పలువురు తెలిపారు.తమ మోటార్ సైకిళ్లు చోరీకి గురయ్యాయని పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణం స్పందించి గొల్లప్రోలు పట్టణ పరిధిలో జరుగుతున్న అవాంఛనీయ ఘటనలతో పాటు జగన్ కాలనీ రహదారిపై

జరుగుతున్న దోపిడీలకు అడ్డుకట్ట వేయాలని ప్రజల కోరుతున్నారు

# జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

## - కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 21 (ప్రభాతవార్త):**



సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు , ఫలితాల నేపధ్యంలో అల్లర్లకు పాల్పడు వారిపై , పాత నేరస్తుల పై రాజకీయ ప్రేరేపిత హింసాత్మాక ఘటనలకు తావులేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మీడియాకు తెలిపారు.ఎన్నికలు ముగిసిన అనంతరం రాష్ట్రంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలు జరగాకుండా గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, మధ్యం, మందు గుండు సామగ్రి అక్రమ నిల్వలపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీసి శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగందన్నారు ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఓట్ల లెక్కింపు రోజు మరియు ఫలితాల అనంతరం ఎటువంటి అసాంఘిక కార్యక్రామాల లో పాల్గొనడం చేయరాదని, ఎన్నికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన,ఇతర సమస్యలు సృష్టించిన , ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మీడియాకు తెలిపారు.



# ఆరోగ్యశ్రీ నిలుపుదలపై ఈసీ స్పందించాలి

## -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి మే 21 (ప్రభాతవార్త):**



రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలుపుదల ప్రకటనపై ఎలక్షన్ కమిషన్ తక్షణం స్పందించాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు.మంగళవారం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెహ్రూ మాట్లాడారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం తెలపడం బాధాకరమన్నారు. దాదాపు 1500 కోట్లు బకాయిలు ఉండిపోవడంతో వారు సేవలు నిలుపుదల చేస్తామంటున్నారని. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఎంతో ముఖ్యమని దాన్ని కొనసాగించడం ఎంతో అవసరమన్నారు. ఎన్నికల ఫలితాలకు ఇంకా పది రోజులు పైగా సమయం ఉండడంతో ఇటువంటి తరుణంలో నెట్వర్క్ ఆస్పత్రులు మానవతా దృక్పథంతో ఆలోచించి సేవలు కొనసాగించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు వాయిదాల్లో పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని నెహ్రూ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, కందుల బాబ్జి, సూతి శ్రీను, మంచి కంటి శ్రీను, పాలిశెట్టి సతీష్, తదితరులు ఉన్నారు.

# జూన్ 5 వరకు ఉచిత సమ్మర్ క్లాసులు.

**మామిడికుదురు.మే21 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం మామిడికుదురు మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక డా.బిఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నందు ఈనెల 20 న.ప్రారంభమైన ఉచిత సమ్మర్ తరగతులు జూన్ 5వ.తేదీ వరకు జరుగుతాయని మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శిలు బి.హెచ్. మనోహర్ రాజు,కె.కళ్యాణ్ బాబు లు తెలిపారు.వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది విద్యార్థులు గణితం, సైన్సు,ఇంగ్లీషు నందు సరైన బేసిక్స్ లేని కారణంగా చదువులో వెనక బడుతున్నారని అటువంటి విద్యార్థులు ఈ సమ్మర్ తరగతులకు హాజరై వారి నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు.3వ.తరగతి నుండి10వ.తరగతి వరకు చదివే విద్యార్థినీ,విద్యార్థులు అందరూ ఉచిత సమ్మర్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి ఎన్. శ్రీనివాసరావు సంఘం నాయకులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీకీ నివాళులు

**యానం మే 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఫెర్రీ రోడ్ లో ఉన్న కాంస్య విగ్రహానికి, రాజీవ్ పార్క్ లో ఉన్న నిలువెత్తు కాంస్య విగ్రహానికి పరిపాలనాధికారి మునిస్వామి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యానం ఎస్పీ రాజశేఖర్న్, ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కే రామకృష్ణ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, ఎస్సై మురుగనాథం ,పిఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బాణసంచా కలిగి ఉండడం నేరం.

**సీతానగరం మే 21 ప్రభాతవార్త.**

రాబోయే ఎన్నికల ఫలితాల సందర్భంగా బాణసంచా కాల్చడం కలిగి ఉండడం అమ్మడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ టి రామకృష్ణ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచ కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు రామచంద్రాపురం గ్రామంలో పజ్జురి వెంకట సూర్య ప్రకాశరావు ఇంట్లో దాడులు చేసి 175 జువ్వలు, 15 కట్టల బాంబులు స్వాధీనం చేసుకున్నామని, సీతానగరం నాలుగు బొమ్మలు సెంటర్లో మాచేపల్లి సత్యనారాయణ అక్రమంగా నిల్వ ఉంచిన 25 కట్టల బాంబులు, నాలుగు కేజీల సిసింద్రీ మందు, కేజీ సూరే కారం స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచిన కేసు నమోదు చేశామని ఈ విధంగా అక్కమ్మ నిల్వలకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. దాడులలో ఏఎస్సై సమర్పణ రావు పాల్గొన్నారు.



# నేడు ఇటికాలమ్మ అమ్మవారి జాతర..

**అంబాజీపేట, మే 21, ప్రభాతవార్త..**

మండలంలోని మాచవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఇటికాలమ్మ అమ్మవారి జాతరను బుధవారంరాత్రి ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతరలోసాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుమైపాల నాగబాబు, బండారు కొండలు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణం వద్దతీర్థం నిర్వహిస్తారన్నారు.

# ఇరాన్ అధ్యక్షులు ఇబ్రహీం రైసీ కి ఘన నివాళి

**మామిడికుదురు.మే21 ప్రభాతవార్త.**

ఇరాన్ తూర్పు అజర్ బైజాన్ ప్రాంతంలో హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఇరాన్ అధ్యక్షులు ఆయతుల్లా ఇబ్రహీం రైసీ కి నగరం, మామిడికుదురు గ్రామాలకు ముస్లింలు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు.ఇబ్రహీం రైసీ మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రైసీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆంధ్రప్రదేశ్ ఓలమా బోర్డు అధ్యక్షులు మౌలానా సయ్యద్ అబ్బాస్ బాఖరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆబెద్ అలి,మీర్జా ఖాదిమ్ హుస్సేన్, మెహిది అబ్బాస్ మాజింద్రాని, సయ్యద్ రూహి, అన్వర్ కాజింరజా, ఆగామొహమ్మద్ అలీ బేగ్, అలి అక్తర్, అర్షద్ హుస్సేన్, సయ్యద్ బాఖర్,మొహమ్మద్ అలిబేగ్, సయ్యద్ బాఖర్ అలి, ఖమ్రే అబ్బాస్, షబ్బీర్ హుస్సేన్, బాదెషా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ వర్ధంతి

**అమలాపురం, మే 21,ప్రభాతవార్త**

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అమలాపురంలో నల్ల వంతెన వద్ద ఉన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాషిణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి అందరి మన్ననలు పొందారని, దేశంలో టెలియకమ్యూనికేషన్ అభివృద్ధి చేశారని రాజీవ్ సేవలను కొనియాడారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు తీసుకువచ్చారని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మొదట తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, సీనియర్ నాయకులు ఆర్లపెల్లి ముత్యం, కరోజు శ్రీను, సుబ్బారావు, అయితబత్తుల కుమార్ సింగ్, కోలా రమణ తదితరులు పాల్గొన్నారు.



# వరి విత్తనాలను ఆర్బికేలలో సిద్ధం చేసుకోవాలి..

## ఏడిఏ రామ మోహన్ రావు..

**అంబాజీపేట,మే 21, ప్రభాతవార్త..**

ఖరీఫ్ వరి పంటకు సంబంధించి రైతులకు అవసరమైన వరి విత్తనాలను ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో సిద్ధం చేసుకోవాలని పి.గన్నవరంఏడీఏ ఎస్ జే వి.రామమోహనరావు సూచించారు.అంబాజీపేట మండల ప్రజా పరిషత్కార్యాలయ సమావేశపు హాలులో అంబాజీపేట, పి.గన్నవరం,మామిడికుదురు మండలాలకు చెందినవీఏఏ, వీహెచ్ఎలకు ఖరీఫ్ 2024 పై ముందస్తు అవగాహన సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగాఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్ పంటలో స్వర్ణ, ఎంటీయు 1064, 1918 వరి రకాలకుకిలోకు రూ.5 లు వంతున ప్రభుత్వం రాయితీని ఇస్తుందన్నారు. ఈ విషయాన్నిరైతులకు వివరించి వారికి అవసరమైన వరి విత్తనాలను ఆర్బీకేల వద్ద సిద్ధంగాఉంచాలన్నారు. వరి విత్తనాలతో పాటు ఎరువులు స్టాక్ సిద్ధం చేసుకోవాలన్నారు. వరి విత్తనాల అందుబాటు విషయంలో ఎవరూ అలసత్వం వహించవద్దన్నారు.అనంతరం పంట కోత ప్రయోగాలకు సంబంధించి కిట్లను వీఏఏ,వీహెచ్ఎలకు అందజేశారు.ఈసమావేశంలో మండల వ్యవసాయాధికారులు సీహెచ్.డి.విజయకుమార్, ఎ. కళ్యాణ్ సూర్యకుమార్,బి.మృదుల, ఏఈఓ డి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




# బాలిక అదృశ్యంపై ఎస్పీ రాజశేఖరన్ క్షేత్రస్థాయి విచారణ...

**యానం మే 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానంలో గత ఏడాది డిశెంబర్ లో అదృశ్యమైన బాలికకు సంబంధించి ఆచూకీ లభ్యం కాకపోవడంతో మంగళవారం ఎస్పీ రాజశేఖరన్ తదితరుల ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు బాలిక నివాసం ఉంటున్న యుకెవి నగర్కి ఎస్పీ రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్సై మురుగానందం, శేరు నూకరాజు పోలీసు సిబ్బంది వెళ్లి వివరాలను సేకరించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వివరాలను నమోదుచేసుకున్నారు. అదేవిధంగా చుట్టుపక్కల వారిని, గ్రామపరిసరాలకు చెందిన వారిని సైతం విచారించారు. బాలికకు సంబంధించి మరింత లోతైన విచారణ నిర్వహించనున్నారు.



# పోలీస్ తనిఖీల్లో 15 వాహనాలు సీజ్..

**అయినవిల్లి, మే21, ప్రభాతవార్త :**

అయినవిల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన చింతనలంకలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ కె. వెంకటరమణ ఆధ్వర్యంలో పి. గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్, అయినవిల్లి ఎస్ ఐ రాజేష్ కుమార్, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసులు మరియు కేంద్ర బలగాలు సంయుక్తంగా పోలీసులు ఈ కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. స్థానిక మండలంలోని చింతనలంక లో నిర్వహించిన తనిఖీల లో రికార్డులు సక్రమంగా లేని 15 మోటార్ సైకిళ్లు, 180 లిక్కర్ బాటిల్స్ సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.



# డీఈఈ రాజ్ కుమార్‌కు మంత్రి విశ్వరూప్ పరామర్శ.

**అమలాపురం రూరల్ ప్రభాతవార్త మే 21**

పితృవియోగంతో బాధపడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీఎస్ రాజ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల రాజ్‌కుమార్ తండ్రి పల్లి మేషక్ అనారోగ్యంతో మృతి చెందారు. స్వంత ప్రాంతం కాకినాడ రూరల్ మండలం కోవ్వాడ లో ఉన్న డీఈఈ రాజ్ కుమార్, సోదరులు, కుటుంబ సభ్యులను మంత్రి విశ్వరూప్ పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తొలుత మేషక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పందిరి శ్రీహరిరామ్ గోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ బడుగు మేరి కుమారి,మండల వెస్సార్ సీపీ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి తదితరులు పరామర్శించారు.



# అశ్వ వాహనం పై భావనారాయణ స్వామి


## - గ్రామంలో తిరువీధి ఉత్సవం లో పోటెత్తిన భక్తులు

**కాకినాడ రూరల్,మే21(ప్రభాతవార్త):**



సర్పపురి వాసుడు శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో సదస్య మహోత్సవం, గ్రామంలో అశ్వ వాహనంపై స్వామివారి తిరువీధి ఉత్సవం లో భక్తులు పోటెత్తారు . సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శోభారాణి నేతృత్వంలో అన్నమాచార్య సంకీర్తన, భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీదేవి, భూదేవి, భావనారాయణ స్వామి నూతన దంపతులను సింహాసనం మీద ఆసనం చేసి వేద పండితులచే మంత్రోచ్చారణ చేసి వేద అధ్యయనం చేసి భక్తులకు భక్తులకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులందరూ ఆలయానికి విచ్చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి






Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 21:** ఐటీ రంగ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ బాటలు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. నగరంలోని సోమాజిగూడలో రాజీవ్ గాంధీ



## విగ్రహానికి నివాళి అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు.

ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**గాంధీభవన్‌లో రాజీవ్‌గాంధీకి ఘనంగా నివాళులు**

రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యాక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షిప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాయకులు కోదండరెడ్డి కుమార్‌రావు నిరంజన్ కోత్వాలు పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారని అన్నారు. ఇందిరాగాంధీ దేశ సమగ్రత పరిరక్షణ కోసం పనిచేసి తుపాకిగుళ్ళకు బలైనదని అన్నారు. రాజీవ్,ఇందిరల చివరి రక్తపుబొట్టు దేశం కోసం ధారపోశారని ఆయన కొనియాడారు.

## హైదరాబాద్ జిల్లా డిఇఒకు షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** విధులపట్ల నిర్లక్ష్యం వహించిన విద్యాశాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం, విద్యార్థుల స్కూల్ యూనిఫాంలు కుట్టడం పనుల పురోగతి సరిగ్గా లేనందున ,విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు హైదరాబాద్ జిల్లా డిఇఒ కె.రోహిణి, ఇన్‌చార్జి డిఈవో అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్, బహదూర్‌పురా డిప్యూటీ డిఈవోలకు షోకాజ్ నోటీసులు జారీచేయడం జరిగిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యత

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** దేశంలో మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలంటే వారికి రాజకీయాల్లో సమాన అవకాశాలు రావాలని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెంటనే చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ అమలుకు చట్టాలు చేస్తుందని డిప్యూటి ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురలు మొగిలి సునీతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంకు డిప్యూటి ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌సభ



ఎన్నికలలో మహిళలు వేసవి ఎండను కూడా లెక్కచేయకుండా పనిచేశారని ఆయన అన్నారు. మహిళలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు ఓటర్లను ఆకర్షించి వారిని పోలింగ్‌కేంద్రాలవైపు తీసుకెళ్ళారని అందుకే వారి కారణంగా తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుచేసుకోగలిగామని రేపు కేంద్రంలో కూడా రాహుల్ ప్రధాని అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఎన్నికలల్లో కష్టపడి పనిచేసి ప్రతి మహిళకు నామినేటెడ్ పోస్టు వచ్చేలా చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. రైతులకు అందిస్తున్న పథకాలు మహాళారైతుకు ప్రత్యేకంగా ఇవ్వాలని ఈ సందర్భంగా టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలిసునీతారావు అన్నారు. ఈ సమావేశంలో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ, శ్రీకాంత్‌గౌడ్‌ఖ, సికింద్రా బాద్ అద్యక్షురాలు పుస్తకాల కవిత, మేడ్చల్ అద్యక్షురాలు లక్ష్మీ, సదాలక్ష్మీ, సుభాషిణి, రమాదేవి, స్టేట్ ఆఫీస్‌బేరర్‌లుతదితరలు పాల్గొన్నారు.

## రేపు ఎడ్‌సెట్-2024 పరీక్ష

### 33,879 మంది దరఖాస్తు.. 79 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బిఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024 పరీక్షను రేపు(గురువారం) నిర్వహించనున్నారు. ఎడ్ సెట్ పరీక్షను తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించనున్నారు. పరీక్షకి రెండు రాష్ట్రాల నుంచి 33,879 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కోసం 79 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎడ్ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీలో విజయవాడ, కర్నూల్ నగరాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను ఉదయం 10 గంటల నుంచి 12 గంటలవరకు నిర్వహిస్తారు. మొదటి సెషన్‌కి 16,929 మంది పరీక్షకి హాజరుకానున్నారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తారు. రెండో సెషన్‌కి 16,950 మందిని కేటాయించారు. అభ్య ర్థులను హాల్ టికెట్లను ఇప్పటికే ఎడ్‌సెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు ప్రకటించారు.

## రెండోరోజు టెట్ పరీక్షకు 79.62 శాతం హాజరు

### ఉదయం 61, మధ్యాహ్నం 67 కేంద్రాల్లో పరీక్షలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండో రోజైన మంగళవారం జరిగిన పేపర్-2 పరీక్షకి 79.62 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. జూన్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. రెండో రోజు పరీక్షలకు 79.62 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు సెషన్‌లలో పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష లను నిర్వహించారు. ఉదయం సెషన్‌కి 61 కేంద్రాల్లో 13,904 మందిని కేటాయించగా వారిలో 10,674 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 76.77 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కి 67 కేంద్రాల్లో.. 15,488 మందిని కేటాయించగా.. వారిలో 12,730 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 82.19శాతం మంది హాజరయ్యారు. ఓవరాల్‌గా రెండో రోజు 29,392 మందికి గా వారిలో 23,404 మంది హాజరు కాగా.. మరో 5988 మంది హాజరు కాలేదు. మొత్తంగా రెండోరోజు 79.62 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

## డిజిపి ఫొటోతో సైబర్ మోసానికి యత్నం

**వ్యాపారవేత్త కూతురికి బెదరింపులు**

**డ్రగ్స్ కేసు పేరుతో డబ్బు డిమాండ్**

**నిందితుడు వాడినది**

**పాకిస్థానీ ఫోన్ నెంబర్‌గా గుర్తింపు**

కేసులో తన పేరెలా వచ్చిందో తెలియదని వాపోయింది. ఐతే ఈ కేసు నుంచి ఆమెను తప్పించేందుకు నిందితుడు రూ.50వేలు డిమాండ్ చేశాడు. ఉన్నతాధికారి ఫోన్‌లో డైరెక్ట్‌గా లంచమడుగుతుండడంతో అనుమానం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** వివిధ రకాలుగా సైబర్ మోసాలు చేసే అగంతకులు ఏకంగా తెలంగాణ డీజీపీ ఫొటోను వాడి దోపిడీకి పాల్పడిన వైనం తాజాగా చోటు చేసుకుంది. ఐతే ఈసారి పాకిస్తాన్ నుంచి ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే, తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్



రవిగుప్తా ఫొటోని వాట్సాప్ ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టిన అగంతకులు నగరానికి చెందిన ఒక వ్యాపారవేత్త కూతురిని మోసం చేసే ప్రయత్నం చేశారు. వాట్సాప్ కాల్ ద్వారా ఆమెను సంప్రదించిన సైబర్ నేరగాడు బెదిరింపులకు దిగాడు.

తాము నమోదు చేసిన డ్రగ్స్ కేసులో ఆమె పేరు కూడా ఉందని, అరెస్ట్ చేయడానికి వస్తున్నట్లు నమ్మించాడు. దాంతో ఆందోళనకు గురైన ఆమె తాను ఎటువంటి నేరం చేయలేదని, డ్రగ్స్ వచ్చిన ఆమె, తనకి వచ్చిన ఫోన్ నెంబర్‌ను పరీక్షించగా +92 కోడ్‌తో మొదలయి కనిపించింది. భారతదేశపు సెల్‌నెంబర్ +91తో మొదలవుతుందని తెలిసిన ఆమెకి, ఆ ఫోన్‌కాల్ మోసపూరితమైనదిగా తెలియడంతో సైబర్ నేరగాళ్ళది విఫల యత్నంగా మారింది. వెంటనే ఆమె తండ్రి అయిన సదరు వ్యాపారవేత్తతో కలిసి పోలీసులను ఆశ్రయించింది. అది పాకిస్థానీ నెంబర్‌గా గుర్తించిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మద్యం కొత్త పాలసీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు




మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

### కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు

### ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టీకరణ

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణలో మద్యం కొత్త పాలసీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొత్త బ్రాండ్ల కోసం ఇప్పటి వరకు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదనీ, ప్రభుత్వ పాలసీలు ఏవైనా ఉంటే అవన్నీ కేబినెట్ భేటీలో నిర్ణయం జరుగుతాయని పేర్కొన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో ఉన్న విధంగా కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వనున్న ఓ పత్రికలో వచ్చిన వార్తలను ఖండించారు. తెలంగాణలోని 19 మద్యం డిపోలలో అన్ని రకాల బ్రాండ్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం మద్యం తయారీ కంపెనీలకు బకాయిలు చెల్లించలేదనీ, తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఒక్కొక్కటిగా బకాయిలు చెల్లింపులు చేస్తున్నామన్నారు. మద్యం అమ్మకాలు తగ్గితే మీకు వచ్చిన నష్టం ఏమిటో చెప్పండి...మద్యం అమ్మకాలు తగ్గడం వల్ల ప్రజలకు ఏమైనా నష్టం ఉందా అని ప్రశ్నించారు. గతంలో ఆబ్కారీ శాఖలో పైరవీలు చేస్తేనే బదిలీలు, ప్రమోషన్‌లు ఉండేవనీ, కానీ తమ ప్రభుత్వంలో పైరవీలకు స్థానం ఉండదని స్పష్టం చేశారు.

జూపల్లి మంత్రిగా ఉన్న శాఖలు అవకతవకలు, అవినీతి ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాయిస్తున్న ఓ రాజకీయ పార్టీ మనుగడ కష్టంగా ఉందనీ, అందుకే కావాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఎక్సైజ్ శాఖ ప్రక్షాళన చేస్తామనీ, లిక్కర్ సరఫరాలో బ్లాక్ మార్కెటింగ్‌ను పటిష్టంగా నివారిస్తున్నామని చెప్పారు. టానిక్‌లకు గత ప్రభుత్వం ఇచ్చిన పన్ను మినహాయింపులను రద్దు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత ప్రభుత్వం చేసిన బకాయిల కారణంగానే బీర్ల షార్టేజ్ వచ్చిందనీ, ప్రొహిబిషన్, ఆబ్కారీ శాఖలో ఏళ్ల తరబడి పని చేస్తున్న వారిని స్థాన చలనం చేస్తామని తెలిపారు. తాగుడు పెంచాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయా ? రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గితే ఆ పార్టీకి ఏమైనా నష్టం ఉందా అని ప్రశ్నించారు. ఆబ్కారీ, ప్రొహిబిషన్ శాఖపై తప్పుడు వార్తలు రాసిన పత్రికపై రూ.100 కోట్ల డిఫమేషన్ కేసు వేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి వెల్లడించారు.

# అతిపెద్ద కుంభకోణాల్లో 'యు టాక్స్' స్కాం ఒకటి

**తాజాగా రూ.500 కోట్లు చేతులు మారాయి**

**సిఎం రేసులో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**రూ.100 కోట్లు ఢిల్లీకి పంపారు**

**ధాన్యం కుంభకోణంలో రూ.950 కోట్ల స్కాం**

**బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపణ**



మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా యూ టాక్స్ వసూలు చేస్తున్నారని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.500కోట్ల రూపాయలు చేతులు మారాయని అన్నారు. అందులో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.100కోట్ల రూపాయలను ఢిల్లీకి పంపించారని ఆరోపించారు. సిఎం పదవి రేసులో ఉన్నానని చెప్పటానికే ఆయన హైకమాండ్‌కు డబ్బులు పంపుతున్నారన్నారు. ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ నుంచి డబ్బులు వెళ్తున్నాయని తెలిపారు. తోటి మిత్రులు డబ్బులు ఇచ్చి ముందుకు వెళ్తుండడంతో భయపడి ఉత్తమ్ ఇలా చేస్తున్నారన్నది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. దీనికి మంత్రి బాధ్యత వహిస్తారా అంటూ ప్రశ్నించారు. అధికారులు బాధ్యత వహిస్తారా? అన్నారు. నేను ఇప్పటి వరకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ఆరోపణలు చేయలేదని, కానీ రాష్ట్రంలో జరుగుతున్న మరో కుంభకోణాన్ని వెల్లడిస్తున్నానని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ప్రతి బస్తాకు 2 నుంచి 4కిలోలు అదనంగా తూకం చేస్తున్నారని, వాటికి రశీదు ఇవ్వడం లేదన్నారు. ఇలా ఒక్కో క్వింటాలుకు 10 నుంచి 12 కిలోలు కొల్లగొడుతున్నట్లు పేర్కొన్నారు. సిఎం దృష్టి, కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లిన స్పందించలేదన్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్‌కి వ్యవసాయం గురించి తెలియదనుకుంటా అన్నారు. రైతులకు డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్న రైస్ మిల్లర్లకు సంబంధించి డేటా ఉందా? డిఫాల్టర్ల వివరాలు ఉన్నాయా? లేవా? దీనిపై ముఖ్యమంత్రి అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మేము ఈ తప్పులను నిరూపిస్తామని, ఇది సామాన్యుల రక్తాన్ని తాగే కుంభకోణం, స్టాక్ రైస్ మిల్లర్ల వద్ద ఉంటే ప్రభుత్వం ఎందుకు వడ్డీ కట్టాలని ప్రశ్నించారు. ప్రభుత్వం వడ్డీ కడుతున్నది నిజం కాదా అన్నారు.

కొత్తగా యూ టాక్స్ పేరుతో అధికారులకు ఎంత ఇస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎంత ఇస్తున్నారు. ఆ డబ్బులో నుంచి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.500కోట్లు కెసి వేణు గోపాల్‌కు ఇచ్చింది వాస్తవం కాదా అన్నారు. రైస్ మిల్లర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుమ్మక్కు అయ్యారన్నారు. ఇది మొత్తం రూ.950కోట్ల రూపాయల పెద్ద స్కాం అన్నారు. రాష్ట్రంలో శాఖల వారీగా ఎవరికి వారుగా టోల్ గేట్లు ఏర్పాటు చేశారన్నారు. ఇది కేవలం సివిల్ సప్లై టోల్‌గేట్ మాత్రమేనని, త్వరలో ఇతర శాఖ టోల్‌గేట్లు బయటపెడతామన్నారు. పిడిఎస్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి అమ్ముతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని మాత్రమే బోనస్ ఇస్తామని అంటోంది. ఇది కేవలం నల్గొండ జిల్లాలోనే ఉంటుందన్నారు. తెలంగాణ మొత్తం దొడ్డు బియ్యం పడిస్తున్నారన్నారు.

**మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు అసత్యాలు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

శాసనలోని బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వం "రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేసి నిత్యం వార్తల్లో ఉండాలని కుట్రలు చేస్తున్నాడని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వర్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకొని 'యు'ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, సిఎం రేసులో ఉన్నానని తెలుపుకోవడానికి వందకోట్లు ఢిల్లీకి పంపారని అనేక ఆరోపణలు చేయడంతో పొరుగురాష్ట్రంకు దైవ దర్శనంకు వెళ్ళిన మంత్రి హైదరాబాద్‌కు చేరుకు న్నాక మహేశ్వర్‌రెడ్డి రాజకీయ ఆరోపణలకు తగిన సమాధానం ఇస్తానని హెచ్చరిస్తూ ప్రకటన జారీచేశారు.

## ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వండి

### వికాస్‌రాజ్‌కు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వినతి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మే 27 జరుగుతున్న నేపథ్యంలో ఆ రోజు ఓటుహక్కు కలిగిన గ్రాడ్యుయేట్లకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటిం చాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు. ఈ మేరకు మంగళవారం బిఆర్కే భవన్‌లో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌ను ఆయన కలిసి ఓ వినతి పత్రం అందేశారు. గ్రాడ్యుయేట్స్ ప్రభుత్వ, ప్రేవేట్ రంగాల్లో పనిచేస్తూ ఆయా జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలో ఉంటారని వారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. పోలింగ్ రోజున ఓటు వేయడానికి వీలుగా ఓటు హక్కు కలిగిన వారికి వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆయన కోరారు. గ్రాడ్యుయేట్ ఓటింగ్ శాతం ఎక్కువగా జరుగాలంటే వేతనంతోకూడిన సెలవు ఇవ్వాలని ఆయన కోరారు.

## రిజర్వేషన్లు పెంచాకే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

### బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి, బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు 20 శాతం నుంచి 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు కులాల వారీగా గణన జరుపుతున్నామని జనాభా ప్రాతిపాధికను రిజర్వేషన్లు పెంచుతామని విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాలల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన విధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కూడా రాహుల్ గాంధీ మాట మీద ఉండేవిధంగా చూడాలన్నారు. విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లపై క్రిమిలేయర్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ దేశంలో ప్రతి రాష్ట్రంలో పర్యటించిన సందర్భంగా బీసీలకు జనాభా ప్రతిపాధికన రిజర్వేషన్లు పెంచుతామని,కుల గణన జరుపుతామని అన్ని రంగాల్లో తగు రిజర్వేషన్లు కల్పించేలా చూస్తామని చెప్పడం జరిగిందని ఆయన చెప్పిన విధంగానే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కులగణన చేసి బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

**రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు**

**మంత్రి సీతక్కకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి**

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కులగణన చేసి ,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాకనే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుందని బిసి రిజర్వేషన్లు పెంచకుండా వాటిని నిర్వహించొద్దన్నారు. ఒకవైపు కులగణన చేస్తామని చెప్పి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభల్లో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచి బడ్జెట్ కేటాయిస్తామని బిసి ఎజెండా ఎత్తుకుని బిసిల అభిమానం చూరగొంటుంటే ఇక్కడ బిసిలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిసిలకు 45శాతం ప్రాతినిథ్యం కల్పించారని జనరల్ స్థానాల్లో కూడా బిసిలకు జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపిపి, చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు ఇస్తుంటే ఇక్కడ రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం తగదన్నారు. కావున ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంత్రిని కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, బాలస్వామి, వెంకటేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పదవి శాశ్వతం కాదు, ప్రజా పనులే..

**ప్రజలకు ఇచ్చిన హామీలపై మాట మార్చుతున్న రేవంత్: మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్**



మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** రాజకీయాలలో అతి ముఖ్యమైనది నమ్మకం, అలాంటి నమ్మకాన్ని, నమ్మకద్రోహాన్ని ప్రజలు సహించరని సిఎం రేవంత్‌రెడ్డి సూచిస్తున్నట్లు మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నమ్మకం ద్రోహం చేయాలనుకేంటే మీ రాజకీయ భవిష్యత్తు అంధకారమవ్వక తప్పదని అన్నారు. ముఖ్యమంత్రి పదవి శాశ్వతం కాదు, ప్రజల కోసం కోసం చేసే పనులు శాశ్వతం కాదు అన్నారు. గెలిచాక, ప్రజలకు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి మాటలు మార్చుతున్నారు. మేనిఫెస్టోలో ప్రజలకు హామిలిచ్చి అమలు చేయకుండా, ప్రజలేం చేస్తారులే అనుకుంటే రాజకీయంగా కాలగర్భంలో కలవక తప్పదని హెచ్చరించారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పులు సుమారు రూ.7000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద, మద్యతరగతి విద్యార్థులు ఫీజులు కట్టలేక చాలా మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్న దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే సుమారు రూ.4000కోట్ల పాత కాంట్రాక్టుల బిల్లులు చెల్లించారన్నారు. రాష్ట్రంలో 15లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్నారు. కాంగ్రెస్ సర్కారు కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించేది, కేవలం హైకమాండ్‌కు ముడుపులు చెల్లించేందుకే అన్నారు. గతంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ కోసం రూ.2వేల కోట్లకు టోకెన్లు జారీ చేశారు, కానీ నిధులు విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకు పోయాయని, దాదాపు 70-80 శాతం మేర ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీని అమలు చేయలేని దుస్థితి ఎదురైందన్నారు. పేద ప్రజలకు వైద్యం సక్రమంగా అందాలంటే పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలన్నారు.

# 'మిరాయ్'తో మళ్లీ వెండితెరపైకి..

దిబ్లాక్ స్వార్డ్ రైసెస్ ఇన్ వరల్డ్ ఆఫ్ మిరాయ్. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఎనిమిదేళ్ల విరామం తర్వాత వెండితెరపై మ్యాసీవ్‌గా కమ్ బ్యాక్ ఇస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మిరాయ్'లో తన లేటెస్ట్ అవతార్‌తో సూపర్ హీరో యూనివర్స్‌ని 'ది బ్లాక్ స్వార్డ్'గా రిడిఫైన్ చేశారు. తేజ సజ్జాది సూపర్ యోధగా నటిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.
మనోజ్ మంచు పుట్టిన రోజు సందర్భంగా గ్రాండ్ రివీల్‌లో, మేకర్స్ మంచు మనోజ్ దిబ్లాక్ స్వోర్డ్‌గా ఫస్ట్ లుక్ గ్లింప్‌ను లాంచ్ చేశారు. ఈ



గ్లింప్స్‌లో మంచుమనోజ్‌ను మునుపెన్నడూ చూడని ఇంటెన్స్, పవర్‌ఫుల్ అవతార్ కనిపించారు. ఒక్స్టెంజ్‌వెపన్‌తో ఊచకోత కోయడం నెక్స్ట్ లెవెల్‌లో వుంది. తన కమాండింగ్ ప్రజెన్స్, అతి పాత్ర బలం, బ్లాక్ స్వోర్డ్‌గా కథనంలో ప్రాముఖ్యతను హైలెట్ చేస్తుంది. పోనీలైట్,స్టైలిష్ గడ్డంతో పొడవాటి జుట్టుతో, మనోజ్ పరిచయ సన్నివేశంలో లాంగ్ కోట్‌లో డెడ్లీగా, అదే సమయంలో అల్ట్రా-ఫ్యాషన్‌గా కనిపించారు. ఆ తర్వాత టీ-షర్ట్‌తో బ్లేజర్‌లో మరొక యాక్షన్- ఫ్యాక్డ్ స్వీక్వెన్స్ వచ్చింది. ఈ పాత్ర చిత్రానికి కొత్త కోణాన్ని జోడించింది.
'ఇంతటి పవర్‌ఫుల్, ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్‌తో మళ్లీ ఇండస్ట్రీకి రావడం ఛాలెంజింగ్‌గానూ, ఎగ్జైటింగ్‌గానూ ఉంది. అని రాకింగ్ స్టార్ మనోజ్ మంచు అన్నారు. స్వోర్ట్ అనేది ప్రతి హీరోకి ఉండాల్సి బలాన్ని ప్రతిధ్వనించే పాత్ర. నా కమ్ బ్యాక్ కోసం ఓపికతో ఎదురు చూస్తున్న నా అభిమానులతో ఈ ప్రయాణాన్ని పంచుకోవడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను' అన్నారు. మిరాయ్ విజువల్ అద్భుతమైన, నెరటివ్-రిచ్ వరల్డ్ నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ చిత్రం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకర్షించే హీరోయిన్స్, ఆధునిక కథా కథనాలను మిళితం చేస్తుందని హామీఇచ్చింది. ఇది అశోకుని 9 పుస్తకాల రహస్యాలను అన్వేషిస్తుంది. చరిత్ర, పురాణాల తో కూడిన ఒక ఎపి కథగా వుండబోతుంది. ది బ్లాక్ స్వో లాంచ్ ఈవెంట్‌లో రాకింగ్ స్టార్ మనోజ్ మంచు మాట్లాడుతూ, నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న అభిమానులకు ధన్యవాదాలు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ వెండితెరపైకి వస్తున్నాను. కానీ సినిమా అనేదే ప్రధానం. సినిమా అనేదే అమ్మ. మీరంతా ఇంత ప్రేమ చూపిస్తున్నారంటే అది సినిమా వల్లే. ఎప్పుడూ ఏదైనా కొత్త డిఫరెంట్ గా చేయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నా రు. ఓపికగా ఎదురు చూశాను. ఇలాంటి సమ యంలో దర్శకుడు కార్తీక్ నా జీవితంలోకి వచ్చా రు. ముందుగా తేజ సజ్జాకి థాంక్స్ చెప్పాలి. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ, సినిమా గురించి తెలుసుకుంటున్న రోజుల్లో ఎక్కువగా మనోజ్ అన్న సినిమాలే చూశాను. హ్యాపీ బర్త్‌డే మనోజ్ అన్న. వెల్‌కమ్ బ్యాక్ టు సినిమా' అన్నారు. డైలాగ్స్ అందిస్తున్న మణిబాబు కరణంతో కలసి కార్తీక్ ఘట్టమనేని స్క్రీన్‌ప్లే రాశారు. గౌరహర సంగీత దర్శకుడు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల కాగా, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల. కృతి ప్రసాద్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ కాగా, సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మిరాయ్ తెలుగు, హిందీ, తమిళం,కన్నడ, మలయాళం భాషలలో ఏప్రిల్ 18వ వేసవిలో 2డి, 3డి వెర్షన్లలో విడుదల కానుంది.
సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్:పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, సహనిర్మాత, వివేక్ కూచిభొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి, సంగీతం: గౌర హర,ఆర్ట్ డైరెక్టర్: శ్రీ నాగేంద్ర తంగాల, రైటర్:మణిబాబు కరణం, పీఆర్వో:వంశీ శేఖర్.

## థియేటర్లలకు రాబోతున్న మూవీ 'ఓసి'



కౌండిన్య ప్రొడక్షన్స్, బీవీస్ నిర్మాతగా, విష్ణు బంపెల్లి దర్శకత్వంలో హరీష్ బంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం యూత్ ఫుల్ కథే శరవేగంగా నిర్మాణాంతరపు పనులను పూర్తి చేసుకుంటున్న జూన్ 7న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ అధికారికంగా ఇప్పటికే విడుదలైన ఓసి టీజర్ విశేష ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిత్ర పరిశ్రమలో స్టార్ల కొడుకులే హీరోలవుతారు. అనే డైలాగ్స్ ప్రేక్షకులను ఆలోచింపజేసేలా కుర్రాళ్ల సినిమాలో రాణించారా లేదా అనేది తెలియాలంటే జూన్ 7 వరకు వేచి చూడాల్సిందే. మంచి నిర్మాణ విలువలతో, భారీ బడ్జెట్ ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ఓసీ చిత్రాన్ని తెరకెక్కించినట్టు మేకర్స్ తెలిపారు. అన్ని వరాల ప్రేక్షకులను ఆకట్టుకుని (ఓసి) కట్టి పడేస్తుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉన్నారు. ఈ చిత్రానికి లక్ష్మీ కిరణ్ కథ, సాయిరాం తుమ్మలపల్లి సినిమాటోగ్రఫీ.

## రష్మికా మందన్న న్యూ లుక్



# జూన్ 14న 'హరోం హర' విడుదల

సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. ఆకట్టుకునే పాటలు, ఆసక్తి రేకెత్తించే టీజర్, ప్రోమోలకు అద్భుతమైన స్పందన విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా మేకర్స్ కొత్త విడుదల తేదీని అనౌన్స్ చేశారు.ముందుగా మే 31న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా జూన్ 14కి షిఫ్ట్ చేశారు. చేతిలో తుపాకీ తో ఉన్న సుధీర్‌బాబు బ్రాండ్ న్యూపర్ ఫుల్ పోస్టర్ ద్వారా ఈ మూవీ విడుదల కానుంది. ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శక్వం వహిస్తున్నారు. మాళవిక శర్మ కథానాయికగా నటిస్తున్న చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా, అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటింగ్ రవితేజ గిరిజాల.



తారాగణం: సుధీర్ బాబు, మాళవిక శర్మ, సునీల్
సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం - జ్ఞాన సాగర్ ద్వారక, నిర్మాత-సుమంత్ జి. నాయుడు, సంగీతం- చైతన్ భరద్వాజ్, డీవోపి- అరవింద్ విశ్వనాథన్, ఎడిటర్-రవితేజ గిరిజాల, బ్యానర్- శ్రీ సుబ్రహ్మణేశ్వర సినిమాస్, పిఆర్వో-వంశీ శేఖర్.

# ఘనంగా 'డర్టీ ఫెలో' ప్రి రిలీజ్ ఫంక్షన్

ఘనంగా 'డర్టీ ఫెలో' ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న డర్టీఫెలో ఇండియన్ నేవీలో పని చేసిన సోల్జర్ శాంతి చంద్ర హీరోగా నటిస్తున్న సినిమా 'డర్టీఫెలో' చిత్రాన్ని గూడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జి.శాంతి బాబు నిర్మిస్తున్నారు. ఆడారి మూర్తి సాయి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. తాజాగా చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, హీరో సంపూర్ణేష్ బాబు గెస్ట్‌లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సంపూర్ణష్ బాబు మాట్లాడుతూ, శాంతి చంద్ర నాకు ఒక బ్రదర్ లాంటి వ్యక్తి. ఆయన మంచి వాడు అన్నారు. దర్శకుడు ఆడారి మూర్తి సాయి మాట్లాడుతూ, డర్టీఫెలో సినిమాకు పని చేసిన వాళ్లంతా ఒక కుటుంబంలా పనిచేశారు అన్నారు. దర్శకుడు వీరశంకర్ మాట్లాడుతూ, శాంతిచంద్ర గారు



ఎక్స్‌సర్వీస్‌మెన్. దేశానికి సేవలు అందించారు. శాంతి చంద్రతో పాటు ముగ్గురు హీరోయిన్స్ ఫర్‌ఫార్మెన్స్ బాగుంటుంది. ఆయన ఇచ్చిన మ్యూజిక్ ఆకట్టుకుంటుంది అని అన్నారు. డర్టీఫెలో సినిమా ఈ నెల 24న థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండి. ఇది ధమాకా, బ్లాస్ట్ లాంటి సక్సెస్ అందుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర చిత్ర బృందంతో పాటు డిస్ట్రిబ్యూటర్స్ విశ్వనాథ్ పాల్గొన్నారు. నటీనటులు: శాంతి చంద్ర, దీపికసింగ్ సిమ్రిత్, నికిష రంగ్‌వాలా హీరోహీరోయిన్లుగా నటించగా సత్యప్రకాష్, నాగినీడు, ఎఫ్‌ఎమ్ బాబాయి, కుమరన్, జయశ్రీ, సురేంద్ర తదితరులు సాంకేతిక నిపుణులు సమర్పణ: శ్రీమతి గూడూరు భద్రకాళీ బ్యానర్ రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత, జి.యస్.బాబు, స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: ఆడారి మూర్తి సాయి డి.ఒ.పి రామకృష్ణ, యస్.మ్యూజిక్: డాక్టర్. సతీష్ కుమార్, పి.ఎడిటర్: జేపీ ఫైట్స్: శంకర్ కొరియోగ్రఫీ: కపిల్ మరియు ఈశ్వర్, తదితరులు.

# శివకంఠంనేని 'బిగ్ బ్రదర్స్' బ్లాక్ బస్టర్ హిట్ కావాలి'

'అక్కడొకడుంటాడు, మధురపూడి గ్రామం అనే నేను, రాఘవ రెడ్డి' చిత్రాలతో రివార్డులు, అవార్డులు దండిగా పొందిన బహుముఖ ప్రతిభాశిలి శివ కంఠం నేని టైటిల్ పాత్రలో దర్శక సంచలనం గోసంగి సుబ్బారావు దర్శకత్వంలో రూపొందిన 'బిగ్‌బ్రదర్స్' ఈ నెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కానుంది. ఈ వేడుకలో హీరో శివకంఠంనేని, నిర్మాత ఆర్.వెంకటేశ్వర రావు, దర్శకులు గోసంగి సుబ్బారావు తెలుగు రీ-ఎంట్రీ ఇస్తూ తెరకెక్కించిన 'బిగ్ బ్రదర్స్'లో సక్సెస్ కళ పుష్కలంగా కనబడుతోందని, హీరో శివ కంఠంనేని ఈ చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలని మరళీమోహన్ పేర్కొన్నారు.'బిగ్ బ్రదర్' లాంటి చిన్న సినిమాల విజయమే చిత్ర పరిశ్రమ కు శ్రీరామ రక్ష అని దామోదర్ ప్రసాద్,అశోక్ కుమార్ అన్నారు. తను నటించే ప్రతి చిత్రంలో అవార్డ్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్‌తో నటుడిగా అద్భుతంగా రాణిస్తున్న శివకంఠంనేని 'బిగ్ బ్రదర్'తో మరింత



గుర్తింపు పొందాలని, 'బింబిసార' చిత్రానికి ఫైట్స్ డిజైన్ చేసిన రామకృష్ణ 'బిగ్ బ్రదర్'కి రూపకల్పన చేసిన పోరాటాలు ప్రత్యేక ఆకర్షణ అని ప్రభు పేర్కొన్నారు. 'ప్లానింగ్‌కి పెట్టింది పేరైన గోసంగి సుబ్బారావు తెలుగులో రీ ఎంట్రీ ఇస్తూ తెరకెక్కించిన 'బిగ్ బ్రదర్' లో టైటిల్ రోల్ ప్లే చేయడం గర్వంగా ఉందని హీరో శివ కంఠంనేని అన్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఇష్టపడేవారిని బిగ్‌బ్రదర్ చక్కగా అలరిస్తుందని, ఈ నెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో 'బిగ్ బ్రదర్'ను భారీ స్థాయిలో విడదల చేస్తున్నామని నిర్మాత ఆర్.వెంకటేశ్వర రావు, సమర్పకులు జి.రాంబాబు యాదవ్ తెలిపారు. ఈ చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల విశ్వకార్తికేయ,గుండు సుదర్శన్, రాజేంద్ర సంతోషం వ్యక్తం చేశారు. లైట్ హౌస్ సినీమ్యాజిక్ పతాకంపై జి.రాంబాబు యాదవ్ సమర్పణలో కె. శివశంకర్ రావు, ఆర్.వెంకటేశ్వరరావు 'బిగ్ బ్రదర్' చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. ఘనంగా శ్రీనివాస రావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో ఔట్ యాక్షన్ ఎంటైర్‌టైనర్‌గా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంలో శివ కంఠంనేని సరసన ప్రియా హెగ్డే నటించిగా, శ్రీ సూర్య, ప్రీతి శుక్లా ఇంకో జంటగా నటించారు! గౌతంరాజు, గుండు సుదర్శన్, రాజేందర్ ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్ఒ: ధీరజ్-అప్పాజీ, డాన్స్: రాజు పైడి, స్టంట్స్: రామకృష్ణ, ఎడిటింగ్: సంతోష్, కెమెరా: ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఘంటా శ్రీనివాస రావు, సమర్పణ: జి. రాంబాబు యాదవ్, నిర్మాతలు: కె.శివ శంకర రావు, ఆర్ వెంకటేశ్వర రావు.

# ఆర్‌వైజి బ్యానర్‌లో 'టుక్ టుక్' ఫస్ట్‌లుక్

చిత్రవాహిని, ఆర్‌వైజి బ్యానర్‌లు తమ తాజా చలనచిత్రం టైటిల్ 'టుక్ టుక్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని శ్రీరామ నవమి సందర్భంగా విడుదల చేశారు. విచిత్రమైన ఆటో ఈ పోస్టర్ చాలా ఆకర్షణీయంగా ఉంది. చూడడానికి ఏదో ఫాంటసీ చిత్రాన్ని తలపించేలా ఉంది. హీరోలు హర్ష రోషన్, కార్తికేయ, దేవ్, స్టీవెన్ మధులు ఓ ఆటో బొమ్మను ఎంతో ఆసక్తిగా చూస్తుండడం ప్రత్యేకంగా కనిపిస్తోంది. అసలు ఆ ఆటో ఏమిటి? ఈ ఆటోకు ఈ చిత్ర కథతో ఉన్న ప్రాధ్యాన్యం ఏమిటి? అనే ఆసక్తిని వీక్షకులకు కలిగిస్తోంది. రాబోయే రోజుల్లో మేకర్స్ ఇచ్చే అప్డేట్స్ వరకూ ఊపిరి బిగబట్టుకుని వెయిట్ చేయాల్సిందే. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ఉన్న కంటెంట్‌ను బట్టి ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో సెట్ చేయబడింది అని అర్ధమౌతుంది. అనేక ఫాంటసీ ఎలిమెంట్స్ కూడా ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. రాహుల్ రెడ్డి, లోక్ సాయి వరుణ్, శ్రీరాములు రెడ్డి నిర్మించిన 'టుక్ టుక్' క్రియేటివ్ తరహాలో ప్రేక్షకుల మన్ననలు పొందుతుంది. పోస్టర్‌లో హీరోనో, హీరోయిన్‌నో కాకుండా ఈ ఆటో పెట్టడం వెనుక ఉన్న కథాంశం ఏంటనేది కూడా ప్రేక్షకులకు క్యూరియాసిటీని పెంచుతుంది. దీనికి సంతు ఓంకార్ సంగీతం అందించారు. హార్థిక్ శ్రీ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. 'టుక్ టుక్' ఒక ఉత్తేజకరమైన సినిమాటిక్ రైడ్‌గా ఎక్స్‌పిరియన్స్ చేయడానికి ప్రేక్షకులు సిద్ధంగా ఉన్నట్లు ఈ పోస్టర్ రెస్పాన్స్ బట్టి అర్ధమవుతుంది.



తారాగణం: హర్ష రోషన్, కార్తికేయదేవ్, స్టీవెన్‌మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాట. సాంకేతికనిపుణులు: దర్శకుడు: సి.సుప్రీత్ కృష్ణ, సినిమాటోగ్రాఫర్: కార్తీక్ సాయికుమార్, సంగీతం: సంతు ఓంకార్, ఎడిటర్: సంతు ఓంకార్, ఎడిటర్: అశ్వత్ శివకుమార్, నిర్మాతలు: రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణ, పిఆర్ఓ: ఏలూరు శ్రీను, మాదురి మధు.

# 'మల్లె మొగ్గ' సినిమా సక్సెస్ మీట్

కన్నా నాగరాజు సమర్పణలో హెచ్.ఆర్.ప్రొడక్షన్స్ పతాకంపై రామ్‌తేజ్, వర్షిని, మౌనిక హీరోయిన్లుగా తోట వెంకట నాగేశ్వర రావు స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కినచిత్రం 'మల్లెమొగ్గ'. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించడంతో పాటు రామ్ తేజ్ ఈ సంస్థ నిర్మిస్తున్న కొత్త సినిమా 'తథాస్తు' పోస్టల్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చంద్రమహేశ్ మాట్లాడుతూ,'మల్లె మొగ్గ' విజయవంతం కావడం సంతోషంగాఉంది. 'మల్లె మొగ్గ' సినిమా ఆ విషయాన్ని మరోసారి ప్రూఫ్ చేసింది. ఈ సినిమా టీమ్‌కు నా కంగ్రాట్స్ చెబుతున్నా అన్నారు.
నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, 'మల్లె మొగ్గ' సినిమాకు ప్రేక్షకాదరణ దక్కుతుందని మూవీ టీమ్ చెబుతుందనటం హ్యాపీగా ఉంది. యేటా విడుదలయ్యే సినిమాల్లో 5శాతం సక్సెస్ అవుతున్నాయి. ఈ సంవత్సరం 230కి పైగా సినిమాలు రిలీజైతే ఆదరణ పొందినవి కేవలం 10 మాత్రమే. చిన్న సినిమాల బాగుంటే ఇండస్ట్రీ బాగుంటుంది. కంటెంట్ ఉండటం వల్లె 'మల్లె మొగ్గ' సినిమా సక్సెస్ అందుకుంది. ఈ సంస్థ మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నా అన్నారు.
నిర్మాత బాలాజీ నాగలింగం మాట్లాడుతూ, దామోదర ప్రసాద్ తండ్రి గారు సినిమాలు చేస్తున్నప్పుడు వారి సంస్థలో పనిచేశాను. సినిమా ఇండస్ట్రీ మీద ఫ్యాషన్‌తో ఎన్నో యేళ్లుగా పరిశ్రమలోనే ఉన్నాం. నిర్మాతగా ఇకపైనా చిత్ర పరిశ్రమలో కొనసాగాలని ఆశిస్తున్నానని అన్నారు. సహ నిర్మాత కన్నా నాగరాజు మాట్లాడుతూ, తోట వెంకట నాగేశ్వరరావు చెప్పిన కథ నాకు బాగా నచ్చి ఈ ప్రాజెక్ట్‌లోకి సహ నిర్మాతగా జాయిన్ అయ్యాను. బీ,సీ సెంటర్స్‌లో మా 'మల్లె మొగ్గ' సినిమా మంచి



ఆదరణ పొందుతోందన్నారు. నటుడు కోట శంకర్రావ్ మాట్లాడుతూ, 'మల్లె మొగ్గ' సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేశాను. చిన్న సినిమా బాగుండాలి. అప్పుడే మాలాంటి ఆర్టిస్టులకు అవకాశాలు వస్తాయిపెద్ద సినిమా రెండేళ్ల టైమ్‌పడుతుంది. కానీచిన్న సినిమా కొన్ని నెలలోలనే రిలీజ్‌కు వస్తుంది.అలాంటప్పుడు అందరికీ పని దొరుకుతుంది. ఇలాంటి చిన్న చిత్రాలు ప్రేక్షకా దరణ పొందితే ఇండస్ట్రీ బాగుంటుందని అన్నారు. నటుడు భానుచందర్ మాట్లాడుతూ, 'మల్లెమొగ్గ' సినిమాలో మంచి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. మంచి స్టోరీతో వచ్చిన సినిమా ఇది. ఈ సినిమాకు ప్రేక్షకాదరణ దక్కడం సంతోషంగా ఉంది. ఈ కథలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ రెండూఉన్నాయి. మా డైరెక్టర్ నాగేశ్వర రావుకు నాగు అని పేరు పెట్టు కోమని నేను చెప్పాననిఅన్నారు. హీరో రామ్ తేజ్ మాట్లాడుతూ, నన్ను హీరోగా చేసిన మా మామయ్య, మా డైరెక్టర్ తోట వెంకట నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు.మా మామయ్యకు నేను ఇలా వేదిక మీద చెప్పడం తొలిసారి. కానీ ఆయన నా మనసులో ఉంటారు. ఆయన పేరు,మా తాతయ్య పేరు నిలబెడతా, మల్లెమొగ్గ సినిమా రూరల్ బ్యాక్ డ్రాప్ మూవీ. మేము ఇకపై సిటీ నేపథ్యమున్న చిత్రాలు కూడా తీయాలనుకుంటున్నానని అన్నారు. దర్శక నిర్మాత తోట వెంకట నాగేశ్వర రావు మాట్లాడుతూ, 'మల్లె మొగ్గ' సినిమాకు బీ,సీ సెంటర్స్ ఆదరణ బాగుందని అన్నారు.

# వీపు మీద పొక్కులా ?



మొటిమలంటే ముఖం పైనే వస్తాయనుకుంటాం. కానీ వేడి, హ్యుమిడిటీతో కూడిన ఈ వేసవిలో వీపు పైనా మొటిమలు, కురుపులు వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. ఇందుకు చెమట, జిడ్డుదనమే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. వీటిని తొలగించుకోవడానికి కొన్ని ఇంటి చిట్కాలు ఉపయెగపడతాయంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

✦ బయటి నుంచి ఇంటికొచ్చిన తర్వాత, అలాగే వ్యాయామం పూర్తైన వెంటనే శుభ్రంగా స్నానం చేయడం ముఖ్యం తద్వారా చెమట ఎప్పటి కప్పుడు తొలగిపోయి సమస్య క్రమంగా తగ్గుతుంది. లేదంటే చెమటతో కూడిన దుస్తుల వల్ల ఈ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

✦ ఎవరి వీపు వారికి అందదు. దాంతో పైపైన శుభ్రం చేసుకుంటుంటారు. దీని వల్ల అక్కడ చేరిన మురికి, జిడ్డుదనం తొలిగిపోక మొటిమలు, కురుపుల సమస్య తలెత్తుతుంది. కాబట్టి తరచూ వీపును స్క్రబ్ చేసుకోవడం మంచిది. ఇందుకోసం ఇంట్లో తయారుచేసుకునే సహజసిద్ధమైన స్క్రబ్స్‌ని ఉపయోగించచ్చు. లేదంటే బయట దొరికే సెలిసిలిక్ ఆమ్లంతో కూడిన స్క్రబ్స్‌ని నిపుణుల సలహా మేరకు వాడచ్చు.



✦ టీట్రీ ఆయిల్ ఎన్నో చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. కాబట్టి ఈ నూనెతో తరచూ వీపును మర్దన చేసుకోవడం మంచిది. అలాగే టీట్రీ ఆయిల్ వాడి తయారుచేసిన లోషన్లు, క్లెన్సర్లు, క్రీమ్స్ ఉపయోగించినా ఫలితం ఉంటుంది.



✦ సన్‌స్క్రీన్ వీపుకీ అవసరమే. ఎందుకంటే చెమట, దుమ్ము కారణంగా మూసుకుపోయిన చర్మ రంధ్రాలు తెరుచుకునేందుకు ఇది సహాయపడుతుంది. ఫలితంగా అక్కడి చర్మ కణాలు శుభ్రపడి మొటిమల సమస్య వేధించదు. అయితే నూనె పదార్థం వాడని సన్‌స్క్రీన్ లోషన్లు ఎంచుకోవాల్సి ఉంటుంది.

✦. బిగుతుగా ఉండే దుస్తులు కూడా అధిక చెమటకు, తద్వారా వీపుపై మొటిమల సమస్యకు కారణమవుతుంటాయి. కాబట్టి వదులుగా ఉండే కాటన్ దుస్తుల్ని ఎంచుకోవడం మంచిది.

✦ వీపుపై మొటిమల సమస్యకు చెక్ పెట్టడానికి గ్లైసెమిక్ ఇండెక్స్(జిఐ) అధికంగా ఉండే ఆహార పదార్థాలు కారణమవుతుంటాయి. కాబట్టి జిఐ తక్కువగా ఉండే కాయగూరలు, పండ్లు, తృణధాన్యాలు.. వంటివి ఆహారంలో చేర్చుకుంటే ఫలితం ఉంటుంది.

✦ జుట్టుకు వదిలేయడం ఈ తరం అమ్మాయిల హెయిర్‌స్టైల్. అయితే దీనివల్ల కూడా వీపుపై మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. జుట్టులోని నూనెలే ఇందుకు కారణమట! కాబట్టి కురులు విరబోసుకోకుండా పోనీ టెయిల్ వేసుకోవడం, ముఖ్యంగా నూనె పెట్టుకున్న సమయాల్లో బన్ హెయిర్‌స్టైల్ వేసుకోవడం మంచిది.

✦ ఒత్తిడి, ఆందోళనల వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. ఇది చర్మంపై మొటిమలకు కారణమవుతుంది. కాబట్టి మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యోగా, ధ్యానం వంటి వ్యాయామాలు తప్పనిసరి. □

# టెక్ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ..

కొత్తగా వస్తోన్న ఏ టెక్నాలజీ అయినా అందరికీ ఉపయోగపడాలి. అంటే దాన్ని వాడటం తెలియాలి. దాని వినియోగం తెలిసినప్పుడే ఆ రంగంలో పూర్తిగా అభివృద్ధి జరిగినట్లు అంటున్నారు తేజ మనకామె. అందుకు తనవంతు సాకారాన్నీ అందిస్తున్నారు. అసలు ఈమె ఎవరు? ఆ సహాయం ఏమిటో తెలియాలంటే ఇది చదవాల్సిందే..

తేజ కర్ణాటకలోని బెళగావి పట్టణంలో పుట్టి పెరిగారు. తల్లిదండ్రులునఇద్దరూ ఉన్నత విద్యావంతులు. ఏ విషయాన్నైనా సునిశితంగా పరిశీలించడం చిన్నప్పటి నుంచీ అలవాటు. అదే నన్నీ స్థానంలో నిలబెట్టింది అంటారు తేజ. ప్రస్తుతం డెల్ టెక్నాలజీస్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 30 ఏళ్లక్రితమే పురుషులు మాత్రమే రాణిస్తోన్న వైమానిక, టెక్ రంగాల్లో ప్రతిభ కనబరిచి తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. తేజకు ఊహ తెలిసినప్పటి నుంచీ ఖగోళశాస్త్రం చదివారు. కానీ వాళ్ల ఊరిలో సంబంధిత కాలేజీలేక ఇంజినీరింగ్‌లో చేరారట. తను అనుకున్నది జరగలేదని నిరాశ పడకుండా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో చేరారు. 30 మంది మగపిల్లలు ఉన్న తరగతిలో నలుగురు మాత్రమే ఆడపిల్లలు. అక్కడి నుంచే పురుషాధిపత్యం ప్రారంభమైంది అంటారామె. భయపడి మిగతా ఆడపిల్లలు చదువు మానేస్తే తేజ మాత్రం పట్టుదలతో ఇంజినీరింగ్ పూర్తిచేసింది. చివరి ఏడాది చదువుతున్నప్పుడు భారత వైమానిక దళంలో నాన్ మెడికల్ ఏరియాల్లో చేరే అవకాశం వచ్చింది. ఖగోళశాస్త్రం చదవలేకపోతేనేం ఆకాశంలో విహరించే అవకాశం వచ్చినందుకు సంతోషించారామె. పురుషులు మాత్రమే రాణించగలిగే రంగంలో ఆమె చేరి వివిధ పదవుల్లో ఆరేళ్ల బాధ్యతలు నిర్వర్తించారు. 'మౌంట్ అబు'లాంటి కీలకమైన క్లస్టర్స్‌లోనూ పనిచేశారు.

**టెకీగా..** భారత్‌లో ఐటి రంగం ఊపందుకుంటున్న రోజుల్లో అప్పటికే టెకీగా పనిచేస్తున్న తన తమ్ముడి సలహా మేరకు చేస్తున్న ఉద్యోగాన్ని విడిచి పెట్టారామె. ఫ్రెషర్‌గా మళ్లీ కొత్త ఉద్యోగంలోకి వచ్చారు. ఉన్నది వదిలి మళ్లీ మొదటి నుంచి కెరియర్‌ని ప్రారంభించడం అవసరమా అని అన్నారంతా. తక్కువ వేతనానికి టిసిఎసిఓ డెవలపర్‌గా చేరారు. ఇక అది మొదలు పురుషులందర్నీ దాటుకుని డెల్ టెక్నాలజీస్‌లో డైరెక్టర్ హోదాకు ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక మహిళగా నిలిచారు ఆమె చదువు, అనుభవం కిందిస్థాయి మహిళలకు, టెక్ రంగంలో రాణించాలనుకునే యువతులకు సహాయ పడాలనుకున్నారు. కంపెనీ తరుపున వెచ్చించే కార్పొరేట్ సోషల్ ఫండ్స్‌తో చిన్న, మధ్యతరగతి, చేతివృత్తులు చేస్తోన్న మహిళలకు టెక్నాలజీ ఉపయోగించుకుని వారి వ్యాపారాన్ని విస్తృతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. నాస్కామ్ సంస్థతో కలిసి కాలేజీలు, గ్రామాలు తిరిగి టెక్ రంగంలో ఉండే అవకాశాల్ని పాఠాలుగా చెబుతున్నారు. కర్ణాటక ప్రభుత్వం అభ్యర్థన మేరకు సైబర్ సెక్యూరిటీ అవగాహన కోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేసి గేమిఫికేషన్ సొల్యూషన్‌ని కూడా రూపొందించి ఇచ్చారు. 'కొన్నేళ్లుగా టెక్ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరిగింది. మేం చేరేటప్పుడు ఇలాంటి పరిస్థితులు లేవు. ఏదైనా నేర్చుకోవాలి, సాధించాలి అని అనుకునేటప్పుడు చుట్టూ ఉన్న పరిస్థితుల్ని లెక్క చేయకుండా లక్ష్య సాధన కోసం కృషిచేస్తే విజయం సొంతమవుతుందంటున్నారు తేజ. □




**చెలి చిట్కా**

✦ మైదా పిండి గోధుమ పిండికీ పురుగుపట్టకుండా ఉండాలంటే నాలుగు చెమ్చాల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి.

✦ ఫ్లాస్క్ వాడనప్పుడు దానిలో పావు చెమ్చా పంచదార వేయండి దుర్వాసన రాదు □

# ప్రొటీన్ పౌడర్ తాగుతున్నారా?



బరువు వేగంగా తగ్గాలను కునే వారు, ఫిట్‌నెస్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టేవారు ప్రొటీన్ పౌడర్లను తీసుకోవడం గమనిస్తుంటాం. అయితే వాడే ముందు మాత్రంకొన్ని గమనించుకోవాలి. 30 ఏళ్లు దాటాక మన ఎముకల్లో సాంద్రత తగ్గడం మొదలవుతుంది. కీళ్లనొప్పులు, ఆస్టియోపోరోసిస్ వంటి వాటి బారిన పడొద్దంటే ప్రొటీన్ సరిగా తీసుకుంటున్నామా అన్నది గమనించుకోవాలి. మన శరీరం సరిగా పనిచేయడానికి 20 రకాల అమైనో యాసిడ్‌లు అవసరం. ఇవన్నీ కలిసి శరీరంలో ప్రొటీన్‌లుగా మారతాయి. వీటిలో కొన్ని ఆహారం ద్వారానే అందుతాయి. ఇవి సక్రమంగా అందుతున్నాయా అని రోజూ గమనించుకోవడం కష్టం కదా! అందుకే చాలామంది ఎంపిక ప్రొటీన్ పౌడర్లు అవుతున్నాయి.

**లాభాలెన్నో....** సోయాబీన్, బఠాణి, వరి, బంగాళదుంపం, గుడ్లు, పాలు.. వంటివాటి నుంచి సాధారణంగా ఈ పౌడర్లను తయారు చేస్తుంటారు. ప్రొటీన్లు మెటబాలిజాన్ని మెరుగుపరిచి, అనవసర కొవ్వులను కరిగేలా చేస్తాయి. ఎముకలను దృఢంగా మారుస్తాయి. ప్రొటీన్ సంబంధిత పదార్థాలను తీసుకున్నాక చాలావరకూ ఆకలి వేయదు. అలా కెలోరీలు తగ్గుతాయి. గత కొన్నేళ్లుగా ఆస్టియోపోరోసిస్ బారిన పడుతున్న మహిళల సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. వయసుతోపాటు చర్మంలో కొల్లాజన్ ఉత్పత్తి తుగ్గుతుంది. దీంతో నెమ్మదిగా వృద్ధాప్య ఛాయలు మొదలవుతాయి. అది వేగంగా జరగొద్దన్నా, కురుల ఎదుగుదల, గోళ్లు దృఢంగా ఉండాలన్నా తగినంత ప్రొటీన్ తప్పనిసరి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండానూ కాపాడతాయి.

**అయితే జాగ్రత్త ! ...**మార్కెట్‌లో బోలెడు రకాలూ అందుబాటులో ఉన్నాయి. అయితే వాడే ముందు నిపుణుల అభిప్రాయం తీసుకోవడం తప్పనిసరి. అయితే వీటిపైనే పూర్తిగా ఆధారపడటమూ మంచిది కాదు. పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. గుడ్లు, పప్పుధాన్యాలు, నట్స్, విత్తనాలు, పాలు వగైరాలకు ప్రాధాన్యమిసూనతనే దీన్ని అదనంగా తీసుకున్నప్పుడే ఆరోగ్య ప్రయోజనం చేకూరుతుంద న్నది నిపుణుల మాట. మరి దాన్ని సిరగ్గానే అనుసరిస్తున్నారా అన్నది చెక్ చేసుకుంటారా మరి? □

# పిల్లలు ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారా?

కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులిద్దరూ పిల్లలను వదిలి బయటకు వెళ్లాల్సి వస్తుంటుంది. ఇలాంటప్పుడు పిల్లలు కొన్ని సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈక్రమంలో ముందుగానే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

**అందులో పోస్ట్ చేయద్దు..**



కొంతమంది తాము చేసే ప్రతి పనిని ఇతరులకు తెలియజేయాలనే ఆత్రుతతో సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటారు. ఒక్కోసారి ఇవే ప్రమాదకరంగా మారుతుంటాయి. ఇదే విషయాన్ని మీ పిల్లలకు తెలియజేయండి. మీరు మీ పిల్లలను ఇంట్లో వదిలి వెళ్లినప్పుడు వారు ఒంటరిగా ఉన్నారని తెలియజేసే విధంగా ఎలాంటి పోస్టులు పెట్టద్దని చెప్పండి. ఇలాంటిపోస్టులు పెట్టడం వల్ల కలిగే ప్రమాదాన్ని ఉదాహరణ రూపంలో వివరించండి.

**వారొస్తే డోర్ తీయద్దు..**

సాధారణంగా పిల్లలను అపరిచితులకు దూరంగా ఉంచుతుంటాం. అలాగే వారు ఏది ఇచ్చినా తీసుకోవద్దని చెబుతుంటాం. ఇదే పద్ధతిని మీరు ఇంట్లో లేని సమయంలోనూ పాటించమని చెప్పాలి. అలాంటి వారెవరైనా వస్తే డోర్ తీయద్దని చెప్పాలి. దీనికోసం మీ ఇంటి చుట్టూ సెక్యూరిటీ కెమెరాలను పెట్టండి. ఇలా చేయడం వల్ల ఎవరు డోర్ బెల్ కొట్టారో ఆరు సులభంగా తెలుసుకోవచ్చు. అలాగే మీరు ఎక్కడున్నా సరే మధ్యమధ్యలో ఈ కెమెరాల మధ్య వాళ్లు ఎలా ఉన్నారో చెక్ చేయడం మర్చిపోవద్దు.

**అత్యవసర నంబర్లు చెప్పండి...**

అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఫోన్ చేయాలో ముందుగానే చెప్పండి. వాటిని ఎమర్జెన్సీ నంబర్లుగా వారి ఫోన్లో సేవ్ చేయండి. మీ సన్నిహితులు, ఇంటి పక్కన ఉన్నవారి నంబర్లను కూడా వారికి చెప్పండి.

○ ఎమర్జెన్సీ లైట్లకు ఎప్పుడూ ఛార్జింగ్ ఉండేలా చూసుకోవాలి. దానిని ఎలా ఉపయోగించాలో పిల్లలకు చెప్పండి. ఎప్పుడైనా కరెంట్ లేనప్పుడు ఇది బాగా ఉపయోగపడుతుంది.


○ కొంచెం పెద్దవారైతే ఇంటర్నెట్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అలాంటి వారికి ఇంటర్నెట్ వాడకానికి సంబంధించిన జాగ్రత్తలను వివరించండి. ఫోన్‌లో లోకేషన్‌ని ఆఫ్ చేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను పంచుకోకుండా ఉండడం. వంటివి ఇందులో భాగమే.

○ పిల్లలు ఆడుకుంటూ దెబ్బలు తగిలించుకోవడం సహజంగా జరుగుతుంటుంది. ఒకవేళ ఈరు లేనప్పుడు ఇలా జరిగితే వారే సొంతంగా ఫస్ట్ ఎయిడ్ చేసుకునే శిక్షణ ఇవ్వండి. ఇది చాలా సందర్భాల్లో ఉపయోగపడుతుంది.

○ ఇంట్లో ఉండే ముందులను వారికి దూరంగా ఉంచండి. □

# కళ్లు మూస్తే మర్చిపోం..

మనలో చాలామంది ఏదో ధ్యాసలో పడి కొన్ని విషయాలను మర్చిపోతుంటాం. తిరిగి ఎంత ప్రయత్నించినా గుర్తు రాదు. అయితే 15 నిమిసాలు కళ్లు మూసుకోండి. అదే గుర్తొస్తుంది. ఎల అంటారా.. లీగల్ అండన క్రిమినాలజీ సైకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం కొన్ని నేరాలు జరిగినప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక్ష సాక్షులు ఏదైనా విషయం మర్చిపోతే దానిని గుర్తు చేసుకోవడానికి ఒక సారి కళ్లు మూసుకుంటారట. అప్పుడు మరింత సమాచారాన్ని గుర్తు తెచ్చుకుంటారని పరిశోధనల్లో తేలింది. కాబట్టి, ఇకపై ఏదైనామర్చిపోయినప్పుడు ప్రశాంతంగా కళ్లు మూసుకొని ఆలోచించండిచాలు. ఠక్కున గుర్తొచ్చేస్తాయి. □



# పింక్‌సాల్ట్ ఆరోగ్యకరం

ఉప్పు వీలైనంత తగ్గించమని పదేపదే హెచ్చరిస్తోన్న ఆహార నిపుణులు సైంధవ లవణం చాలా మంచిదని చెబుతున్నారు. పెద్దపెద్ద చెఫ్‌లు కూడా ఇది ఆరోగ్యకరమని, కొన్ని వంటల్లో ప్రత్యేకంగా దీన్నే ఉపయోగించమంటున్నారు. ఇంతకీ సైంధవ లవణం ఎందుకు మంచిదో, దాని వల్ల ఏం లాభాలు ఉన్నాయో తెలుసుకుందాం..

పింక్‌సాల్ట్‌లో సోడియం, క్లోరైడ్, సల్ఫర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, జింక్‌లు ఉన్నాయి. మామూలు ఉప్పు వాడటం వల్ల వచ్చే అనారోగ్యాలు దీని వల్ల రావు. సైంధవలవణాన్ని ఉపయోగించడం వల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువ. కనుక శరీరంలో సోడియం పేరుకోదు. ఇది ఒంట్లో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, జుట్టు రాలకుండా కాపాడుతుంది. శరీరంలో చేరిన అనేక రకాల సూక్ష్మ క్రిములను నశింప చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఎనీమియాతో బాధ పడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. గృహచిట్కాల్లో ఇది ముందుంటుంది. కడుపు నొప్పి, మలబద్ధకం, గుండెమంట, కడుపుబ్బరం లాంటి ఇబ్బందులను నివారిస్తుంది. సోడియం స్థాయి మరీ తగ్గినా ప్రమాదమే నిద్రలేమి, మానసిక రుగ్మతల బారిన పడే అవకాశం ఉంది. తగినంత సైంధవలవణం తీసుకోవడం వల్ల ఆ సమస్యలు రావు. దీన్ని వేడినీళ్లలో వేసి పుక్కిలిస్తే గొంతు సమస్యలు తగ్గుతాయి. పింక్‌సాల్ట్ ఆరోగ్యకరమే కాదు. దీని వల్ల వంటలు ప్రత్యేకమైన రుచీ, వాసనలతో వహ్వా అనిపిస్తాయి. □



# విరిగిన పాలతో ఇలా !

వేసవిలో వేడికి పదే పదే పాలు విరిగిపోవడం చూస్తుంటాం. అలాగని విరిగిన ప్రతిసారీ వాటిని బయటపడేయలేం. కలాకండ్, పనీర్.. వంటివీ తరచూ చేసుకోలేం. అందుకే ఇవే కాకుండా.. ఈ విరిగిన ఆపలను వివిధ రకాలుగా ఉపయోగించు కోవచ్చుంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దాం ..




✸ బేకింగ్ మిశ్రమాన్ని కలిపే క్రమంలో పెరుగు, బటర్, క్రీమ్ వంటి ఉపయో గించడం సహజమే. అయితే వీటికి బదులుగా విరిగిన పాలనూ వినియోగించవచ్చుంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్రెడ్, ప్యాన్‌కేక్స్, కేక్స్.. వంటి బేకింగ్ మిశ్రమాల తయారీలో ఈ పాలను ఉపయోగిస్తే అవి మరింత రుచికరంగా, పర్‌ఫెక్ట్స్ వస్తాయంటున్నారు.

✸ కొంతమందికి కాలంతో సంబంధం లేకుండా చర్మం పొడిబారుతుంటుంది. పొలుసులుగా ఊడిపోతుంది. ఇలాంటప్పుడు విరిగిన పాల మిశ్రమానినన చార్మనికి అప్లై చేసుకొని కాసేపు మర్దన చేసుకోవాల. పావుగంట తర్వాత నీటితో కడిగేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ చిట్కా చర్మానికి మెరుపునూ అందిస్తుంది.

✸ విరిగిన పాలలో క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది మొక్కలు ఏపుగా పెరిగేందుకు దోహదం చేస్తుంది. అందుకే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లలో, ముఖ్యంగా టొమాటో చెట్ల మొదళ్లలో వేస్తే ఆశించిన ఫలితం వస్తుంది.

✸ విరిగిన పాలతో పెరుగూ తయారుచేసుకోవచ్చుట. ఈ పాలను మరిగించి గోరువెచ్చగా మారాక.. ఇందులో రెండు టీస్పూన్ల పెరుగు వేస్తే.. కొన్ని గంటలకు గడ్డ పెరుగు తయారవుతుందట! మీరూ ఒసారి ట్రై చేయండి !

✸ చికెన్, మటన్, చేపలు.. తదితర మాంసాహార వంటకాల తయారీలో పెరుగు, మజ్జిగను వాడుతుంటాం. అయితే వీటికి బదులుగా విరిగిన పాలతోనూ ఈ మాంసాన్ని మ్యారినేట్ చేసుకోవచ్చుంటున్నారు నిపుణులు. తద్వారా వంటకాల రుచి ఇనుమడిస్తుదంటున్నారు.



✸ కాయగూరలు, పండ్లతో తయారు చేసుకునే సలాడ్ డ్రస్సింగ్ కోసమూ ఈ విరిగిన పాలను ఉపయోగించవచ్చుట! తద్వారా వాటి రుచి పెరుగుతుంది.

✸ కోడిగుడ్డుతో ఆమ్లెట్, పొరటు..వంటివి తయారుచేసుకునేటప్పుడు ముందుగా గుడ్లను బీట్ చేస్తుంటాం. ఈ క్రమంలో కొన్ని విరిగిన పాలను వేసి బీట్ చేస్తే.. అవి మరింత రుచిగా వస్తా యట.

✸ స్మూతీస్ తయారీ లోనూ విరిగిన పాలను వాడడం వల్ల వాటి చిక్కదనం, రుచి.. రెండూ పెరుగుతాయి. □

# బ్రహ్మ కడిగిన పాదం



పురాణకథలను అనుసరించి గంగా దేవి హిమవంతుడి కూతురు. చతుర్ముఖ బ్రహ్మ ఆమెని దత్త పుత్రికగా స్వీకరించి, పరమశివుడికి ఇచ్చి పెళ్లి చేశాడు. శివుడి వెంట వెళ్తున్న గంగను చూసి, బ్రహ్మ దేవుడు వాత్సల్యంతో కన్నీరు పెట్టు కున్నాడు. ఆయనను ఓదార్చిన గంగ-బ్రహ్మదేవుడి కమడలంలో తాను జలరూపంలో ఉంటానని చెప్పి, వనితారూపంలో పరమశివుణ్ణి అనుసరించింది. కొంతకాలానికి శ్రీమహావిష్ణువు వామనుడిగా అవతరించి, బలిచక్రవర్తి నుంచి మూడడుగుల నేలను దానమడిగాడు. ముల్లోకాలను ఆక్రమిస్తూ ఒక పాదంతో బ్రహ్మలోకాన్ని ఆక్ర మించాడు. అప్పుడు చతుర్ముఖ బ్రహ్మ భక్తి పారవశ్యంతో, తన కమండలంలోని గంగాజలంతో ఆ శ్రీహరి పాదాలనుకడగగా.. పరమ పావన గంగ అక్కడే స్థిరంగా ఉండి పోయింది. అలా విష్ణుపాదాన ఒదిగిన గంగనే భగీరథుడు తపస్సుతో భువి పైకి రప్పించాడు. ఆ విధంగా గంగా దేవి 'విష్ణు పాదోద్భవ' అయ్యింది. బ్రహ్మ కడిగిన పాదము అనే వ్యాకం వెనుక కథ ఇది. ఈ ఘట్టాన్నే స్మరించుకుంటూ అన్నమాచార్యులు.. బ్రహ్మ కడగిన పాదు, బ్రహ్మము తానె నీ పాదము అన్న కీర్తనను ఆలపించాడు. నీ పాదం భక్తుల పాలిట పరబ్రహ్మ స్వరూం అంటూ స్వామిని స్తుతించాడు. □

ఆధ్యాత్మికం

# ఆకట్టుకుందామిలా..



రోజులో 10 గంటలు కార్యాలయాల్లోనే గడిచిపోతున్న గజిబిజి జీవితాలు మనవి. మరి మనిచేసే చోట సంబంధాలు ఎంత అనుకూలంగా ఉంటే చుట్టూ అంత సానుకూలంగా ఉంటుంది అంటే కాదంటారా? మరి అలాంటి వాతా వరణాన్ని ఎవరూ తెచ్చిపెట్టరు. మనకు మనమే సాధించుకోవాలి. ఎలా అంటే..

★ అనుకూల వాతావరణాన్ని రూపొందించడానికి, అదరినీ ఆకట్టుకోవడానికి పెద్దపెద్ద కసరత్తులు చేయాల్సిన పనేం లేదు. మంచి పలకరింపు, చిరునవ్వు, మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవాళ్లకు పనిలో మెలకువలు చెబుతూ, పెద్దవాళ్లు ఇచ్చే సలహాలు పాటిస్తే చాలు. పనిసాఫీగా సాగిపోతుంది.

★ చిన్న వాళ్లైనా పెద్దవాళ్లైనా వారి ప్రత్యేక రోజుల్ని గుర్తుపెట్టుకుని శుభాకాంక్షలు చెప్పండి. వీలుంటే కేక్ కట్ చేయించి ఒక చిన్న పార్టీ వాతావరణాన్ని క్రియేట్ చేయండి. మళ్లీ వచ్చే సంవత్సరం దాకా మరచి పోరు సరికదా. మనపట్ల అభిమానమూ, గౌరవమై పెరుగుతాయి.

★ తోటి ఉద్యోగులు పనిని త్వరగా, సమర్థవంతంగా పూర్తిచేసినప్పుడు మెచ్చుకోండి. అవసరమైతే వారిని ఎలా చేశావంటూ అడిగి తెలుసుకోండి. దీనివల్ల ఇరువురిమధ్యా స్నేహమూ బలపడుతుంది. రోజులో ఎక్కువ సమయం గడిపేచోట స్నేహపూరిత వాతావరణమా, లేదా వైరంతో ఎడముఖం, పెడముఖంతో అనేది మనమీదే ఆధారపడి ఉంటుంది. మరి ఒక్కసారి ప్రయత్నించి చూడండి. □

# ఐదు విడతల్లో ఇప్పటికే 310 సీట్లు ఖాయం

## సంబల్‌పూర్ ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**సంబల్‌పూర్(ఒడిశా)మే 21:** సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటివరకూ జరిగిన ఐదు విడతల ఎన్నికల్లో బిజెపికి 370 సీట్లు రావడం ఖాయమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.ఎన్డీయే కూటమికి మొత్తంగా 400 సీట్లు రావడం కూడా తథ్యం అని స్పష్టంచేసారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలోపాల్గొన్న అమిత్‌షా ఒడిశాలోని బాబూరాజ్ ప్రభుత్వాన్ని దించేయాలని బిజెపి ప్రభుత్వంరావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కేంద్రంలో కూడా బిజెపి ఉన్నందువల్లనే బిజెపి రాష్ట్రంలోకూడా గెలిస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు కోరుతున్నారని అన్నారు. కేంద్రమంత్రి ధర్మేంప్రధాన్ పోటీచేస్తున్న సంబల్‌పూర్‌స్థానంలో అమిత్‌షా మాట్లాడుతూ ఒడిశాల్లో ఈసారి కమలం వికసిస్తుందని అన్నారు. ఐదో దశ ఎన్నికలు పూర్తయిన తర్వాత బిజెపి ఇప్పటికే 310 స్థానాలు గెలుచుకుందని మిగిలిన 90స్థానాలు ఇకపై జరిగే రెండువిడతల పోలింగ్‌లో వచ్చేస్తాయని భరోసా ఇచ్చారు. ఒడిశా రాష్ట్రాన్ని కేవలం కొందరు అధికారులు మాత్రమే పాలిస్తున్నారని విమర్శించిన అమిత్‌షా ఈ ఎన్నికలతో ఒడిశాలో బాబూరాజ్ ప్రభుత్వం పని ముగుస్తుందని అన్నారు. ఒడిశా ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను బిజెడి ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. భాషా సంస్కృతి విస్మరించిన ప్రభుత్వాలకు కాలం చెల్లిందని అమిత్‌షా గుర్తుచేసారు. ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఈ ఈ రాష్ట్రానికి యువకుడు, శక్తివంతుడయిన ఒడియా భూమిపుత్రుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఒడిశాల్లో నవీన్ బాబు రాష్ట్రంలో బాబూషాహీని కొనసాగిస్తున్నారని, ఒడిశా ప్రజల హుందాతనాన్ని కూడా అవమానిస్తున్నారన్నారు. ఒడిశా సంస్కృతి పరిరక్షణ, శరవేగంగా అభివృద్ధికోసం బిజెపనిని ఎన్నుకోవాలని కోరిన అమిత్‌షా ఉత్కళ భూమిని ఒడియా భూమి పుత్రడే పాలించాలని, ఒకతమిళ్‌బాబు కాదని బిజెపికి ఓటువేస్తే ఉత్కళపుత్రుడే సీఎం అవుతాడని షా భరోసా ఇచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అయిన జగన్నాథ దేవాలయాన్ని వాణిజ్యీకరణ చేస్తోందని, మఠాలు, దేవాలయాలన్నింటినీ చెరిపేసోన్తుందని, దేవాలయంలోని నాలుగు ద్వారాలను కూడా ప్రజలకోసం తెరవాలని షా గుర్తుచేసారు. ప్రపంచ ప్రఖ్యాతిచెందిన జగన్నాథ రథయాత్రనిర్వహణలో కూడా కుట్ర ఉన్నదని అన్నారు. రాష్ట్రంలోని ఖనిజవనరులను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ లూటీచేస్తున్నారని ఒడిశాల్లో సుంపన్నమైన ఖనిజవనరులు న్నప్పటికీ రాష్ట్రవనరులను పరిరక్షించే ముఖ్యమంత్రి ఇక్కడలేరని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే సంబల్‌పూర్‌లో 500 పడకల ఆసుపత్రి, ఒక వైద్యకళాశాలను నిర్మిస్తుందని, కెందు బీడీ కార్మికులకు పింఛను వసతి కల్పిస్తామని అన్నారు.

## పోస్టల్ బ్యాలట్ అంశంలో జోక్యానికి 'సుప్రీం' నిరాకరణ



**న్యూఢిల్లీ, మే 21:** పోస్టల్ బ్యాలెట్ జారీ అంశంలో ఛత్తీస్‌గడ్ హైకోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తిరస్కరించింది.పోస్టల్ బ్యాలెట్ జారీ అంశంలో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. కదలేని స్థితిలో ఉన్న తనకు లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు గాను పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని 78 ఏళ్ల మహిళ అభ్యర్థించారు. తొలుత ఛత్తీస్ గఢ్ హైకోర్టును ఆశ్రయించగా.. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి న్యాయస్థానం ఆదేశించింది. అయితే, ఆమె శారీరక వైకల్యం 40 శాతంగా ఉందన్న వైద్యుల ధ్రువీకరణ పత్రం ప్రకారం పోస్టల్ బ్యాలెట్ మంజూరుకు అర్హురాలు కాదని రిటర్నింగ్ అధికారి ఆ అభ్యర్థనను మే 1న తిరస్కరించారు. ఆమె మళ్లీ హైకోర్టు వెళ్లగా.. ధర్మాసనం ఈ నెల 6న పిటిషన్‌ను తిరస్కరించింది. ఆమె ఓటు వేయాల్సిన బిలాస్‌పుర్ నియోజకవర్గ పోలింగ్ 7న ముగుస్తున్నందున 24 గంటల వ్యవధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ సాధ్యం కాదని పేర్కొంది. దీనిని ఆమె సుప్రీం కోర్టులో సవాల్ చేయగా జస్టిస్ బేలా ఎం త్రివేది,జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం శారీరక వైకల్యధ్రు వీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది. సంబంధిత నియోజక వర్గంలో పోలింగ్ తేదీ కూడాముగిసిన తర్వాత ఈ పిటిషన్ విచారణార్హత లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగు తుందని, ఈలోగా పోస్టర్ బ్యాలెట్‌ను వినియో గించుకోవచ్చని పిటిషన్ తరఫు న్యాయవాది తెలిపినా ధర్మాసనం సమ్మతించలేదు.




## కోర్టు ఉత్తర్వులు లేకుండానే విపక్ష నేతలను జైలులో పెడుతున్నారు

### మోడీపై కేజ్రీవాల్ ధ్వజం

**జెంషెడ్‌పూర్, మే 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఏ కోర్టు దోషిగా నిర్ధారించకపోయినా ఆయనను జైలులో ఎందుకు ఉంచారని ఢిల్లీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మోడీ సర్కారును నిలదీశారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో సోరెన్‌ను నిర్బంధించారని అన్నారు. ఇది మోడీ గూండాగిరీ కాదా అని ప్రశ్నించారు. జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో సోమవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ర్యాలీని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడారు. తనకు వ్యతిరేకంగా ఏ కోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోయినా తనను జైలుపాలు చేశారని మండిపడ్డారు. రేపు మరొకరు ఎవరైనా జైలులో పెట్టవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. జార్ఖండ్‌లోని మొత్తం 14 స్థానాలనూ విపక్ష ఇండియా కూటమి గెలుచుకుటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక జంషెడ్‌పూర్‌లో సభ ముగిసిన తర్వాత సభాస్థలిలో ఏర్పాటు చేసిన డ్రమ్స్‌ను కేజ్రీవాల్ మోగించారు.

## డీప్‌ఫేక్ ఫొటోలపై కేంద్రం వీడియో




**న్యూఢిల్లీ, మే 21:** ఈ సాంకేతిక యుగంలో మానవాళి సాధించిన గొప్ప విజయాల్లో ఒకటైన కృత్రిమ మేధ అంతేస్థాయిలో ప్రమాదకరమైనది కూడా. ఏఐతో ఎన్నో ప్రయోజనాలున్నా కొందరు ఈ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారు. ముఖ్యంగా డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోల వల్ల ఎన్నో రంగాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. మనదేశంలోను ఈ డీప్‌ఫేక్ వ్యాప్తి కలవరపెడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇలాంటి నకిలీలను గుర్తించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఎలాంటి టెక్నాలజీ అవసరం లేకుండా కేవలం చిన్న చిన్న అంశాలను ఉపయోగించి ఎఐతో సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలను గుర్తించవచ్చని చెబుతోంది. క్షుణ్ణంగా గమనిస్తే వాస్తవ దూరంగా ఉండే చిత్రాలు, వింత వింత లైటింగ్, నీడలు, చిత్రాల్లో అసమానతలు తదితర తప్పులను మనం గుర్తుపట్టవచ్చని తెలిపింది. ఈ వీడియోలో ఇం దుకు సంబంధించిన ఒక్కో అంశాన్ని సునిశితంగా వివరించింది. ఉదాహరణకు ఎఐతో సృష్టించిన నకిలీ ఫొటోలో మనుషుల శరీరతీరు వాస్తవానికి విరుద్ధంగా ఉంటుంది. లేదా చేతివేళ్లు,కాలివేళ్లు అసహజంగా కనిపిస్తాయని వీడియోలో పేర్కొంది. ఇక,ఎడిట్ చేసే ఫొటోల్లో నీడలు తేడాగా ఉంటాయని తెలిపింది. వీటిని పరిశీలిస్తే ఏది వాస్తవమో, ఏది నకిలీనో కనిపెట్ట వచ్చని సూచించింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీంతో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం నకిలీలను అడ్డుకునేందుకు కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తామని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత దీనిపై చట్టం తీసుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## బారాత్‌ను అడ్డగించి నవవధువును కిడ్నాప్‌చేసిన దుండగులు

### గుజరాత్‌లోని దహోద్‌లో సంచలనం కలిగించిన సంఘటన



**దహోద్(గుజరాత్), మే 21:** పెళ్లి వేడుకల్లో మునిగిపోయి వైభవంగా పెళ్లి తంతు ముగిసి ఊరేగింపుగా వస్తున్న వధూవరులను సాయుధ దుండగులు అడ్డగించి కారులో ఉన్న నవవధువును బయటకు లాగి అపహరించుకుని పోయిన ఉదంతం రాష్ట్రంలో సంచలనం కలిగించింది. గుజరాత్‌లోని దహోద్‌జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనతో వధూవరుల తల్లి తండ్రులు తల్లడిల్లిపోతున్నారు. వరుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదుచేసి ఇప్పటివరకూ నలుగురు అనుమానితులను అరెస్టు చేసారు. వధువూ ఆచూకీ మాత్రం లభించలేదు. ఆమె ఎక్కడుందో తెలుసుకోడానికి ఎనిమిది పోలీస్ బృందాలను అధికారులు ఏర్పాటు చేసారు. పోలీసుల కథనం ప్రకారం దహోద్ జిల్లా నవగామ్ సమీపంలోని భటివాడకు చెందిన రోహిత్ అమలియార్(23) అనే యువకుడికి సల్పాద ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల ఉష అనే అమ్మాయితో ఆదివారం రాత్రి వివాహం జరిగింది. అదేరోజు రాత్రి వధూవరులు ఊరేగింపుగా గ్రామానికి బయలుదేరారు. బారాత్ నవగామ్‌కు చేరుకోగానే సాయుధులైన 15 మంది ద్విచక్రవాహనాలతో వచ్చి ఊరేగింపునుఅడ్డుకున్నారు. బెదిరించి వధూవరులు ఉన్న కారు డోర్లు బలవంతంగా తెరిచి ఆపై నవవధువును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై రోహిత్ పోలీసులకు ఫిర్యాదుచేసి ఐదుగురు అనుమానితులపేర్లు చెప్పాడు. మహేశ్‌భూరియా, నీలేశ్‌భాభోర్, నరేశ్ భాభోర్, శైలేష్ మావీ,జిందేద్ర భాభోర్ తోపాటు మరోపది మందికూడా కిడ్నాప్‌లో పాల్గొన్నట్లు వెల్లడించాడు. ప్రధాన నిందితుడిగా మహేశ్‌భూరియాను గుర్తించామని దహోద్ డిఎస్‌పి జగదీశ్‌సింగ్ భండారి తెలిపారు. నిందితులు నవ వధువు దూరపు బంధువులని మహేశ్ కజిన్ ఒకరు ఉష కుటుంబానికిచెందిన వ్యక్తిని పెళ్లిచేసుకున్నారని కిడ్నాప్‌చేసిన వధువును నిందితుడు మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్లినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతం మధ్యప్రదేశ్ సరిహద్దుకు సమీపంగా ఉండటంతో అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితులను పట్టుకునేందుకు 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



## కాంగ్రెస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు

### ప్రధాని మోడీపై ఖర్గే ధ్వజం

**చత్తీస్‌గఢ్, మే 21:** బిజెపి పదేళ్ల హయాంలో చేపట్టిన పనుల గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడటం లేదని, ఆయన కాంగ్రెస్ పార్టీని దూషించడమే పనిగా పెట్టుకున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే సోమవారం చండీగఢ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.హర్యానా సంపన్నరాష్ట్రమైనప్పటికీ ఇక్కడ నిరుద్యోగం, ధర మంటతో ప్రజలు సతమతమవుతున్నార న్నారు. ఇక్కడి ప్రభుత్వం వద్ద వనరులు అపారంగా ఉన్నా రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయిందని ప్రజలు మాట్లాడుతున్న పరిస్థితి నెలకొందని చెప్పారు. అభివృద్ధి బాటలో నడవడాన్ని హర్యానా ప్రభుత్వం విస్మరించిందని విపక్షాలపై బురదచల్లటంతోనే కాషాయ పాలకులు సమయం వృధా చేస్తున్నారని ఖర్గే మండపడ్డారు.



## గాల్లో కల్లోలం సృష్టించిన సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానం

### ఒకరు మృతి, 30 మందికి గాయాలు

**న్యూఢిల్లీ, మే 21:** సింగపూర్‌ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777 ఎస్‌క్యూ321 విమానం గాల్లో అల్లకల్లోలానికి గురికావడంతో ప్రయాణీకులు ప్రాణభయంలో అల్లాడిపోయారు. ప్రయాణీకుల్లో ఒకరుమృతి చెందగా మరికొం తమందికి గాయాలయ్యాయి. సింగపూర్ ఎయి ర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం లండన్‌లోని హీత్రో ఎయిర్‌పోర్టునుంచి సింగపూర్‌కు బయలుదేరింది. విమానంలో 211 మంది ప్రయా ణీకులు, 18 మంది సింగపూర్ ఎయిర్‌లైన్స్ సిబ్బందితోకలిసి 229మందితో గాల్లోకి ఎగిరింది. ఈ క్రమంలోనే ఆ సింగపూర్ ఎయిర్ లైన్స్ విమానంతీవ్ర కుదుపులకు లోనైంది. ఈ ఘటనలో ఆవిమానంలో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికుడు అక్కడికక్కడే చనిపోయినట్లు సింగపూర్ ఎయిర్‌లైన్స్ వర్గాలు ధృవీకరిం చాయి. ఇక ఇదే ఘటనలో మరో 30 మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలుఅయినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు చాలా అరుదు అని సింగపూర్ ఎయిర్‌లైన్స్ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనతో అలర్ట్ అయిన ఆ విమాన పైలట్ విమానాన్ని దారిమళ్లించాడు.థాయిలాండ్ బ్యాంకాక్‌లోని సువర్ణభూమి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో మంగళవారంమధ్యాహ్నాం 3.45 గంటలకు ల్యాండ్‌చేసారు. విమానంలో ఒక ప్రయాణీకుడు చనిపోగా 30 మందికి గాయాలు అయినట్లు వెల్లడించింది. ప్రస్తుతం విమాన ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులు ఎయిర్ లైన్స్ సిబ్బందికి సాధ్యమైనంత సాయం అందించడమే ప్రాధాన్యమని ఎయిర్‌లైన్స్ వెల్ల డించింది. అన్ని రకాలుగా అండగా నిలిచేందుకు తమ బృందాలను బ్యాంకాక్‌కు పంపిస్తున్నట్లు తెలిపింది.

## రైసీ మృతిలో ఖొమైనీ కొడుకు హస్తం!



**న్యూఢిల్లీ, మే 21:** బెల్ 212 హెలికాప్టర్ కూలి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించడంపై పలు రకాల ప్రచారాలు మొదలయ్యాయి. వారసత్వ పోరు కూడా రైసీ మరణం వెనుక ఉన్నట్లు ఆన్‌లైన్ కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అంతేకాదు అత్యాధునిక లేజర్‌బీమ్‌ను అంతరిక్షం నుంచి ప్రయోగించి ఆయన హెలికాప్టర్‌ను కూల్చి వేసి ఉండవచ్చని మరికొందరు అంచనావేస్తున్నారు. ఇక దర్యాప్తు బృందం మాత్రం ఈ ఘటనపై ఎక్కువ వివరాలను పంచుకోలేదు. ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్‌గా అలీ ఖొమైనీ వ్యవహరిస్తున్నారు. ఆయన తర్వాత రైసీ ఆ స్థానాన్ని ఆక్రమించవచ్చనే ప్రచారం నిన్నటి వరకు జరిగింది. వాస్తవానికి ఖొమైనీ కుమారుడు ముజ్తబా కూడా ఈ కుర్చీ కోసం పోటీ పడుతున్న వారిలో ఉన్నారు. ఈ విషయంపై అమెరికా విదేశాంగశాఖ మాజీ సలహాదారు గాబ్రియన్ నోర్నహ ఎక్స్‌లో పోస్టు చేస్తూ రైసీ మరణంతో ఖొమైనీ వారసత్వం ఆయన కుమారుడైన ముజ్తబాకు దక్కడం ఖాయం అని పేర్కొన్నారు. రైసీ ముజ్తబా మధ్య ఎప్పటినుంచో పోటీ నెలకొందని వెల్లడించారు. తాజాగా ఖొమైనీ ఇరాన్ ప్రజలను ఆందోళన చెందవద్దని చెప్పడానికి కూడా వారి అనుమానాలు దూరం చేయడానికే అనిపిస్తోందన్నారు. ప్రస్తుతం ఖొమైనీ వయసు 85 ఏళ్లు. ఇక రైసీ స్థానంలో తాత్కాలిక బాధ్యతలు తీసుకొన్న మహమ్మద్ ముఖ్‌బెర్ మరో 50 రోజులు ఆ పదవిలో కొనసాగనున్నారు. అంతరిక్ష లేజర్ ఆయుధాన్ని వాడి రైసీ హెలికాప్టర్‌ను కూల్చేసి ఉండవచ్చనే మరో ప్రచారం జోరుగా ఉంది. ఇప్పటికే పలు దేశాలు ఇటువంటి ఆయుధాలను వాడుతుండటంతో ఈ కుట్రకోణాన్ని కూడా నెటిజన్లు నమ్ముతున్నారు. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం మాత్రం ఇటువంటి దాడి ఏదీ జరగలేదని అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇరాన్ అణుశాస్త్రవేత్త మొహసీన్ ఫక్రిజాద హత్యలో ఇజ్రాయెల్ అత్యాధునిక రోబోలను వాడినట్లు తేలింది. ఇక అంతకుముందు అణు కేంద్రంలో పరికరాల ధ్వంసంలో కూడా ఇజ్రాయెల్ ఇదే విధంగా వ్యవహరించింది. ఈ నేపథ్యంలో తాజాగా రైసీ మరణంలో కూడా అటువంటి ఆయుధాలను వినియోగించి ఉండవచ్చునంటున్నారు. ఇక విదేశాంగ శాఖ మాజీ మంత్రి మహమ్మద్ జావెద్ జారిఫ్ మాత్రం అమెరికానే ఈ మరణానికి కారణమని పేర్కొన్నారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం రోహ్‌తక్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా

## నోరు జారి ఇరకాటంలో పడిన బిజెపి నేత



**ఢిల్లీ,మే 21:** బీజేపీ సీనియర్ నేత నోరుజారి ఇరకాటంలో పడ్డారు. తాను చేసిన పొరపాటుకు ప్రతిగా ఉపవాసం చేస్తానని చెప్పారు. ఒడిశాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ నేత సంబిత్ పాత్ర చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అది అనుకోకుండా జరిగిందని, దానికి ప్రాయశ్చిత్తంగా ఉపవాసం చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా వీడియో సందేశం విడుదల చేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు విదాదానికి దారి తీశాయి. ప్రధాని మోడీ రోడ్‌షో తర్వాత పలు మీడియా ఛానెళ్లతో మాట్లాడాను. అన్ని చోట్ల మోడీ. పూరీ జగన్నాథుడికి పరమ భక్తుడు అని చెప్పారు. కానీ మరోచోట మాట్లాడుతూ అందుకు విరుద్ధంగా స్పందించారు. అది అనుకోకుండా జరిగిన తప్పు. కానీ ఇది కొందరిని బాధించి ఉంటుంది.దేవుడు కూడా బీజేపీ నేత వ్యాఖ్యలపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్రంగా స్పందించారు. 'జగన్నాథుడు విశ్వానికి ప్రభువు. ఆయన వ్యాఖ్యలు కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసింది' అంటూ ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇతర ప్రతిపక్షనేతలు కూడా సంబిత్‌పై మండిపడ్డారు.అనుకోకుండా చేసిన తప్పుల్ని క్షమిస్తాడు. నోరు జారినందుకు ప్రాయశ్చిత్తంగా ఉపవాసం చేయాలని నిర్ణయించుకున్నాను' అంటూ సంబిత్ పాత్ర వివరణ ఇచ్చారు.

## 'కనీసం ఓటు వేయాలనిపించలేద్నా ఎంపికి బిజెపి షోకాజ్ నోటీసులు



**న్యూఢిల్లీ,మే 21:** బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోలేదు. దీంతో బీజేపీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రి, తమ పార్టీ ఎంపీ జయంత్ సిన్హా తీరుపై బీజేపీ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న ఆయన.. తాజా ఎన్నికల్లో ఓటు హక్కు కూడా వినియోగించుకోవడంపై ఆగ్రహించింది. దీంతో చర్యలకు ఉపక్రమించింది. షోకాజ్ నోటీసులు జారీ చేసింది.'హజారీ బాగ్ లోక్‌సభ స్థానం అభ్యర్థిగా మనీశ్ జైస్వాల్‌ను ప్రకటించినప్పటి నుంచి మీరు పార్టీ సంస్థాగత కార్యాచరణ, ఎన్నికల ప్రచారంపై ఆసక్తి కనబర్చడం లేదు. కనీసం ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని కూడా మీరు గుర్తించలేదు.మీ ప్రవర్తన వల్ల పార్టీ ప్రతిష్ఠ దెబ్బ తింది. అని ఆ నోటీసుల్లో పేర్కొంది.దీనిపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.అయితే, ఈ నోటీసులపై సిన్హా ఇంకా సందించలేదు. ఝార్ఖండ్‌లోని హజరీబాగ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న జయంత్ సిన్హా ఈ సార్వత్రిక ఎన్నికలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.పర్యావరణ మార్పుల అంశంపై దృష్టి కేంద్రీకరించేందుకు సమయం వెచ్చిస్తానని,అందుకోసం ప్రత్యక్ష ఎన్నికల బాధ్యతల నుంచి తను తప్పించాలని మార్చిలో పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కోరారు. దీంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం నుంచి పార్టీఅధ్యక్షుడు జేపీ నడ్డాను కోరారు. దీంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం నుంచి పార్టీ మనీష్ జైస్వాల్ అవకాశం కల్పించింది. అయితే, ఆ తర్వాత నుంచి పార్టీ సంస్థాగత వ్యవహారాలకు కూడా సిన్హా దూరంగా ఉన్నారు. హజరీబాగ్ స్థానానికి ఐదో విడతలో భాగంగా సోమవారం పోలింగ్ జరిగింది. ఇందులో ఆయన ఓటు వేయకపోవడం గమనార్హం. కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్.ప్రస్తుతం యశ్వంత్ తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్నారు.

## మమతపై వ్యాఖ్యలు.. మాజీ జడ్జి గంగోపాధ్యాయ ప్రచారంపై ఇసి బ్యాన్



**కోలకత్తా, మే 21:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై చేసిన వ్యాఖ్యలకు గాను కలకత్తా హైకోర్టు మాజీ జడ్జి గంగోపాధ్యాయను ఎన్నికల కమిషన్ మందలించింది. 24గంటలపాటు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈ గడువు మంగళవారం సాయంత్రం 5గం.ల నుంచి ప్రారంభమవుతుందని తెలిపింది. ప్రచార సభల్లో మాట్లాడేటపుడు జాగ్రత్తగా మాట్లాడాలని గంగోపాధ్యాయ ఎన్నికల సంఘం సూచించింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను దృష్టిలో ఉంచుకోవాలని హెచ్చరించింది. నీ రేటెంత అని మమతా బెనర్జీని ఉద్దేశించిన గంగోపాధ్యాయ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. గంగోపాధ్యాయ ప్రస్తుతం వెస్ట్ బెంగాల్‌లోని టమ్లుక్ పార్లమెంట్ నియోజక వర్గం నుంచి బీజేపీ తరఫున ఎన్నికల బరిలో ఉన్నారు. కలకత్తా హైకోర్టు జడ్జి పదవికి రాజీనామా చేసిన మరీ గంగోపాధ్యాయ బీజేపీలో చేరి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

## తమిళ ప్రజలను కించపరుస్తున్న మోడీ

### వివాదాస్పద వ్యాఖ్యలపై సిఎం స్టాలిన్ ఆగ్రహం



**చెన్నై, మే 21:** లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం తమిళనాడుకు వచ్చి ఇక్కడిప్రజలను పొగడ్తలతో ముంచెత్తిన మోడీ ఇపుడు ఒడిశాలో తమిళ ప్రజలనున కించపరిచారని ధ్వజమెత్తారు. మోడీ వ్యాఖ్యలు ఆభగవంతుడితోపాటు తమిళ ప్రజలను కించపరిచేలా ఉన్నాయని స్టాలిన్ మండిపడ్డారు. ప్రధాని ద్వంద్వ వైఖరి స్పష్టం అయిందన్నారు. కేవలం ఓట్లు పొందేందుకే ప్రధాని ఆరోపణలుచేస్తున్నారని అన్నారు. ప్రధాని వైఖరినిప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని ఆయన అన్నారు. ఒడిశాలోని పూరీ జగ న్నాథ స్వామి ఆలయంలో ఉన్న రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదని, అవి ఒడిశానుంచి తమిళనాడుకు చేరుకున్నాయని ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారంలో తమిళనాడుపై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీసాయని, ఎక్కడకు వెళితే అక్కడ ప్రజలను ఆకర్షిం చేందుకు ఇతర రాష్ట్రాల పౌరులపై మోడీ లేనిపోని విమర్శలు చేస్తున్నారని, ఇదంతా ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనని మండిపడ్డారు. ఆలయంలోని నిధిని తస్క రించారని తమిళ ప్రజలను ఎలా కించ పరుస్తారని ప్రశ్నించారు. దేశ నాయకుడంటే అన్ని రాష్ట్రాల ప్రజలమధ్య సోదర భావాన్ని పెంపొందించేందుకు ప్రయత్నించాలని ప్రధాని మాత్రం విద్వేషపూరిత ప్రసంగాలతో శతృత్వాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.



# మనవడికి పుట్టువెంట్రుకలు మొక్కులు

## - తిరుమలలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** మనవడికి పుట్టువెంట్రుకలు మొక్కులు తీర్చుకోవడానికి తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబం మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు తిరుమలలో రచన విశ్రాంతి గృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సాదర స్వాగతం పలికారు. మనవడికి పుట్టువెంట్రుకల మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఉదయం స్వామివారిని విఐపి బ్రేక్ దర్శనంలో రేవంత్‌రెడ్డి కుటుంబం దర్శించుకుని స్వామివారి ఆశీస్సులందుకోనున్నారు. తిరుమలకు చేరుకునే ముందు ఆయన హైదరాబాద్ నుండి విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డుమార్గంలో వచ్చారు.

# ఇసి అనుమతితో ఉపాధి పనులు ప్రారంభించండి : సిఎస్

**విజయవాడ, మే 21, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈసి అనుమతి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధిహామీ పనులు పెద్దఎత్తున ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వెలగపూడి సచివాలయం నుండి జిల్లాకలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఉపాధిహామీ, స్వచ్ఛభారత్‌తో అనుసంధానించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఉపాధిపనులకు సీజన్ అని తక్షణమే పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేసామని ఉపాధిహామీ, స్వచ్ఛభారత్ అనుసంధానంతో వీటికి సోక్‌పిట్‌లు నిర్మించాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో వాటర్ కన్జర్వేటివ్ పనులకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై కలెక్టర్‌లతో సమీక్ష జరిపారు. ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో సమస్యలు లేవని, విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా సరఫరాలో అవాంతరాలు వస్తే యుద్ధప్రాతిపదికన వాటిని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. తాగునీటి సరఫరా, ఉపాధిపనులపై ఆశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ మాట్లాడుతూ రూ.951కోట్ల ఖర్చుతో సోక్‌పిట్‌ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా వేసవి కార్యాచరణ ప్రణాళిక ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తీవ్ర నీటియద్దడి ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేస్తున్నామన్నారు.

ఈసమావేశంలో పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ కె.కన్నబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్సీ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ప్రభుత్వంతో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కారం :మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో** ఉపాధిహామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటికీ త్వరలో పరిష్కారం చూపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామం నుంచి ఆమె తన పొలానికి వెళ్తున్న సమయంలో దారి మధ్యలో ఉపాధిహామీ కూలీలు పని చేయడాన్ని గమనించారు. వెంటనే అక్కడ ఆపి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కష్టనష్టాలపై చాలా సేపు మాట్లాడారు. అక్కడ కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రతిరోజు తమకు పనులు కల్పించడం లేదని కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని వారు సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె మాట్లాడుతూ.. మరో 15 రోజుల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది ఖచ్చితంగా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే కాకుండా కూలీ కూడా గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# గొల్లప్రోలులో దారి దోపిడీ!

## - కూరగాయల వ్యాపారిని బెదిరించి రూ.5వేలు దోచుకున్న దుండగులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 21, ప్రభాతవార్త :** గొల్లప్రోలు పట్టణ శివారు జగనన్న కాలనీ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున కూరగాయల వ్యాపారిని అటకాయించిన దుండగులు వ్యాపారిని బెదిరించి అతని వద్ద ఉన్న 5 వేల రూపాయలు నగదు దోచుకుని పోయారు. స్థానికులు, బాధితులు కథనం ప్రకారం...గొల్లప్రోలుకు చెందిన రెడ్డి సురేష్ కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల సురేష్ జగనన్న కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు. జీవనోపాధి కోసం కూరగాయలు అమ్ముకునే సురేష్ యధా ప్రకారం తెల్లవారుజామున కూరగాయలు కొనుగోలు చేసేందుకు రూ.5వేల నగదు తీసుకుని ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై హోల్‌సేల్ దుకాణం వద్దకు వెళుతున్నాడు. మోటార్ సైకిల్ బాంబుల షెడ్డు సమీపంలో గల ఏలేరు కాలువ వద్దకు వచ్చే సరికి 6 మంది దుండగులు రహదారిపై నిలబడి సురేష్‌ను అడ్డుకున్నారు. బండి స్టాండ్ వేసే లోపులో దుండగులు కూరగాయలు వ్యాపారి సురేష్‌పై దాడి చేసి కాళ్లు, చేతులు కదలకుండా పట్టుకుని అతని జేబులో గల రూ.5వేల రూపాయల నగదును బలవంతంగా లాక్కున్నారు. వ్యాపారి చేతులు రెండు వెనక్కి విరిచి పట్టుకోవడం, దుండగులతో పెనుగులాడటంతో సురేష్‌కు శరీరంపై కొన్నిచోట్ల గాయాలయ్యాయి. ఎవరికైనా ఈ విషయం చెప్తే చంపేస్తామని బెదిరించిన దుండగులు దోచుకున్న సొమ్ముతో పరారయ్యారని లబోదిబోమంటూ స్థానిక విలేఖరుల వద్ద బోరుమన్నాడు. దుండగులు వయస్సు 20 నుండి 25 సంవత్సరాలు లోపు ఉంటుందని వ్యాపారి తెలిపాడు. దొంగల్లో ఒకరికి చెవులకు పోగులు ఉన్నట్లు వివరించాడు. గొల్లప్రోలులో ఎప్పుడూ వారిని చూడలేదన్నాడు. పట్టణ శివారులో గల జగన్ కాలనీ రహదారి రాత్రి 9గంటలు దాటితే నిర్మానుష్యంగా మారడం చోరీలకు అనువుగా ఉండటంతో దుండగులు ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. దీంతో గడిచిన కొంతకాలంగా ఈ రహదారిపై దొంగలు దారి కాసి దోపిడీలు చేస్తుండటంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. గడిచిన కొంతకాలం క్రితం పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ట్యూషన్‌కి వెళ్లి తిరిగి జగన్ కాలనీకి వెళ్తుండగా కొంతమందది దుండగులు విద్యార్థిని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. అయితే విద్యార్థిని చాకచక్యంగా అగాంతకుల బారి నుండి తప్పించుకున్నట్లు తెలిపారు. అలాగే కొన్ని రోజుల క్రితం ఇదే రహదారిపై దొంగలు ధాన్యం వ్యాపారి వద్ద నుండి సుమారు 25వేల రూపాయలు దోచుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలో

గడిచిన కొంతకాలంగా పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్ళు మాయం కావడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాప్రమాణాల మెరుగుకు కృషిచేయాలి : డాక్టర్ జోసెఫ్ ఇమ్మానుయేల్

**విజయవాడ, మే 21, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుకు విద్యాశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు కృషిచేయాలని సిఐఎస్‌సిఈ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మానుయేల్ పిలుపునిచ్చారు. జాతీయ విద్యా విదానం(2020) పై హైదరాబాద్‌లోని హబ్సిగూఢ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో మంగళవారం సిఐఎస్‌సిఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జోసెఫ్ జాతీయ విద్యావిధనం 2020 గురించి వివరించారు. భవిష్యత్ విద్యను రూపొందించటంలో జాతీయ విద్యావిధానం కీలక పాత్రను ఆయన వివరించారు. సమగ్ర అభివృద్ధి, నూతన భోధనా పద్దతులను ప్రోత్సహించటానికి ఎన్ఈపి 2020 మార్గదర్శకాలను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంత సిఐఎస్‌సీఈ పాఠశాల ప్రాంతీయ కార్యదర్శి యు.ఏ.సుందరి విద్యా ప్రమాణాల మెరుగు పరచటానికి జరుగుతున్న కృషిపై అభిప్రాయం వ్యక్త చేసారు. డిప్యూటి కార్యదర్శి డాక్టర్ సంగీత భాటియా ప్రసంగించగా, సిఐఎస్‌సీఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ అభిప్రయాలను

# రవాణా శాఖకు కాసుల పంట

## టిజి ఫ్యాన్సీ నంబర్లకు భారీగా డిమాండ్

## ఒక్క రోజులోనే రూ.43 లక్షలకుపైగా ఆదాయం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు భారీగా ఆదాయం సమకూరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న వాహనాల రిజిస్ట్రేషన్‌ను టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చింది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై టీఎస్‌గా ఉన్న అన్ని పేర్ల స్థానంలో టీజీగా మార్చాలని అందులో స్పష్టం చేశారు. దీంతో రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఫ్యాన్సీ నెంబర్ల విక్రయాలు ప్రారంభించారు.

టీజీ పేరుతో కేటాయించిన ఫ్యాన్సీ నెంబర్లను వాహనదారులు రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. ముఖ్యంగా ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో ల్యాండ్ క్రూయిజర్ వాహనానికి టీజీ 09 9999 నంబర్‌ను రూ.25.50 లక్షలకు అమ్ముడైంది. అలాగే, టీజీ 09ఏ 0006కు రూ.2.76 లక్షలు, టీజీ 09 ఏ 0005కు రూ.1.80.200కు ధర పలికింది. అలాగే, టీజీ 09ఏ 0019కు రూ.1.20.019, టీజీ 09 9799కు రూ.1,116,111కు వాహనదారులు భారీ ఎత్తున చెల్లించికొనుగోలు చేశారు. తెలంగాణ స్టేట్‌కు సంక్షిప్త పదంగా ఇప్పటి వరకు వాడుతున్న టీఎస్‌ను టీజీగా మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల నేమ్ బోర్డులపై టీజీకి బదులుగా టీఎస్ అని రాయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్లు, లెటర్ హెడ్స్, అధికారిక పత్రాల్లో ఇకపై టీఎస్‌కు బదులు టీజీనే వాడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలోనే అన్ని ప్రభుత్వ సంస్థలు ఇప్పటి వరకు టీఎస్‌కు బదులుగా టీజీ అని రాస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పేరును టీజీఎస్‌పీడీసీఎల్‌గా మార్చారు. అయితే, తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పిఎస్‌సి) గా కొనసాగుతుండగా, దీనిని ఇకపై టీజీపీఎస్‌సిగా మార్చనున్నారు. మరికొద్ది రోజుల్లోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

# అంబేద్కర్ లేకుంటే నెహ్రూ రిజర్వేషన్లు సైతం ఇచ్చేవారు కాదు!

## తూర్పు చంపారణ్ ఎన్నికల ర్యాలీలో మోడీ ధ్వజం

**తూర్పుచంపారన్ (బీహార్), మే 21:** స్వాతంత్ర్యం తర్వాత మొట్టమొదటిప్రధానిఅయిన జవహర్‌లాల్ నెహ్రూ ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ లేకపోతే రిజర్వేషన్లు కూడా ఇచ్చేవారు కాదని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తోందని, ఎస్సీ ఎస్టీ ఒబిసిల రిజర్వేషన్లను లాక్కొని వాటిని వోట్‌జీహాద్‌లో పాల్గొనే వర్గాలకు పంచాలని చూస్తోందని పేర్కొన్నారు. ఆనాడు అంబేద్కర్ లేకపోతే నెహ్రూ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కూడా అంగీకరించేవారు కాదని అన్నారు. ఇండియా కూటమి అవినీతి, బుజ్జగింపు రాజకీయాలకేంద్రంగా మారిందని, సనాతనధర్మ వ్యతిరేక దృక్పథంతో నడుస్తోందని, జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇండీ కూటమి నేతలు ఖంగు తింటారని అన్నారు. ప్రధాని తన ప్రసంగంలో రాహుల్‌గాంధీ, అఖిలేష్‌యాదవ్, తేజస్వియాదవ్‌లపై పరోక్ష విమర్శలు చేసారు. ఈ యువరాజులందరూ వెండి స్పూన్లతోనే పుట్టారని ఛలోక్తులు విసిరారు. ఇండియా కూటమి పాపాలతో దేశం ముందుకు వెళ్లేది కాదని, టుక్డేటుక్డే గ్యాంగ్ కారణంగా అభివృద్ధి కనుమరుగయి అవినీతి రాజ్యమేలుతుందని విమర్శించారు. మొదటి విడత ఎన్నికల్లోనే ఇండియా కూటమి పని అయిపోయిందని ఆతర్వాత వివిధ దశల్లో జరిగిన ఎన్నికల్లో కూడా ఇండియా కూటమి పని అయిపోయిందన్నారు. మిగిలిన రెండువిడతల్లోకూడా ఇదే ధోరణి కనిపిస్తుందని, జూన్ నాల్గవ తేదీ ఓట్లు లెక్కించిన తర్వాత ఫలితాల్లోనే తేలిపోతుందని విపక్ష కూటమికి పెద్ద షాక్ ఇస్తుందని అన్నారు. సంక్షేమపపథకాల అమలులో తనపై చేస్తున్న విమర్శలకు మోడీ ఘాటుగా స్పందించారు. స్విస్ బ్యాంకుల్లో అవినీతి సొమ్మును దాచుకున్న నేతలకు పేదల కష్టాలు ఎక్కడ తెలుస్తాయన్నారు. నిరుపేదగానే ఎదిగిన తాను పేదల కష్టాలు



తెలుసుకాబట్టే వారికి కేటాయించిన పథకాలు వారికే అందాలని కృషిచేస్తున్నట్లు తెలిపారు. జంగిల్‌రాజ్ నడిపిన ఆటవికరాజు ఎన్నికల తర్వాత తనకు విశ్రాంతి ఇస్తారని చెపుతున్నారని, కాంగ్రెస్‌యువరాజు కూడా తన కళ్లల్లో కన్నీరు చూడాలని తహతహలాడుతున్నారని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా తమ నినాదాల్లో నాగొయ్యి నేనే తవ్వుకుంటున్నానని నినాదాలుచేస్తున్నారని అన్నారు. వీరికి యుపిలో మరో కౌంటర్‌పార్ట్ యువరాజు కూడా ఉన్నారని అఖిలేష్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. తాను జీవిత చరమాంకానికి చేరుకున్నానని అందుకే వారణాసినుంచి పోటీ చేస్తున్నట్లు చెపుతున్నాడని, వెండిస్పూన్లతో బతికిన వారికి పోరాటాల గురించి ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. అయోధ్య రామమందిర ఆహ్వానాన్ని తిరస్కరించిన నాయకులు ఒక అవినీతి నేత ఇంట్లో భోజనానికి మాత్రం తహతహలాడారని మోడీ రాహుల్ నుద్దేశించి పరోక్షవిమర్శలుచేసారు. బీహార్‌లోని తూర్పుచంపారన్ మహాత్మాగాంధీ కర్మభూమి వంటిదని అక్కడే తాను జన్మించానని మోడీ చెప్పారు. అధికారంలోకి వచ్చీరావడంతోనే ఒక కుటుంబ శ్రేయస్సుకోసమే గాంధీ కుటుంబ నేతలు పాటుపడ్డారని అన్నారు. కాంగ్రెస్ వదిలివెళ్లిన గుంతలన్నీ తానుఈ పదేళ్ల కాలంలో పూడ్చి వేసానని వచ్చే ఐదేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ఆదిశగానే కృషిచేస్తానన్నారు. గ్రామీణమహిళలకు అవసరమైన కీలక మౌలిక వసతులు కల్పించేందుకే తాను కృషిచేస్తానన్నారు.

# భారీ వృక్షం కూలి భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు



బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రి వద్ద చెట్టు కూలి భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 21, ప్రభాతవార్త:** చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన దంపతులపై ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న భారీ వృక్షం విరిగి పడడంతో భర్త అక్కడికక్కడే మృతి చెందడంతో భార్య తీవ్రగాయాలపాలైన సంఘటన బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు,

## చికిత్సకు ఆస్పత్రిలోకి వెళ్తుండగా దుర్ఘటన

ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం.. తూం కుంటలో నివాసం ఉంటున్న రవీందర్ (54), సరళా దేవి(52) భార్యభర్తలు కాళ్లనొప్పులు తీవ్రంగా ఉండడంతో చికిత్స కోసం మంగళవారం ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి వచ్చారు. వాహనాన్ని చెట్టుకింద పార్కుచేసి వెళ్తున్న సమయంలో అకస్మాత్తుగా భారీ వృక్షం విరిగి పడడంతో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా, సరళాదేవి తీవ్రగాయాల పాలైంది. ఆమెను చికిత్సనిమిత్తం తరలించగా రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలపాలైన సరళాదేవి బొల్లారంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తున్నది. ఈ ఘటన మూలంగా ఆస్పత్రికి వచ్చిన రోగులు, చట్టుప్రక్కల వారు ఆందోళనకు గురయ్యారు.

# కవితపై ఇడి దాఖలు చేసిన చార్జిషీటుపై ముగిసిన విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 21:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌పై మంగళవారం విచారణ ముగిసింది. ఈడీ దాఖలు చేసిన ఏడవ సప్లిమెంటరీ చార్జిషీట్‌పై ప్రత్యేక న్యాయస్థానం విచారణ జరిపింది. 8వేల పేజీలతో కూడిన చార్జిషీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఎమ్మెల్సీ కవిత సహా 5 మంది నిందితులపై ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై వాదనల అనంతరం తుది ఉత్తర్వులను ఇవ్వకుండా కోర్టు వాయిదా వేసింది. ఈనెల 29న ఉత్తర్వులు వెలువరించనున్నట్లు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి కావేరి బవేజా తెలిపారు. మరోవైపు ఈ కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌పై ఈనెల 28న వాదనలు మొదలు కానున్నాయి.

# 31 వరకూ సిసోడియా కస్టడీ పొడిగింపు

## బెయిల్ అభ్యర్థన తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 21:** ఆప్ ప్రభుత్వంలోని మాజీ డిప్యూటి సీఎం మనీష్ సిసోడియా బెయిల్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించి ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిసోడియా తనకు బెయిల్ఇవ్వాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేసుకున్నారు. జస్టిస్ స్వరణ కాంత శర్మ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ప్రాసిక్యూషన్ పరంగా డాక్యుమెంట్లుదాఖలుకు ఎలాంటి జాప్యం లేదని, అయితే ఇపుడు నిందితులుగా నమోదయిన వ్యక్తులు వారు దాఖలుచేసిన పత్రాలను భౌతిక పరిశీలన జరగాలని కోరుతున్నారని, ఈడీ, సిబిఐల పరంగా ఎలాంటి పొరపాట్లు ఉన్నట్లు కనిపించలేదని హైకోర్టు స్పష్టంచేసింది. ఇదిలా ఉంటే ఢిల్లీకోర్టు మనీష్ సిసోడియా మనీలాండరింగ్‌కేసులో జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. గత ఏడాది మార్చినెలలో ఈడీ అధికారులు మాజీ డిప్యూటి సిఎంను అరెస్టు చేసారు. అంతకుముందే సిబిఐ సిసోడియాను అరెస్టు చేసింది. అప్పటినుంచి జ్యుడిషియల్ కస్టడీలోనే ఉన్న సిసోడియా కస్టడీని ఈనెల 31వ తేదీ వరకూ పొడిగించింది. సిబిఐ, ఈడీ రెండుకేసుల్లోను ప్రస్తుతం సిసోడియా జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

# దొడ్డు ధాన్యానికీ బోనస్ డిమాండ్

- రాష్ట్రంలో 70 శాతం ఇదే సాగు
- అంతంత మాత్రంగానే సన్నాలు
- రూ.500 బోనస్ 30 శాతం మందికే లబ్ధి
- నష్టపోతున్న అత్యధిక మంది అన్నదాతలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న రకం ధాన్యానికే బోనస్ ఇవ్వాలని రైతుల్లో డిమాండ్ పెరుగుతోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అత్యధిక మంది అన్నదాతలు నష్టపోతున్నారు. క్వింటాలుకు 500 రూపాయల బోనస్‌ను వచ్చే ఖరీఫ్ సీజను నుండి సన్న రకాలకు వర్తింప చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

సన్న రకం ధాన్యం సాగుతో రైతులకు పెట్టుబడి ఎక్కువ కావడమే కాకుండా తెగుళ్లు తదితర కారణాలతో దిగుబడి కూడా తగ్గి నష్టాలు వస్తున్నాయని, దీంతో వాటిని వేసేందుకు ముందు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే అటువంటి రైతులు సన్నాలను సాగు చేసేందుకు వీలుగా బోనస్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని మిగిలిన వరి పండించే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కాగా లావు (దొడ్డు) రకాలను పండించే వరి రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. తెలంగాణలో ముఖ్యంగా వానాకాలం (ఖరీఫ్)లో కంటే యాసంగి (రబీ) సీజనులో అత్యధికంగా దొడ్డు రకాలనే రైతులు సాగు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ రకాలను పండించడంతో తెలంగాణలో దొడ్డు రకాలను సాగు చేసే రైతులకు కష్టకాలం తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రతీ సీజనులోనూ తెలంగాణలో దొడ్డు రకమే ఎక్కువగా పండిస్తున్నారు. సన్నాల సాగు నామమాత్రంగానే ఉంటుంది. దొడ్డు రకాల బియ్యాన్ని నిత్యాహారానికి తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా వినియోగిస్తారు.

తమిళనాడు, కేరళలో దొడ్డు రకం వరి వంగడాల సాగు విస్తీర్ణం పెరుగుతున్నందున తెలంగాణలో పండే ఈ రకం ధాన్యానికి డిమాండ్ తగ్గుతోంది. మరోపక్క రాష్ట్రంలో ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో 1.20 కోట్ల ఎకరాల్లో వరి సాగవుతోంది. తద్వారా కోటి టన్నులకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఈ కోటి టన్నులకు బోనస్ ఇస్తే ఏటా దాదాపు 5 వేల కోట్ల రూపాయలకు పైగా రైతులకు చెల్లించాల్సి ఉంటుంది. ఇంత పెద్ద భారం భరించేందుకు సర్కార్ ముందుకు వచ్చే పరిస్థితి లేదని ఆర్థిక శాఖ అధికారులే అంటున్నారు. అందుకనే రాష్ట్రంలో అంతంత మాత్రంగా ఇంచుమించు 30 శాతం మేర సాగు చేసే సన్నాలకు బోనస్ ఇచ్చినట్లయితే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో సరిపోతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో యాసంగి సీజనులో 15 శాతం లోపు సన్నాలు నాటుతుండగా, మిగిలిన 70 శాతం దొడ్డు రకాలు సాగవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అదే వానాకాలంలో 27 నుండి 33 శాతం లోపు మాత్రమే సన్నాలు సాగు చేస్తున్నారు. దీంతో దొడ్డు రకం వరి సాగు చేసే రైతులకు అన్యాయం జరుగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జూన్ 28న ఇరాన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు

**టెహ్రాన్, మే 21:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో ఘోర దుర్మరణం పాలవడంతో ఇపుడు ఇరాన్ అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. పాలనా యంత్రాంగం కుంటుపడకుండా ఉండేందుకుగాను తాత్కాలిక అధ్యక్షుడుగా ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను నియమించింది. తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బర్ జ్యూడీషియరీ చీఫ్ ఘోలా మొహస్సేన్ మెహిసేనీ ఎజేయ్, పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఖర్ ఖాలిబాఫ్, న్యాయవ్యవహారాలుచూస్తే ఉపాధ్యక్షుడు మహ్మద్ దెహ్‌ఖాన్ వంటిప్రతినిధులు సమావేశం అయ్యారు.

ఇరాన్ రాజ్యాంగ మండలి, అంతర్గత వ్యవహారాల మండలి సభ్యులుసైతం ఈ భేటీలోపాల్గొని సమగ్ర చర్చలుజరిపారు. వచ్చే జూన్‌నెల 28వ తేదీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఈ భేటీలోన ఇర్ణయించారు. అంతకుముందు సుప్రీం నేత అయతొల్లాఖొమైనీ ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను తాత్కాలికఅధ్యక్షుడుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం తాత్కాలికఅ ధ్యక్షుడు అధ్యక్ష ఎన్నికలు పూర్త య్యేంతవరకూ పదవిలో ఉంటారు. కొత్త అధ్యక్షుడి ఎన్నిక తాత్కాలిక అధ్యక్షుడు నియామకం జరిగిన 50 రోజుల్లోపు పూర్తి కావాల్సి ఉంది. ఇందు కోసమే ఇపుడు అధ్యక్షుడు మొఖ్బెర్ 14వ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.

కార్యనిర్వాహక కమిటీలు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, ఎన్నికల ప్రచారాలు వంటి వాటికోసం ప్రత్యేక కమిటీలు కూడా వేస్తున్నారు. ఈనెల 30వ తేదీనుంచి జూన్3వ తేదీవరకూ పోటీచేసే అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ఉంటుంది. ఎన్నికల ప్రచారం వచ్చేనెల 12నుంచి 27వ తేదీవరకూ అనుమతిస్తారు. 28వ తేదీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఆ తర్వాత ఓట్లను లెక్కించి విజేతను ప్రకటిస్తారు. ఇదిలా ఉండగా సాయుధ దళాల చీఫ్‌ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మహ్మద్ బఘేరికి అధ్యక్షుడు రైసీ, విదేశాంగమంత్రి ఇతర అధికారులు మృతికి గల కారణాలపై దర్యాప్తును అప్పగించారు.

హెలికాప్టర్ ప్రమాదానికి గల కారణాలు, కుట్రకోణంపైనా దర్యాప్తు చేయాలని తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బెర్ ఆర్మీ చీఫ్‌ఆఫ్ స్టాఫ్‌ఉ ఆదేశించారు. దివంగతరైసీ అంతిమ యాత్ర దక్షిణ ఖొరాసన్ ప్రావిన్స్‌లో గురువారం నిర్వహిస్తారని,

అదేరోజు ఆయన సొంత పట్టణం మష్హాద్‌లో ఆయన అంత్యక్రియలను పూర్తి చేస్తారని అధ్యక్షుడు మొఖ్బెర్ తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా దేవాలయాల అభివృద్ధి

## దేవాదాయ శాఖ ఉన్నత సమీక్షలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆక్రమణలకు గురైన దేవాలయ భూములను స్వాధీనం చేసుకునే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఆక్రమణలకు గురైన దేవాలయాల స్వాధీనానికి ఇప్పటికే పటిష్ట చర్యలు చేపట్టామనీ, వీలైనంత త్వరగా జియో ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బొగ్గుల కుంటలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రి సురేఖ ఆ శాఖపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, డిప్యూటీ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లు, ప్రధాన ఆలయాల ఇఒలు, బ్రాహ్మణ పరిషత్ అడ్మినిస్ట్రేటర్ నర్సింహామూర్తి పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దేవాలయ భూవివాదాల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతోపాటు త్వరితగతిన పరిష్కారానికి సమర్థులైన న్యాయ నిపుణులను నియమించుకోవాలని సూచించారు.



## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో జ్యోతిక జట్టుకు గోల్డ్

**ఢిల్లీ:** ఆసియా రిలే ఛాంపియన్‌షిప్ ప్రారంభ ఎడిషన్‌లో ఇండియా ఇమిక్స్‌డ్ 4న400 రిలే టీమ్ నేషనల్ రికార్డు బ్రేక్ చేస్తూ గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. కానీ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత మార్కును మాత్రం అందుకోలేకపోయింది. తెలుగమ్మాయి దండి జ్యోతిక ప్రీ, మహ్మద్ అజ్మల్, అమోజ్ జాకబ్, సుభా వెంకటేశన్‌తో కూడిన ఇండియా టీమ్ 3 నిముషాల 14.12 సెకండ్లతో రేసును పూర్తి చేసి టాప్ ప్లేస్ సాధించింది. ఈ క్రమంలో గత ఏడాది ఆసియా గేమ్స్‌లో 3:14:34 సెకన్ల టైమింగ్‌తో నెలకొల్పిన నేషనల్ రికార్డును బ్రేక్ చేసింది. శ్రీలంక 3:17.00 సెకన్లతో సిల్వర్ పతకాన్ని గెలుపొందగా, వియత్నాం 3:18.45 సెకన్లతో బ్రాంజ్ గెలిచింది. వరల్డ్ అథ్లెటిక్స్ రోడ్ టు పారిస్ జాబితాలో ప్రస్తుతం ఇండియా 21వ స్థానంలో నిలిచింది. టాప్ 16లో నిలిచిన జట్లే పారిస్‌కు అర్హత సాధిస్తాయి.





## ప్రపంచ విజేతగా తెలంగాణ అమ్మాయి

### వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో దీప్తికి గోల్డ్

**ఢిల్లీ:** తెలంగాణ అమ్మాయి పరుగుల ప్రపంచాన్ని జయించింది. దేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వీధుల్లో రెపరెపలాడేలా చేసింది. వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. విశ్వ వేదికపై మెరుపు వేగంతో పరుగులు పెట్టిన ఆమె వరల్డ్ రికార్డును కూడా బద్దలు గొట్టింది. జపాన్‌లోని కోబ్ నగరంలో జరిగిన టీ 20 కేటగిరీ విమెన్స్ 400 మీటర్ల ఫైనల్లో దీప్తి 55.07 సెకండ్లతో వరల్డ్ రికార్డు టైమింగ్‌లో టాప్ ప్లేస్ సాధించింది. ఈ క్రమంలో గత ఏడాది పారిస్‌లో అమెరికాన్ బ్రెనా క్లార్క్ 55.12 సెంకడ్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును దీప్తి బ్రేక్ చేసింది. ఈ టీ 20 కేటగిరీలో టర్కీ అథ్లెట్ ఐసెల్ ఓండెర్ 55.19 సెకన్లు, ఈక్వెడార్‌కు చెందిన లిజాన్సెలా అంగులో 56.68 సెకన్లలో సిల్వర్, బ్రాంజ్ గెలిచారు. కాగా మెన్స్ ఎఫ్ 56 కేటగిరీ డిస్కస్ త్రోలో ఇండియా అథ్లెట్ యోగేశ్ కతునియి 41.80 మీటర్లతో సిల్వర్ గెలిచాడు. మెన్స్ షాట్‌పుట్ ఎఫ్ 34 క్లాస్‌లో భాగ్యశ్రీ జాదవ్ 7.56 మీటర్లతో స్విల్ ఖాతాలో వేసుకుంది.

# నాకౌట్‌లోనూ అదరగొట్టేనా?

### నేడు రాజస్థాన్‌తో బెంగళూరు హైటెన్షన్ మ్యాచ్

### ఐపిఎల్ టైటిల్ పైనే రాయల్ ఛాలెంజర్స్ దృష్టి

### గత ఎలిమినేటర్ మ్యాచ్‌ల్లో ఆర్‌సిబి ట్రాక్ రికార్డులివే




**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇప్పుడదో చరిత్ర సృష్టించిన టీమ్. అటువంటి బెంగుళూరు జట్టు గత 16 సీజన్ల నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్ కోసం ఎదురు చూస్తోంది. ఈ సీజనులో కూడా ప్రారంభం నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టైటిల్ కోసం పోటీలో ఉంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తర్వాత పురుషుల జట్టు కూడా అగ్రస్థానానికి చేరుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే అదేమీ జరగ లేదు. తొలి మ్యాచ్‌లోనే చెన్నై సూపర్ కింగ్స్ ఓటమి చవి చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ గెలిచి మళ్లీ విన్నింగ్ ట్రాక్‌లోకి వచ్చేందుకు ప్రయత్నించింది. కానీ వరుసగా ఆరు పరాజయాలు ఎదురయ్యాయి.

దీంతో బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని ఎవరూ ఊహించ లేదు. అయితే గోడకు కొట్టిన బంతిలా రాయల్ ఛాలెంజర్స్ గట్టిగా తిరిగొచ్చింది. వరుస విజయాలతో అనూహ్యంగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మూడు సార్లునఫైనల్ ఆడింది. మొత్తం 16 ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోలన 14 సార్లు ప్లే ఆఫ్స్‌లు ఆడే అవకాశం లభించింది. అలాగే మూడు ఎలిమినేటర్ మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఐపీఎల్ 2020లో రాయల్ ఛాలెంజర్స్ మొదటిసారి ఎలిమినేటర్ రౌండ్‌కు చేరకుకుంది. నాలుగో స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో అప్పుడు బెంగుళూరు ఆడింది. అయితే 6 వికెట్ల తేడాతో ఆ మ్యాచ్‌లో బెంగుళూరు ఓడిపోయింది. ఆ తర్వాత 2021లో మళ్లీ ఎలిమినేటర్ రౌండ్‌లో చోటు దక్కించుకుంది. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కలలపై నీళ్లు చల్లింది.

2022లో మూడోసారి రాయల్ ఛాలెంజర్స్ ఎలిమినేటర్ రౌండ్‌లోకి ప్రవేశించింది. ఆ సమయంలో లక్నో సూపర్ జెయింట్‌ను ఓడించి రెండో క్వాలిఫయర్ రౌండ్‌కు చేరుకుంది. కానీ అక్కడ రాజస్తాన్ రాయల్స్ చేతితో ఓడిపోయింది. ఈ విధంగా ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ ఇప్పటికి మూడు సార్లు ఎలమినేటర్ దశకు చేరుకుంది. కానీ ఈ సారి బెంగుళూరు జట్టు ఫామ్ చూస్తుంటే చరిత్ర చెరిపేసే అవకాశం ఉందనే చర్చ క్రికెట్ అభిమానుల్లో జరుగుతోంది.

వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్‌కు చేరుకునే పరిస్థితి లేకుండా ఇంటి దారి పట్టే సమయంలో ఎవరూ ఊహించని విధంగా వరుసగా 6 మ్యాచ్‌లు గెలిచి ఎలిమినేటర్ రౌండ్‌కు చేరుకోవడం అనుకున్నంత ఈజీ కాదు. నెట్ రన్ రేట్ కూడా అంతే ముఖ్యమైంది. అన్ని ఒత్తిళ్లను అధిమించి మరీ రాయల్ ఛాలెంజర్స్ జట్టు పుంజుకుంది. ఇదే జోరు కొనసాగిస్తే ఐపీఎల్ టైటిల్‌ను ఈ సారి సాధించ అవకాశాలు ఉంటాయనేది వ్యక్తమవుతోంది.

## టీమిండియాలో శివమ్ ఔట్, రింకూ ఇన్!

### వరల్డ్ కప్ జట్టులో ఛేంజింగ్


**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియిర్ లీగ్, 17 వ సీజను మరో వారం రోజుల్లో ముగియనుంది. ఇదే సమయంలో జూన్ 2 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ ప్రారంభమవుతోంది. ఈ టోర్నీలో పాల్గొనే భారత్‌తో సహా ఇతర దేశాలు ఇప్పటికే తమ తమ జట్లును ప్రకటించాయి. అయితే ఈ టీమ్‌ల్లో ఏమైనా మార్పులు, చేర్పులు చేయదలచు కుంటే ఈ నెల 25 లోపుగా అందుకు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా జట్టులో స్వల్ప మార్పులు చేసేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు పూర్తవుతున్న తరుణంలో అందులో పెరఫార్మెన్స్‌ను ఆధారంగా చేసుకుని ఈ మార్పు చేయబోతున్నట్లు సమాచారం. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజన్‌లో ఫస్ట్ హాఫ్‌లో అదరగొట్టిన చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్



శివమ్ దూబే సెకెండ్ హాఫ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. స్పిన్నర్లు అద్భుతంగా ఎదుర్కొంటాడని పేరొందిన దూబే ఇప్పుడు అదే స్పిన్ బౌలింగ్ అతడి బలహీనతగా మారింది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి కోల్‌కతా నైట్ రైడర్స్‌కు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడడంతో ఏకంగా అతడికి టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే టీమిండియా జట్టులో సెలక్టర్లు చోటు కల్పించారు. అయితే వరల్డ్ కప్ టోర్నీకి ఎంపికైన తర్వాత అతడి ఆటతీరు పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు ఆడుతున్నది నిజంగా దూబేనేనా అన్నట్లుగా ఉంది. తొలి 9 మ్యాచ్‌ల్లో 172.4 స్ట్రైక్ రేట్‌తో 350 పరుగులు చేసిన దూబే, చివరి 5 మ్యాచ్‌ల్లో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు. తొలి 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 26 సిక్సర్లు బాదిన శివమ్ చివరి 5 మ్యాచ్‌ల్లో కేవలం 2 సిక్సర్లు మాత్రమే కొట్టాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన కీలక మ్యాచలో దూబే 15 బంతుల్లో కేవలం 7 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో టీ 20 ప్రపంచ కప్‌నకు ముందు శివమ్ దూబే ఫామ్ భారత్ జట్టు మేనేజ్‌మెంట్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్టును ఇప్పటికే ప్రకటించిన టీమిండియా సెలక్టర్లు ఈ నెల 25వ తేదీ లోపు ఇందులో మార్పులు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో రిజర్వ్ జాబితాలో ఉన్న రింకూ సింగ్‌కు ప్రధాన జట్టులోకి ప్రమోట్ చేసి మెయిన్ టీమ్‌లో ఉన్న శివమ్ దూబేకు స్టాండ్‌బై లిస్ట్‌లోకి డిమోట్ చేయనున్నట్లు వెల్లడవుతోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం రోజంతా ఒడుదుడుకుల్లో కొనసాగి చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ తొలిసారిగా 5 లక్షల కోట్ల డాలర్ల మార్కుకు చేరింది. భారతీయ కరెన్సీ ప్రకారం ఈ విలువ రూ.414.46 లక్షల కోట్లుగా ఉంది. 2023 నవంబరులో నాలుగు లక్షల కోట్ల డాలర్ల మార్కు అందుకున్న బిఎస్ఇ మార్కెట్ విలువ మంగళవారం మరో మైలురాయిని అందుకుంది. ఈ క్రమంలో ఉదయం నష్టాల్లో కొనసాగిన దేశీయస్టాక్‌మార్కెట్లు ముగింపు నాటికి నష్టాల నుంచి కోలుకుని ఫ్లాట్ ముగింపును చూశాయి. దీంతో సెన్సెక్స్ 53 పాయింట్లు నష్టపోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.05 పాయింట్లు లాభపడి 22,529.05 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 151 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి మాత్రం 199 పాయింట్ల మేర లాభాన్ని నమోదు చేసింది. ఈ క్రమం లో ఇంట్రాడేలో మెటల్ స్టాక్స్ ఉత్తమ పనితీరును కనబరిచాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.31గా ఉంది. ఎన్ఎస్ఇలో హిండాల్కో, కోల్ ఇండియా, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, సిప్లా, దివీస్ ల్యాబ్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బిపిసిఎల్, బ్రిటానియా, టెక్ మహీంద్రా, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఒఎన్‌జిసి, బజాజ్ ఫైనాన్స్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో నెస్లే ఇండియా, హీరో



మోటోకార్ప్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, ఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, విప్రో, బజాజ్ ఫిన్ సర్వ్, ఐటిసి, డాక్టర్ రెడ్డీస్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వెరిటాస్ ఐపిఒ లిస్టింగ్ భేష్

**ముంబై, మే 21:** వెరిటాస్ అడ్వర్టైజింగ్ ఐపిఒ మంగళవారం కంపెనీ షేర్లు ప్రీమియం ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఇన్వెస్టర్ల నుంచి కనిపించిన కొనుగోళ్ల కోలాహలంతో షేర్లలో విపరీతమైన లిస్టింగ్ ఉంది. వెరిటాస్ అడ్వర్టైజింగ్ షేర్లు మంగళవారం ఒక్కోటి రూ.275 వద్ద లిస్ట్ అయ్యాయి. వాస్తవానికి కంపెనీ ఇష్యూ గరిష్ట ధర రూ.114 కంటే ఇది 144 శాతం ప్రీమియం రేటు వద్ద మార్కెట్లోకి అడుగుపెట్టాయి. దీనికి తోడు లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు మార్కెట్లో కొనుగోళ్ల కోలాహలంతో 5శాతం పెరిగి ఇంట్రాడేలో గరిష్టంగా రూ.288.75 స్థాయికి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇ కేటగిరీలో మార్కెట్లోకి వచ్చిన ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం మే 13న తెరుచుకుంది. తాజా ఐపిఒ నుంచి కంపెనీ మార్కెట్ల నుంచి రూ.8.48 కోట్లను సమీకరించింది. ఇష్యూ మూడు రోజుల సమయంలో ఐపిఒ ఏకంగా 621.62 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపిఒ దరఖాస్తులను పరిశీలిస్తే, రిటైల్ ఇన్వెస్టర్లు 989.44 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 629.56 రెట్లు క్యూఐబి కేటగిరీ ఇన్వెస్టర్లు 102.41 రెట్లు ఐపిఒకు దరఖాస్తులు చేసుకున్నారు. 2018లో స్థాపించబడిన వెరిటాస్ అడ్వర్టైజింగ్



సంస్థ పూర్తి సేవ ప్రకటనల ఏజెన్సీ. ఇది బహుళ ప్లాట్‌ఫారమ్‌లలో విస్తృత శ్రేణి 360 డిగ్రీ మార్కెటింగ్ పరిష్కారాలను అందిస్తుంది. కంపెనీకి పశ్చిమ బెంగాల్, గౌహతి, షిల్లాంగ్‌లలో అడ్వైర్టైజింగ్ స్పేస్‌లు ఉన్నాయి. ఇది అరుదైన మీడియా యాజమాన్యంలోని మార్కెటింగ్, అడ్వర్టైజింగ్ ఏజెన్సీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. అలాగే కంపెనీకి ఢిల్లీ, ముంబై, పుణెలలో కూడా కార్యకలాపాలు ఉన్నాయి. కంపెనీ ఐపిఒ ద్వారా సేకరించిన సొమ్మును ఢిల్లీ, ముంబై, పుణె, పశ్చిమ బెంగాల్, అస్సోంలలో వ్యాపారాన్ని విస్తరించేందుకు వినియోగించాలని నిర్ణయించింది.

## అమెరికాలో భారత్ జనరిక్ మందుల హవా

**వాషింగ్టన్, మే 21:** ఇటీవల కాలంలో భారత్ అన్ని రంగాల్లో దూసుకుపోతున్న చిన్న పరిశ్రమల నుంచి భారీ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేసుకుంది. ఇందులో ముఖ్యంగా భారత జనరిక్ మెడిసిన్ తయారుచేస్తూ, మన దేశంలోని అన్ని రాష్ట్రాలకు అందుబాటులో ఉంచడమే కాకుండా ప్రపంచంలో అన్నిదేశాలకు ఎగుమతులు చేస్తుంది. ఇందులో భాగంగానే తక్కువ ధరకు జనరిక్ మందుల సరఫరాలో భారతీయ కంపెనీలు అమెరికాలో సత్తా చాటుతున్నాయి. 2022 సంవత్సరంలో అమెరికాలో రోగులు వినియోగించిన మొత్తం జనరిక్‌లో 47శాతం, భారత్‌కు చెందిన జనరిక్ కంపెనీలు తయారు చేసినవే ఉన్నట్లు నివేదికలు వెలువడ్డాయి. ముఖ్యంగా మానసిక రుగ్మతలు, హైపర్ టెన్షన్, లిపిడ్ రెగ్యులేటర్స్, యాంటీ అల్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులకు సంబంధించిన మందులు ఎక్కువగా అమెరికన్లు వాడుతున్నారు. దీంతో 2022లో యుఎస్ హెల్త్ డిపార్ట్‌మెంట్ 216 బిలియన్ డాలర్లను ఆదా చేయగలిగింది. అలాగే 2013 నుంచి 2022 మధ్యకాలంలో ఏకంగా 1.3 లక్షల కోట్ల డాలర్లను పొదుపు చేసినట్లు నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో భారత్‌లో తయారైన జనరిక్ మందులకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ దక్కిందని విశ్లేషకులు చెబుతున్నారు.



## అడ్డంగా బుక్కైన చాట్‌జిపిటి సిఇఒ

**వాషింగ్టన్, మే 21:** ఓపెన్ ఏఐ సిఇఒ, చాట్‌జిపిటి సృష్టికర్త శామ ఆల్ట్‌మన్ అడ్డంగా దొరికిపోయారు. ఇక చేసేది లేక తన చాట్‌జిపిటి స్కై వాయిస్‌ను నిలిపివేశారు. ఆపిల్ సిరి వాయిస్ అసిస్టెంట్, అమెజాన్ అలెక్సా వాయిస్ అసిస్టెంట్‌తరహాలో చాట్‌జిపిటి యూజర్లకు వాయిస్ అసిస్టెంట్ సేవల్ని అందించేందుకు సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ పనిచేస్తున్నారు. స్కై వాయిస్ పేరుతో తెచ్చే ఈ ఫీచర్‌లో ప్రముఖులు వాయిస్ వినిపిస్తుంది. మీకు ఎవరి వాయిస్ కావాలనుకుంటారో, దాన్ని సెలక్ట్ చేసుకుంటే చాట్‌జిపిటి సమాధానాల్ని టెక్స్ట్ కాకుండా వాయిస్ రూపంలో అందిస్తుంది. దీన్ని డెవలప్ చేసే సమయంలో శామ్ ఆల్ట్‌మన్, అద్భుతనటిగా, అత్యధిక పారితోషికం అందుకుంటున్న ఫీమేల్ యాక్టర్‌గా, హాలీవుడ్ నటిఎన్నో ప్రముఖ చిత్రాల్లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ స్కార్లెట్ జాన్సన్ వాయిస్‌ను వినియోగించారు. దీంతో తనని సంప్రదించకుండా తన వాయిస్‌ను కాపీ చేసి చాట్‌జిపిటి స్కైవాయిస్‌లో ఎలా విని యోగిస్తారంటూ స్కార్లెట్ జాన్సన్, ఓపెన్ ఏఐ సిఇఒపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఆరోపణలపై శామ్ ఆల్ట్‌మన్ స్పందించారు. కంపెనీని ప్రశ్నార్థకంలో పడేసే చాట్‌జిపిటఙ వాయిస్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో స్కై సిస్టమ్ వాయిస్



స్కార్లెట్ జాన్సన్‌ది కాదని, వేరే ప్రొఫెషనల్ నటికి చెందినదని తెలిపారు. తన వాయిస్‌ను ఓపెన్ ఏఐ కాపీ చేయడంపై స్కార్లెట్ జాన్సన్ మాట్లాడుతూ, ఓపెన్ ఏఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ చాట్‌జిపిటి వాయిస్ ఆప్షన్ కోసం గతేడాది సెప్టెంబర్‌లో నన్ను సంప్రదించారు. అయితే ఆ ఆఫర్‌ను నేను తిరస్కరించా. అయినప్పటికీ, ఆల్ట్‌మన్ తనలాగే వినిపించే 'చాట్‌జిపిటి 4.0 సిస్టమ్' కోసం నా ప్రమేయం లేకుండా నా వాయిస్‌ని ఉపయోగించుకున్నారు' అని ఆరోపించారు. అయితే స్కార్లెట్ జాన్సన్ వ్యాఖ్యల్ని ఆల్ట్‌మన్ ఖండించారు.

## వాణిజ్యం

## వొడాఫోన్ ఐడియా స్టాక్‌పై ఇన్వెస్టర్ల దూకుడు..

**ముంబై, మే 21:** టెలికంవ్యాపారంలో ఒకప్పుడు వెలుగువెలిగిన కంపెనీ ఐడియా, వొడాఫోన్‌లు. ప్రస్తుతం సంయుక్తంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న విషయం విదితమే. అంబానీ జియో దెబ్బకు కంపెనీ లాభాల నుంచి భారీ నష్టాల్లోకి కూరుకుపోయింది. ప్రస్తుతం కంపెనీకి నష్టాలు పెరుగుతున్నప్పటికీ, ఇన్వెస్టర్లు మాత్రం కంపెనీ షేర్లపై సానుకూల దృక్పథాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇటీవలే కంపెనీ నిధుల సేకరణ కోసం నిర్వహించిన ప్రయత్నాలకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన కూడా లభించింది. దీంతో కంపెనీ ఇతర పోటీదారులతో సమానంగా ఉండేందుకు దేశవ్యాప్తంగా తన 5జి సేవలను లాంచ్ చేసేందుకు నిధులను వెచ్చించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే మంగళవారం వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ షేర్లు ఇంట్రాడేలో 3శాతం మేర లాభపడి గరిష్ట స్థాయి రూ.13.75కి చేరాయి. మరోపక్క బ్రోకరేజ్ సంస్థలు కూడా కంపెనీ షేర్లపై పాజిటివ్ దృక్కోణ కలిగి ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ బ్రోకరేజ్ నోమురా కంపెనీ షేర్లకు రూ.15 టార్గెట్ ధరగా ప్రకటించింది. ఇటీవల కంపెనీ ఫండ్ రైజింగ్ విజయవంతం, నాలుగో త్రైమాసిక ఫలితాల ప్రకటన తర్వాత బ్రోకరేజ్ ప్రకటన వెలువడింది. కంపెనీకి చెడ్డకాలం ముగిసిందని నోమురా అభిప్రాయపడింది. నోమురా తన 2025 ఎబిటా అంచనాను 2శాతం తగ్గించింది. కానీ తక్కువ క్లయింట్ నష్టాల కారణంగా 2026 ఎబిటాని 6శాతం పెంచింది. కంపెనీ విజయవంతమైన నిధుల సేకరణ దాని అవకాశాలను మెరుగుపరుస్తూ, నెట్‌వర్క్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, 5జి రోల్‌అవుట్‌ను ప్రారంభించేందుకు, ప్రభావవంతంగా పోటీ చేయడానికి వీలు కల్పిస్తుందని బ్రోకరేజ్ పేర్కొంది. కేంద్ర ఎన్నికల తర్వాత



భారీగా ఛార్జీలు 15 పెరుగుతాయని వారు భావిస్తున్నారు. ఇది స్టాక్‌కు ముఖ్యమైన ట్రిగ్గర్ కావచ్చని పేర్కొంది. అలాగే 2025 చెల్లింపులకు ప్రభుత్వం నుంచి ఉపశమనాన్ని ఆశిస్తున్నారు.

## దేశీయ సర్వీసుల్లో 1.32 కోట్ల మంది ప్రయాణం

**న్యూఢిల్లీ, మే 21:** ఏప్రిల్ నెలలో దేశీయ విమాన ప్రయాణికుల రద్దీ గత యేడాది ఇదే నెలతో పోలిస్తే 2.4 శాతం పెరిగినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫన సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విడుదల చేసిన డేటా నివేదించింది. గణాంకల ప్రకారం, ఏప్రిల్ నెలలో దేశీయంగా 1.32కోట్ల మంది ప్రయాణికులు విమానాల ద్వారా ప్రయాణించారు. అయితే ఈ సంఖ్య ముందు నెల మార్చిలో 1.33 కోట్లతో పోలిస్తే స్వల్పంగా తగ్గడం విశేషం. కానీ 2023 ఏప్రిల్ నెలతో పోలిస్తే ఈ సారి మరింత ఎక్కువ మంది విమానాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరారు. విమాన ట్రాఫిక్ కొవిడ్‌కు ముందు ఉన్న స్థాయిల కంటే ప్రస్తుతంఎక్కువగా ఉంది. 2019 ఏప్రిల్ నెలలో దేశీయ విమానయాన సంస్థల ద్వారా కేవలం 1.09 కోట్ల మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించారు. దేశీయంగా ఆర్థిక కలాపాలు పుంజుకోవడం, వ్యాపార, వ్యక్తిగత పనులను వేగంగా పూర్తి చేసుకోవడానికి అందరూ ఎక్కువగా విమాన ప్రయాణాన్ని కోరుకుంటున్నారు. భారత్‌లో అత్యంత సమయపాలన పాటించే ఎయిర్‌లైన్‌గా ఆకాశ ఎయిర్ నిలిచినట్లు ఏవియేషన్ రెగ్యులేటర్ నుంచి వచ్చిన డేటా చూపిస్తుంది. ముఖ్యంగా న్యూఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, ముంబై నాలుగు మెట్రో విమానాశ్రయాలలో అకాశ ఎయిర్ 89.2 శాతం ఆన్-టైమ్‌పనితీరును సాధించింది. ఆ తర్వాత ఎఐఎక్స్ కనెక్ట్, విస్తారా, ఇండిగోఎయిర్‌లైన్స్ అత్యుత్తమ సమయ పాలన పాటించే జాబితాలో ఉన్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.